

రాష్ట్రంలో రెండో కియా కార్ల తయారీ ప్లాంట్

సీఐఐ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం

- రూ.18,811 వేల కోట్ల పెట్టుబడులు..
- మరో 12 వేల మందికి ఉద్యోగావకాశాలు
- కియా యాజమాన్యంపై సీఎం చంద్రబాబు ప్రశంసలు

- వివరాలు 7లో..



పెట్టుబడులకు భద్రత...
జాతీయస్థాయిలో రక్షణ చట్టం

- పెట్టుబడిదారులకు నమ్మకం కల్పించడమే లక్ష్యం
- ప్రభుత్వాల మధ్య వైరుధ్యాలకు వారు బలికాకూడదు
- రాయితీల కోసం ఎస్క్రో ఖాతాలు తెరుస్తున్నాం
- వికేంద్రీకరణ ప్రణాళికలతో అభివృద్ధి సంకల్పం
- పెట్టుబడుల సాధనలోనే కాదు.. గ్రౌండింగ్‌లోనూ వేగమే
- అత్యంత ప్రతిష్టాత్మకంగా రాజధాని నిర్మాణం
- పారిశ్రామికవేత్తలు రెండో ఎంపికగా ఎంచుకోవాలి
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు

2

విశాఖలో రెండురోజుల పాటు జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు గురువారం ప్రారంభమైంది. కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సదస్సులో సీఎం చంద్రబాబు కొన్ని కీలక ప్రతిపాదనలు చేశారు. వేగవంతమైన అభివృద్ధికి జాతీయ స్థాయిలో పెట్టుబడుల భద్రతా చట్టం చేయాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో పెట్టుబడుల రక్షణ చట్టం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జరిగిన ప్రగతిని వివరిస్తూ పెట్టుబడిదారులకు ప్రభుత్వంపై నమ్మకం, ఇచ్చిన హామీల అమలుపై భరోసా కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పరిశ్రమలకు రియల్ టైమ్‌లో అనుమతులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.







పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్



- సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంతో పారిశ్రామికవేత్తల్లో నమ్మకం
- విశాఖ సీఐఐకు శాశ్వత వేదికగా మారుతోంది
- నీరు, నిప్పులా అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు
- ఏపీలో పెట్టుబడులు పెట్టండి
- సీఐఐ సమ్మిట్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయెల్

4

పెట్టుబడులే లక్ష్యం.. అభివృద్ధే అజెండా



- 25 రంగాలు.. ప్రత్యేక పారిశ్రామిక పార్కులు
- 303 ఒప్పందాలు..రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం
- పారిశ్రామిక వేత్తలకు అండగా ఏపీ ప్రభుత్వం
- విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు సమగ్ర ప్రజెంటేషన్

3

ఏపీని కార్పొరేట్ హోమ్‌గా మార్చుకోండి



- ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్‌కు వాస్తవ రూపమిస్తాం
- పారిశ్రామికవేత్తలకు ఫోన్ కాల్ దూరంలో ఉంటాం
- మీతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నాం
- మీ సొంత టీమ్‌ల కన్నా వేగంగా స్పందిస్తాం
- విశాఖ సీఐఐ సమ్మిట్‌లో మంత్రి లోకేష్

9

లోకేష్ సమక్షంలో పెట్టుబడుల ప్రవాహం



- రూ.1,57,607 కోట్ల విలువైన 35 అవగాహనా ఒప్పందాలు
- 52,956 మందికి ఉద్యోగావకాశాలు

9

పెట్టుబడులకు భద్రత... జాతీయస్థాయిలో రక్షణ చట్టం

- పెట్టుబడిదారులకు నమ్మకం కల్పించడమే లక్ష్యం
- ప్రభుత్వాల మధ్య వైరుధ్యాలకు వారు బలికాకూడదు
- రాయితీలకు సంబంధించి ఎస్క్రో ఖాతాలు తెరుస్తాం
- వికేంద్రీకరణ ప్రణాళికలతో అభివృద్ధి సంకల్పం
- పెట్టుబడుల సాధనలోనే కాదు...గ్రౌండింగ్‌లోనూ వేగమే మా లక్ష్యం
- రియల్ టైమ్‌లో అనుమతులు మంజూరు
- ప్రధాని జన విశ్వాస్‌కు అనుగుణంగా పాలన
- నరేంద్ర మోదీ ద్వారానే వాటర్‌గ్రిడ్ కల సాకారం
- క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుతో పాటు మేడ్ ఇన్ అమరావతి బ్రాండ్‌తో పరికరాలు
- అత్యంత ప్రతిష్టాత్మకంగా రాజధాని నిర్మాణం
- పారిశ్రామికవేత్తలు రెండో నివాసంగా ఎంచుకోవాలి
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్, పవన్‌కళ్యాణ్‌తో కలిసి ఏపీ పెవిలియన్ ప్రారంభం



విశాఖపట్నం(చైతన్యరథం): వేగవంతమైన అభివృద్ధికి జాతీయ స్థాయిలో పెట్టుబడుల భద్రతా చట్టం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. విశాఖలో గురువారం రెండురోజు ల పాటు జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సును కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరైన వివిధ దేశాల పారిశ్రామిక ప్రతినిధులు, రాయబారులు, ప్రభుత్వ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. కొన్ని కీలక ప్రతిపాదనలు చేశారు. అలాగే రాష్ట్రంలో వివిధ రంగాల్లో జరుగు తోన్న అభివృద్ధిని పారిశ్రామికవేత్తలకు వివరించారు. పెట్టుబడుల కు ఉన్న అవకాశాలను తెలియజేశారు. ఏయే ప్రాంతాల్లో ఏయే రంగాలకు చెందిన పెట్టుబడులకు అవకాశం ఉందో ప్రజెంట్ చేశారు. దీంతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి జరిగిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పెట్టుబడుల భద్రతకు సంబంధించి కీలక ప్రతి పాదనలు చేశారు. పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తల్లో నమ్మ కం, ఉత్సాహం కలిగించేందుకు పారిశ్రామిక రాయితీలకు సంబం ధించి ఎస్క్రో ఖాతాను తెరుస్తున్నామని చెప్పారు. దీంతో పాటు పెట్టుబడుల రక్షణ చట్టం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో పెట్టుబడుల చట్టం చేసి కేంద్రానికి పంపుతామని... దాన్ని కేంద్రం ఆమోదించాలని కోరారు. జాతీయ స్థాయిలో కూడా పెట్టుబడుల భద్రతా చట్టాన్ని చేస్తే భారతదేశ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాల మధ్య వైరుధ్యాలకు పెట్టుబడిదారులు బలికాకూడదని, వచ్చే పెట్టుబడులకు శాశ్వత భరోసా కల్పించేందుకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ అవసరమన్నారు. పెట్టుబడిదారులకు ప్రభు త్వంపై నమ్మకం, ఇచ్చిన హామీల అమలుపై భరోసా కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన జన్ విశ్వాస్ పిలుపునకు అనుగుణంగా ఏపీలో పాలన సాగిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పరిశ్రమలకు రియల్ టైమ్‌లో అనుమతులు మంజూరు చేస్తున్నా మని చెప్పారు. పెట్టుబడులకు సంబంధించిన ప్రక్రియల్లో జాప్యం లేకుండా వేగంతో అనుమతులు ఇచ్చే విధానాన్ని అమలు చేస్తు న్నామని వివరించారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు, భూమి కేటా యింపులు, ప్రోత్సాహకాలను వేగంగా అందిస్తున్నామని తెలిపారు. ఏపీలో ఈ విధానం అమలుకు కియా కార్ల పరిశ్రమ ఒక ఉదాహ రణగా పేర్కొన్నారు. ఆమ్మో డిఫెన్స్ ప్రాజెక్టుకు కేవలం 36 రోజు ల్లోనే అనుమతులు మంజూరు చేసి భూమి కేటాయించామని, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ సంస్థ కూడా 19 నెలల్లోనే సిద్ధమైందని... ఇది ప్రారం భోత్సవానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు.

నమ్మకంతో పెట్టుబడులు...


ఈ సదస్సులో వచ్చే పెట్టుబడులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రా నికి రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్టవుతుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతా ద్వారా అందించడం వల్ల వాటి చెల్లింపుల్లో పారదర్శకత, విశ్వసనీయత పెరుగుతాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి భవిష్య త్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకంగా మారనున్న సాంకేతిక, పారిశ్రా మిక రంగాలను ప్రాధాన్యంగా తీసుకున్నామని చంద్రబాబు వివ రించారు. రేర్ ఎర్త్ మాగ్నెట్స్, స్టీల్ ఉత్పత్తి, సోలార్ వేఫర్లు, సౌర విద్యుత్తు, బ్యాటరీ ఎనర్జీ రంగాల్లో పెద్దఎత్తున అవకాశాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. క్రిటికల్ మినరల్ మిషన్, స్టీల్ పాలసీ, సోలార్ మిషన్, రక్షణ రంగంలో ఆత్మనిర్భరత, అంతరిక్ష రంగానికి స్పేస్ విజన్, సెమీకండక్టర్ మిషన్, లాజిస్టిక్స్ పాలసీ, క్వాంటం టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, మారిటైమ్ రంగాల అభివృ ద్ధికి కార్యాచరణ చేపట్టామని చెప్పారు. అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయడంతో పాటు, క్వాంటం పరికరాలను మేడ్ ఇన్ అమరావతి బ్రాండుతో తయారు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. పౌర అవసరాలు, రక్షణ రంగ అవసరాలకు ఉపయోగపడే డ్రోన్ల తయారీ కోసం ప్రత్యేకంగా డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే మారుమూల ప్రాంతా లకు డ్రోన్ల ద్వారా ఔషధాలను రవాణా చేస్తున్నామని వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించి ఆంధ్రప్రదే శ్‌ను ప్రపంచ స్థాయి ఉద్యానవన ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. రాష్ట్రంలో 25 సెక్టోరల్ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని, తిరుపతిని గ్లోబల్ సెమీకండక్టర్ చిప్ డిజైన్ కేంద్రం గా అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, మౌలిక సదుపా యాలను ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో నదుల అనుసంధానం కీలకం

రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ, ఆర్థిక అభివృద్ధికి నీటి లభ్యత అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. నదు ల అనుసంధానం ద్వారా సాగు, తాగునీటి అవసరాలతో పాటు పారిశ్రామిక అవసరాలకు కూడా నీటిని అందించేలా కార్యాచరణ చేపట్టామని వివరించారు. గోదావరి జలాలను రాష్ట్రంలోని వివి ధ ప్రాంతాలకు తరలించడం ద్వారా విశాఖపట్నం, అమరావతి వంటి కీలక నగరాల నీటి అవసరాలను తీర్చే అవకాశం ఉంద న్నారు. గోదావరి కుడి, ఎడమ కాలువల వ్యవస్థను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు, గోదావరి నుంచి కావేరి నదికి నీటిని తరలించే అవకాశాలపైనా దృష్టి సారించామని తెలిపారు. గోదావరి–కావేరి నదుల అనుసంధానం ద్వారా ఐదు రాష్ట్రాల నీటి అవసరాలను తీర్చే అవకాశం ఉందని వివరించారు. విద్యుత్ సరఫరాకు గ్రిడ్ ఉన్నట్లుగానే నీటి సరఫరాకు కూడా వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే ప్రజలకు, రైతులకు, పరిశ్రమలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. నీటి లభ్యతను పెంచడం ద్వారా వ్యవసాయ రంగానికి భరోసా కల్పించడంతో పాటు, పారిశ్రామిక అవసరాలకు నిరంతరాయంగా నీటిని అం దించవచ్చని చెప్పారు. నదుల అనుసంధానం రాష్ట్ర ఆర్థికాభివృ ద్ధికి, ప్రాంతాల మధ్య సమతుల్య అభివృద్ధికి దోహదపడు తుందని స్పష్టం చేశారు. వాటర్ గ్రిడ్ కలను సాకారం చేయ గలిగేది ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమేనని స్పష్టం చేశారు.

అమరావతి నుంచి తిరుపతి వరకు అభివృద్ధి కేంద్రాలు

అమరావతిని బ్లూ–గ్రీన్ సిటీగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో కూడిన ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఐకానిక్ భవనాలు, అత్యాధునిక మౌలిక సదుపా యాలతో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పారిశ్రా మికవేత్తలు అమరావతిని తమ రెండో నివాసంగా మార్చు కోవాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు ఆపరేషనల్ పోర్టులు, విమానాశ్రయాలు, హైస్పీడ్ రైలు నెట్‌వర్క్, రహదారి అనుసంధాన వ్యవస్థలు ఉన్నాయని, ఇవి ఏపీని దేశంలో కీలక లాజిస్టిక్స్ కేంద్రంగా నిలబెట్టేందుకు దోహదపడతాయని పేర్కొ న్నారు. పరిశ్రమల రవాణా, ఎగుమతులు, దిగుమతులకు అనువైన మౌలిక సదుపాయాలను మరింత విస్తరిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా విశాఖ పట్నానికి గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టు బడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ పారిశ్రామిక ప్రతిని ధులను ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. సామా జిక, ఆర్థిక భద్రతతో పాటు సమాన అవకాశాల కల్పనలోనూ రాష్ట్రం పురోగతి సాధిస్తోందని తెలిపారు. యాక్సెస్ టు ఈక్వా లిటీ ఇండెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని చెప్పా రు. పేదల జీవన ప్రమాణాలను పెంచడం, వారికి సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యమని స్పష్టం చేశా రు. పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొ న్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని... అలాగే రెండున్నరేళ్ల కాలంలో చిన్నపాటి గ్యాప్ కూడా లేకుండా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌తో కలిసి పనిచేస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉందని... సుస్థిరాభివృద్ధి సాధిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, సీఎస్ సాయి ప్రసాద్, జీఎమ్ఆర్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు, కియా సీఈవో ఇండియా ఎండీ గ్వాంగ్ లీ, సాగర్ డిఫెన్స్ సీఈవో నికుంజ్ పరాశర్ తదితరులు హాజరయ్యారు.



పెట్టుబడులే లక్ష్యం.. అభివృద్ధే అజెండా

- **25 రంగాలు.. ప్రత్యేక పారిశ్రామిక పార్కులు**
- **ఈ సదస్సులో 303 ఒప్పందాలు..**
- **రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు**
- **ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.32.49 లక్షల కోట్లు**
- **విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు సమగ్ర ప్రజెంటేషన్**



విశాఖపట్నం(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి ప్రణాళికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ఆవిష్కరించారు. పరిశ్రమలు, ఇంధనం, ఎలక్ట్రానిక్స్, రక్షణ, అంతరిక్షం, డేటా సెంటర్లు, పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వే లు, సాగునీటి రంగం ఇలా అన్ని అంశాల్లో రాష్ట్రానికి ఉన్న అవకాశాలు, ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలు, ఇప్పటికే సాధించిన పురోగతిని గణాంకాలతో సహా సీఎం వివరించారు. 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులోనే 303 అవగాహన ఒప్పం దాల ద్వారా రూ. 9.89 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించ నున్నట్లు ప్రకటించారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి వచ్చిన రూ. 22.60 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాద నలకు ఇవి అదనమని వివరించారు. దీంతో రాష్ట్రానికి వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనలు రూ. 32.49 లక్షల కోట్లకు చేరాయని సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ పెట్టుబడులను కేవలం ప్రతిపాదనలకే పరిమితం చేయకుం డా క్షేత్రస్థాయిలో పరిశ్రమల స్థాపన, ఉత్పత్తి, ఉపాధి కల్పన దిశగా తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజెంటేషన్‌లో స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణతో పాటు వాటిని కార్యరూపంలోకి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు సీఎం వివరించా రు. సదస్సుకు ముందు జూన్ 2024 నుంచి రాష్ట్రానికి రూ. 22.60 లక్షల కోట్ల విలువైన 714 ప్రాజెక్టుల ప్రతిపాదనలు వచ్చాయన్నారు. వీటిలో రూ. 17.10 లక్షల కోట్ల విలువైన 526 ప్రాజెక్టులకు భూమి, ప్రోత్సాహకాలు తదితర అంశాలకు ఆమో దం లభించిందని వివరించారు. మరో రూ. 7.30 లక్షల కోట్ల విలువైన 303 ప్రాజెక్టులు నిర్మాణానికి సిద్ధమయ్యాయని స్పష్టం చేశారు. ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో సంఖ్యా పరంగా 58 శాతం నిర్మాణ సన్నద్ధత దశకు చేరుకోవడం పారిశ్రామిక ప్రణాళిక అమలులో పురోగతిని సూచిస్తోందని ప్రజెంటేషన్‌లో వివరించారు.

ఇంధనం.. ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక సాంకేతికత

పునరుత్పాదక ఇంధన రంగంలో 160 గిగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వెల్లడించారు. పునరుద్పాదక రంగంలో ఇప్పటికే 114 గిగావాట్ల సామర్థ్యానికి ఆమోదం లభించిందన్నారు. సోలార్ వెఫర్ తయారీ రంగంలోనూ భారీ పెట్టుబడులకు మార్గం సుగమమైందనీ తెలిపారు. 42 గిగావాట్ల సోలార్ సెల్ తయారీ సామర్థ్యంతో పాటు 53 గిగావాట్ల ఇంగట్ వేఫర్ తయారీ సామర్థ్యానికి అనుమతులు ఇచ్చామని వివరించారు. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల తయారీ లో ఏటా రూ. 4.20 లక్షల కోట్ల ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రంగాల్లో ఇప్పటికే రూ. 31,926 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో రూ. 50 వేల కోట్లు, అంతరిక్ష రంగంలో మరో రూ. 25 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలన్నది ప్రణాళిక అని... ఐదో తరం యుద్ధవిమాన ప్రాజెక్టును కేవలం 36 రోజుల్లో గ్రౌండింగ్ దశకు తీసుకువచ్చినట్లు సీఎం వెల్లడించారు. డేటా సెంటర్ల ఏర్పాటులో నూ ఏపీ కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని వివరించారు. రాష్ట్రంలో 4.6 గిగావాట్ల డేటా సెంటర్ ప్రాజెక్టులకు ఆమోదం ఇచ్చామనీ ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు. అమరావతిని అత్యాధునిక సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో 250 ఎకరాల్లో క్వాంటం కంప్యూటింగ్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. దక్షిణాసియాలో తొలి ప్రాజెక్టుగా అమరావతి క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేసి 2027 ఫిబ్రవరి 3న ప్రారంభించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

లాజిస్టిక్స్‌లోనూ కీలకంగా ఏపీ

సముద్ర తీరాన్ని రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ప్రధాన వనరుగా మలచుకునే దిశగా పోర్టుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు సీఎం తెలిపారు. దేశ పోర్టుల ద్వారా జరిగే సరకు రవాణాలో 20 శాతం వాటాను సాధించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు పోర్టులు పనిచేస్తుండగా, వాటి వార్షిక సరకు నిర్వహణ సామర్థ్యం 346 మిలియన్ టన్నులు గా ఉందన్నారు. 2025--26లో 209 మిలియన్ టన్నుల సరకు రవాణా జరిగింది. సరకు నిర్వహణలో దేశంలో ఏపీ నాలుగో స్థానంలో ఉందని వివరించారు. కొత్తగా నిర్మిస్తున్న నాలుగు పోర్టుల ద్వారా మరో 108 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యం అందుబాటు లోకి రానుందన్నారు. రామాయపట్నం పోర్టును 2027 ఏప్రిల్ నాటికి, మూలపేటను జూన్ నాటికి, మచిలీపట్నాన్ని డిసెంబర్ నాటికి, కాకినాడ గేట్‌వేను 2028 సెప్టెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించామనీ స్పష్టం చేశారు. వీటికి అనుబంధంగా మూడు నౌకా నిర్మాణ క్లస్టర్లు, ఏడు కొత్త ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేయనున్నట్టు వివరించారు. దుగరాజపట్నం నౌకా నిర్మాణ క్లస్టర్‌ను 2028-29 నాటికి సిద్ధం చేయాలనీ ప్రణాళిక చేసినట్టు సీఎం తెలిపారు. రాష్ట్రంలో ఆరు విమానాశ్రయాల్లో వార్షిక ప్రయాణికుల నిర్వహణ సామర్థ్యం 1.55 కోట్లుగా ఉందని 2025-26లో 62 లక్షల మంది ప్రయాణించారని స్పష్టం చేశారు. భోగాపురం, అమరావతి, తిరుపతిని ప్రధాన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తూ తొమ్మిది గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాల నుకుంటున్నా మని తెలిపారు. రాష్ట్రం మీదుగా 839 కిలోమీటర్ల హైస్పీడ్ రైలు కారిడార్లతో పాటు 4,415 కిలోమీటర్ల రైల్వే అనుసంధాన ప్రణాళికలను కూడా ప్రజెంటేషన్‌లో ప్రస్తావించారు. పోర్టులు, పారిశ్రామిక పార్కులు, విమానాశ్రయాలు, రైల్వే మార్గాలను సమన్వయం చేయడం ద్వారా రవాణా వ్యయాన్ని తగ్గించి, పరిశ్రమలకు మెరుగైన లాజిస్టిక్స్ సదుపాయాలు కల్పించాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు.

జలభద్రతకు పోలవరం.. నదుల అనుసంధానానికి ప్రణాళిక

రాష్ట్ర భవిష్యత్తుకు సాగునీరు, తాగునీటి భద్రత కీలకమని పేర్కొంటూ పోలవరం ప్రాజెక్టును 2027 జూన్ నాటికి జాతికి అంకితం చేస్తామని వివరించారు. గోదావరి- పెన్నా కావేరీ నదుల అనుసంధానం ద్వారా సుమారు 200 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా ప్రతిపాదన చేశామని తెలిపారు. గోదావరి- కావేరి నదుల అనుసంధానంతో ఐదు నదులు, నాలుగు రాష్ట్రాలకు జలభద్రత కల్పించాలన్నది తమ ఆలోచనగా వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రాంతీయ వనరులు, పారిశ్రామిక అవకాశాలను దృష్టిలో పెట్టుకుని 25 రంగాలవారీ పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయనున్నట్లు సీఎం తెలిపారు. శ్రీకాకుళంలో కెమికల్ పార్కు, విశాఖపట్నంలో మెడ్‌టెక్ పార్కు, అనకాపల్లిలో ఉక్కు అనుబంధ పరిశ్రమలతో పాటు అరుదైన ఖనిజాలు, ఏఐ డేటా సెంటర్ల వంటి రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వివరించారు. ప్రతి ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతను పారిశ్రామిక అభివృద్ధికి అనుసంధానం చేయడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలన్నది ఈ ప్రణాళిక వెనుక ఉన్న ఉద్దేశం అని ఇన్వెస్టర్లకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణ, ఆధునిక సాంకేతికత, పారిశ్రామిక తయారీ, మౌలిక సదుపాయాల విస్తరణ, వ్యవసాయ రంగానికి జలభద్రత.. ఇలా అన్న రంగాలను సమన్వయం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యమని తెలిపారు. కేవలం పెట్టుబడుల ఒప్పందాలు చేసుకోవడ మే కాకుండా వాటిని పరిశ్రమలుగా మార్చడం, ఉత్పత్తి పెంచడం, యువతకు ఉపాధి కల్పించడం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పని చేస్తున్నట్టు స్పష్టం చేశారు.



సీఎం చంద్రబాబును కలిసిన
మాజీ క్రికెటర్ జాంటీ రోడ్స్

- **భోగాపురంలో సమీపంలో వెల్‌నెస్ సెంటర్**
- **సీఐఐ సదస్సులో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం**

విశాఖపట్నం(చైతన్యరథం): దక్షిణాఫ్రికాకు చెందిన ప్రముఖ మాజీ క్రికెటర్ జాంటీ రోడ్స్ సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన జాంటీ రోడ్స్ ఏపీ ప్రభుత్వంతో ఒప్పం దం చేసుకున్నారు. భోగాపురం విమానాశ్రయం వద్ద ఏర్పాటు చేస్తున్న ముక్కం కోస్టల్ వెల్‌నెస్, సర్ఫ్ క్లబ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. రూ. 55 కోట్ల పెట్టుబడితో భోగాపురం సమీపంలోని ముక్కం బీచ్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది.



31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్

- సీఎం చంద్రబాబు సమర్థ నాయకత్వంతో
- పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగిస్తున్నారు
- విశాఖ సీఐఐకు శాశ్వత వేదికగా మారుతోంది
- నీరు, నిప్పులా అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు
- తెలుగు భాష తీయనిది.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి
- సీఐఐ సమ్మిట్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయెల్





విశాఖపట్నం(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ నగరం సీఐఐ భాగస్వామ్య సదస్సుకు శాశ్వత వేదికగా మారుతోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ పేర్కొ న్నారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. పవిత్రమైన కార్తీక మాసంలో ఈ పెట్టుబడుల సదస్సు నిర్వహించటం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగిస్తుంది. పెట్టుబడుల సదస్సు కూడా దేశ వాణిజ్యాన్ని వృద్ధి చేస్తోందని తెలిపారు. ఇటీవలే రెండు తుఫాన్లు ఏపీ తీరాన్ని తాకి విధ్వంసం సృష్టించాయి. కానీ నష్టం జరిగినా వెంటనే కోలు కుని విశాఖ నగరం పెట్టుబడుల సదస్సుకు వేదిక అయిందని పేర్కొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక వేత్తలు, ఆయా దేశాల రాయబారులను, ప్రతినిధులను ఆహ్వానించారు. కాలం కంటే ముందు ఆలోచన చేసి ఏఐ, క్వాంటం లాంటి టెక్నాలజీల గురించి మాట్లాడిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని కొనియాడారు. అంతా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకుంటే ఆయన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నారు. పెట్టుబడి దారుల్లో విశ్వాసాన్ని పెంచేలా పారిశ్రామిక ప్రోత్సాహకాలను అందించేందుకు ఎస్క్రోఖాతాను ఏపీ ప్రారంభిం చింది.

2024లో సీఎం చంద్రబాబు అధికారం చేపట్టినప్పుడు రాష్ట్రానికి పెద్దఎత్తున అప్పులు, విధ్వంసమైన వ్యవస్థలు ఆయన చేతికి వచ్చాయి. అయినా ఏపీని వేగంగా పునరుద్ధరించి వ్యవస్థలను చక్కదిద్దుతూ పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని తయారు చేశారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం పనిచేస్తోందని ప్రశంసిం చారు.

నీరు, నిప్పులా పనిచేస్తున్నారు

ఆర్ఆర్ఆర్ సినిమాలోలాగా సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ నీరు, నిప్పులా అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభం, సవాళు ్ల, పోటీ నెలకొన్నాయి. ఇలాంటి విపత్కర సమ యంలోనే పెట్టుబడిదారులకు భారత్ భరోసాగా నిలుస్తోంది. అప్పట్లో ఆంధ్ర ప్రాంత పాలకుడైన కాకతీయ రాజు గణపతి దేవుడు అప్పట్లోనే విదేశీ పెట్టుబడిదారులకు విశ్వాసం కల్పించేలా కొన్ని శాసనాలు చేశారు. అప్పుడూ ఇప్పుడూ భారత్ విదేశీ పెట్టుబడిదారులకు విశ్వసనీయమైన భాగస్వామిగా ఉంది. భారత జీడీపీ పెరుగుదలలో విదేశీ పెట్టుబడులకు నైపుణ్యం ఉన్న యువత కూడా అంతే స్థాయిలో సహకారం అందిస్తున్నాయి. భారతీయ యువత ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. విశాఖ నగరం స్టీల్ నుంచి సిలికాన్ సిటీగా ఎదుగుతోంది. ఓర్వకల్లు, పూడిమడక లాంటి ప్రాంతాల్లో గ్రీన్ ఎనర్జీ కేంద్రాలుగా మారుతున్నాయి. ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌ను భారత్ పూర్తిగా గౌరవిస్తుంది. సహకారం అందిస్తుంది. భారత్ ఎప్పుడూ టెక్నాలజీ ట్రాన్సఫర్ గురించి కోరదు..అలాగే వారి మేధోసంపత్తిని చౌర్యం చేయదని అన్నారు. నాణ్యమైన ఉత్ప త్తులను అత్యంత చౌకగా, వేగంగా ఉత్పత్తి చేసుకునేలా పరిశ్రమ లకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. భారత్, ఏపీలో పెట్టుబడులు పెట్టండి..తయారీ రంగం, పర్యాటక రంగంలో వేర్వేరు రంగాల్లో అవకాశాలు ఉన్నాయి. దేశభాషలందు తెలుగు భాష తీయనైనదని శ్రీకృష్ణదేవరాయలు ఎప్పుడో చెప్పారు. అలాం టి ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు.

సీఐఐ సదస్సులో దిగ్గజ కంపెనీల ఒప్పందాలు





- ఎంఓయూలు కుదుర్చుకున్న రిలయన్స్, గెయిల్ తదితర కంపెనీలు



విశాఖపట్నం(చైతన్యరథం): సీఐఐ భాగస్వామ్య సదస్సులో తొలిరోజు కియా, రిలయన్స్, గెయిల్ సహా వివిధ దిగ్గజ కంపెనీ లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తొలి రోజు మొత్తం 88 పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించిన ఒప్పందాలు, ప్రభుత్వ ఉత్తర్వుల మార్పిడి జరిగింది. 73 అవగాహన ఒప్పందాలు, 15 ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తొలిరోజున పెట్టుబడి ప్రతిపాదనలు చేసిన సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్, గ్రీన్‌కో ఎనర్జీస్, క్లీన్ మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్, కియా ఇండియా ఉన్నాయి. శ్రీకాకు ళంలో రష్మి మెటలర్జికల్ ఇండస్ట్రీస్, కడపలో జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ పెట్టుబడులు పెట్టనున్నాయి. పునరుద్పాదక ఇంధన రంగంలో గ్రీన్‌కో సంస్థ, క్లీన్ మ్యాక్స్, కృష్ణా జిల్లాలో మేఘా ఇంజినీరింగ్ ఎంఓయూలు చేసుకున్నాయి. ఆటోమొబైల్, వాహన విడిభాగాలు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో కియా, తిరుపతి జిల్లాలో హీరో మోటో కార్ప్, ప్రకాశం జిల్లాలో ఎంఎన్ఎల్ సొల్యూషన్స్ పెట్టుబడులు పెట్టనున్నాయి. రసాయనాలు, పెట్రోకెమికల్స్ రంగంలో శ్రీకాకు ళంలో గెయిల్ ఇండియా, నెల్లూరులో ఎన్ఏఎన్ మ్యాగ్నెటెక్ ,తిరుపతిలో ఎన్ఏఎన్ సిలోక్స్ గ్రీన్‌మెట్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో నాయుడు పేటలో ఎస్ఎల్ఎన్ కాఫీ, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్, అనంతపురంలో శ్రీ వసుధ ఫుడ్స్ ఎంఓయూలు చేసుకున్నాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలో సత్యసాయి జిల్లాలో ఆస్ట్రోబేస్ స్పేస్ టెక్నాలజీస్ , నెల్లూరులో వజ్రశక్తి వెంచర్స్, క్షిపణులు, లాయి టరింగ్ మ్యూనిషన్స్, డ్రోన్ల తయారీకి ఆదిత్య ప్రెసిటెక్ పెట్టుబడి ప్రతిపాదనలు చేశాయి.



మహిళా సాధికారతకు ప్రత్యేక టెక్ పార్క్

- ఉచిత భూమి, ప్రోత్సాహకాలు ఇచ్చేలా సహకరిస్తాం
- రాజకీయంగా, ఆర్థికంగా వారి భాగస్వామ్యం పెరగాలి
- అన్ని రంగాల్లో ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం
- స్థానిక సంస్థల్లో 50 శాతం పైగా ప్రాతినిధ్యం కల్పించాం
- స్వయం సహాయక సంఘాల విజయాలు దేశానికే ఆదర్శం
- భారీఎత్తున పెట్టుబడులతో మహిళలకు ఉపాధి అవకాశాలు
- పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు చర్యలు తీసుకుంటున్నాం
- 'ఉమెన్ అండ్ గ్రోత్' సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): మహిళలు రాజకీయంగా, ఆర్థికం గా అన్ని రంగాల్లోనూ సమాన భాగస్వాములుగా ఎదిగినప్పుడే నిజ మైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళల భాగస్వామ్యం రాజకీయ, ఆర్థిక రంగా ల్లో 50 శాతానికి మించినప్పుడే తనకు సంపూర్ణ సంతృప్తి కలు గుతుందని పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం చేందుకు ప్రత్యేకంగా టెక్ పార్క్ ఏర్పాటు చేసి ఉచితంగా భూమి తో పాటు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటిం చారు. విశాఖపట్నంలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా నిర్వహించిన 'ఉమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. 'ది ఉమెన్ హూ విల్ షేప్ ది నెక్ట్స్ ఎకానమీ: లీడర్‌షిప్, క్యాపిటల్, అంబిషన్' అనే థీమ్‌తో జరిగిన ఈ సదస్సులో కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ, సీఐఐ ప్రతినిధు లు, అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు అవకాశాలిస్తే అద్భుత విజయాలు

మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు అద్భుతమైన విజయాలు సాధిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పుట్టుక నుంచే మహిళల పట్ల వివక్ష చూపే ధోరణి సమాజంలో ఉందని, కొడుకు కుటుంబంతోనే ఉంటాడని, కూతురికి పెళ్లి చేసి పంపించేస్తామనే ఆలోచన మారాలని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థంగా నడిపిం చడం మహిళా సామర్థ్యానికి నిదర్శనమన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయా న్ని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో 50 శాతం మహిళలకు ప్రాతి నిధ్యం కల్పించామని, అత్యంత విద్యావంతులైన మహిళలకు మేయర్లు, చైర్‌పర్సన్లు, జెడ్పీ చైర్‌పర్సన్లుగా అవకాశాలు కల్పిస్తు న్నామని తెలిపారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఐదు స్థానాలు మహిళలకు లభించినప్పటికీ, తాము ఎనిమిది మంది మహిళలకు మేయర్లుగా అవకాశం కల్పించామని చెప్పారు. విశా ఖ మేయర్ కూడా మహిళేనని గుర్తుచేశారు. చట్టసభల్లో మహిళ లకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతిఒక్క రికీ అవకాశాలు కల్పించి అందరూ అభివృద్ధి చెందాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు.





మహిళలు దేశానికే ఆదర్శం

ఆంధ్రప్రదేశ్‌లో మహిళా స్వయం సహాయక సంఘాలు సాధిం చిన విజయాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 1.13 కోట్ల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల సభ్యులుగా ఉన్నారని, ఈ సంఘాల వద్ద రూ.30 వేల కోట్ల కార్పస్ ఫండ్ ఉందని తెలిపారు. ప్రస్తుతం ఈ సంఘాలు దాదాపు రూ.లక్ష కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాయని వెల్లడించారు. డ్వాక్రా మహిళలు తాము తీసుకున్న రుణాల్లో 99.6 శాతం తిరిగి చెల్లిస్తున్నారని, మహిళలకు ఆర్థిక క్రమశిక్షణ, వ్యాపార నిర్వహణ సామర్థ్యం ఎంతగా ఉన్నాయో ఇది

డ్వాక్రా

తెలియజేస్తోందన్నారు. మహిళ ల వద్ద రూ.10 ఉంటే దానిని రూ.100గా మార్చగల వ్యాపార నైపుణ్యం వారిలో ఉందని వ్యాఖ్యానించారు.

స్వయం ఏపీ బ్రాండ్‌తో డ్వాక్రా ఉత్పత్తులకు మార్కెటింగ్

స్వయం ఏపీ బ్రాండ్‌తో మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మహిళలు కేవలం స్వయం ఉపాధికే పరిమితం కాకుండా పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మహిళా శ్రామిక శక్తి 35.8 శాతంగా ఉందని, దీనిని త్వరలోనే 50 శాతానికి తీసుకెళ్లడమే లక్ష్యమని ప్రకటిం చారు. రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడులు మహిళలకు విస్తృతం గా ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని చెప్పారు. విశాఖలోని బాండెక్స్ దుస్తుల తయారీ కేంద్రంలో 20 వేల మంది మహిళలు పనిచేస్తున్నారని, గ్లోబల్ టాయ్ పార్క్ ద్వారా మహిళలకు 30 వేల ఉద్యోగాలు కల్పించే అవకాశాలున్నాయని తెలిపారు. కుప్పం, అనంతపురం సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పెట్టుబడులు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో మహిళలకు అధిక సంఖ్యలో ఉద్యో గాలు లభిస్తాయని వివరించారు. మహిళలకు ఆర్థిక భద్రత కల్పిం చడంలో ఆస్తి హక్కులు కీలకమని పేర్కొన్నారు. ఇటీవల విశాఖ పట్నం, విజయవాడ, మంగళగిరిలో సుమారు రూ.50 వేల కోట్ల విలువైన 60 వేల ఇళ్ల పట్టాలను అందించామని తెలిపారు. మహి ళల పేరుతో ఆస్తులు ఉంటే వాటిని భద్రంగా కాపాడుకుంటారనే నమ్మకం ఉందని, ఇది వారికి సామాజిక భద్రతను కూడా కల్పిస్తుందని చెప్పారు.

సమాజంలో అసమానతలు రూపుమాపాలి

సమాజంలో పేదరికం, ఆర్థిక అసమానతలను తొలగించేం దుకు పీ4, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానాలు ఎంతో ఉపయో గపడుతున్నాయని తెలిపారు. సమాజంలో సంపన్నులుగా ఉన్న 10 శాతం మంది అత్యల్ప ఆదాయ వర్గాల్లోని 20 శాతం కుటుం బాలకు అండగా నిలవాలన్నదే ఎంబీకే విధానం లక్ష్యమని వివ రించారు. కేవలం సంక్షేమ పథకాలతో పేదరికాన్ని నిర్మూలిం చలేమని, పేద కుటుంబాల ఆదాయ మార్గాలను పెంచి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని తెలిపారు. లేదంటే పేదరికం శాశ్వతంగా కొనసాగుతుందని, సంపన్నులు మరింత సంపన్నులుగా, పేదలు మరింత పేదలుగా మిగిలిపోయే ప్రమా దం ఉందని హెచ్చరించారు. పేదరికం పెరిగితే సమాజంలో అనేక విపరిణామాలు చోటుచేసుకుంటాయని, యూరోపియన్ దేశాల్లో ప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికంలో ఉన్న కోటి 10 లక్షల కుటుం బాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ద్వారా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని, కార్పొరేట్ సంస్థలు పీ4 కార్యక్రమంలో భాగ స్వాములై బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని పిలుపు నిచ్చారు. సమాజం నుంచి ప్రయోజనం పొందినవారు తిరిగి సమాజానికి

(తరువాయి 6లో..)





31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

మహిళా సాధికారతకు ప్రత్యేక టెక్ పార్క్

(5వ పేజీ తరువాయి..)

సేవ చేసేలా మహిళలు కూడా ఆదర్శంగా నిలవాలని సూచించారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు దావోస్‌లో అవకాశం

మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభు త్వం ప్రత్యేక రాయితీలు అందిస్తోందని తెలిపారు. వచ్చే దావోస్ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదుగురు మహిళా పారిశ్రామిక వేత్తలు హాజరయ్యేలా ప్రభుత్వం సహకరిస్తుందని ప్రకటించారు. రాష్ట్రంలో 54 చేనేత క్లస్టర్లు ఉన్నాయని, వీటిలో అనేక క్లస్టర్లు మహిళా సంఘాల నేతృత్వంలో పనిచేస్తున్నాయని చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలు మరింతగా ఎదిగేందుకు అవసర మైన అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అటు ప్రకృతి వ్యవసాయంలోనూ మహిళలు అద్భుత మైన ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. రైతులకు శిక్షణ ఇవ్వడం నుంచి ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడం వరకు మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 25 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతోం దని వెల్లడించారు. కుప్పంలో ఇటుకల తయారీ కేంద్రంలో కార్మికురాలిగా పనిచేసిన ఒక మహిళ, తన కష్టం... తెలివి తేటలతో అదే సంస్థకు యజమానిగా ఎదిగారని ఉదాహరిం చారు. ప్రస్తుతం ఆమె ఏడాదికి రూ.25 లక్షల ఆదాయం సంపాదిస్తున్నారని తెలిపారు. సరైన అవకాశాలు, శిక్షణ, ప్రోత్సా హం అందిస్తే మహిళలు ఎంతటి విజయాలైనా సాధించగలరని ఈ ఉదంతం



నిరూపిస్తోందని వివరించారు.

మహిళలు టెక్నాలజీని వినియోగించుకోవాలి

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. గతంలో ఐటీ గురించి ఎక్కువగా మాట్లాడేవాడినని, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి ఎక్కువగా ప్రస్తా విస్తున్నానని చెప్పారు. డేటా సెంటర్లు, క్వాంటం టెక్నాలజీ, స్పేస్, డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన పురోగతి సాధించే దిశగా అడుగులు వేస్తోంద న్నారు. తిరుపతిని సెమీకండక్టర్ల తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, గ్లోబల్ డిజైన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యం తో పనిచేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో యుద్ధాల్లో డ్రోన్లు, రోబోటిక్స్ కీలక పాత్ర పోషిస్తాయని, కర్నూలులో తయారైన డ్రోన్‌ను ఆపరేషన్ సిందూర్‌లోనూ వినియోగించారని గుర్తు చేశారు. స్కైరూట్ వంటి సంస్థలు ఆధునిక సాంకేతికతతో సాధ్య మ య్యే విజయాలను నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు కూడా సాంకేతిక రంగాలపై దృష్టి సారించి అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

సీఎం ప్రోత్సాహమే భారత్ బయోటెక్‌కు పునాది: సుచిత్ర

సదస్సులో మాట్లాడిన సీఐఐ ప్రెసిడెంట్ సుచిత్రా ఎల్లా సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించారు. హైదరాబా ద్‌కు ఐటీ రంగాన్ని తీసుకురావడంలో, ఆంధ్రప్రదేశ్‌ను బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ముందంజలో నిలపడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. 1996లో హైదరాబాద్‌లో భారత్ బయోటెక్ సంస్థను స్థాపించడానికి చంద్రబాబు అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు. కరోనా సమయంలో కోట్లాది మంది ప్రాణాలను కాపాడటంలో భారత్ బయోటెక్ వ్యాక్సిన్లు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో మహిళలు ముందుండాలని, వారు కేవలం ఉద్యోగులుగా కాకుండా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అన్ని రం గాల్లో మహిళల పరివర్తన, సాధికారత మరింత వేగంగా జరగా ల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు మూలధనం, మార్కెట్ అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, నాయకత్వ శిక్షణ అందించడం ద్వారా భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను నిర్మించే శక్తిగా వారిని తీర్చిదిద్దాలన్న అంశంపై సదస్సులో చర్చించారు.

అంతర్జాతీయ మార్కెట్‌కు అరకు కాఫీ

- గిరిజన కార్పొరేషన్‌తో కలిసి పనిచేయాలి
- ఎస్ఎల్ఎన్ కాఫీ చైర్మన్‌తో భేటీలో
- మంత్రి నారా లోకేష్ ప్రతిపాదన



విశాఖపట్నం(చైతన్యరథం): ఎల్ఎల్ఎన్ కాఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.శతప్పన్‌తో మంత్రి నారా లోకేష్ విశాఖ పట్నంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లా డుతూ మిడిల్ ఈస్ట్, యూరప్, ఆగ్నేయాసియా, రష్యాతో సహా కీలక అంతర్జాతీయ మార్కెట్లకు ప్రీమియం అరకు కాఫీని సేకరిం చాలని కోరారు. అరకు కాఫీ ప్రాసెసింగ్, మార్కెటింగ్, పంపిణీ కోసం ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేషన్‌తో కలిసి పనిచేయాలని కోరారు. హైవే వెంట ఉన్న వేసైడ్ సౌకర్యాలు, ప్రధాన పట్టణ కేంద్రాల్లో ఎస్ఎల్ఎన్ కాఫీ అనుబంధ సంస్థ లెవిస్టా కేఫ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. విశాఖపట్నం, విజయవాడ, అమరావతి, తిరుపతి పరిసరాలు ఇందుకు అనువుగా ఉంటాయని చెప్పారు. ఎస్ఎల్ఎన్ కాఫీ చైర్మన్ శతప్పన్ మాట్లాడుతూ ఎస్ఎల్ఎన్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ కాఫీ కోసం తన సొంత ఇంటిగ్రేటెడ్ తయారీ, ప్రాసెసింగ్, క్యూరింగ్ యూనిట్లను నిర్వహిస్తోంది. తమ సంస్థ సంవత్సరానికి 30 వేల నుంచి 50 వేల మెట్రిక్ టన్నుల (ఎంటీ) వరకు క్యూరింగ్, గ్రీన్ బీన్ ట్రేడింగ్ సామర్థ్యం కలిగి ఉందని చెప్పారు. ఎస్ఎల్ఎన్ కాఫీ మొత్తం ఆదాయంలో 80 శాతం పైగా మిడిల్ ఈస్ట్, యూరప్, ఆగ్నేయాసియా, రష్యా, సీఐఎస్ ప్రాంతాల నుంచి వస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదన లను పరిశీలిస్తామని శతప్పన్ హామీ ఇచ్చారు.



ఏపీలో భారీ పెట్టుబడులకు క్లీన్ మాక్స్ ఆసక్తి

- ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుల్లో రూ.36 వేల కోట్లు
- సంస్థ చైర్మన్ కుల్‌దీప్‌తో మంత్రి లోకేష్ భేటీ

విశాఖపట్నం(చైతన్యరథం): క్లీన్ మాక్స్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కుల్‌దీప్ జైన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. మంత్రి లోకేష్‌తో చర్చల అనంతరం ఆంధ్రప్రదేశ్ లో భారీ పెట్టుబడులకు క్లీన్ మాక్స్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. రూ.36,000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక ఇంధన, విద్యుత్ పంపిణీ, పంప్డ్ స్టోరేజ్, డేటా సెంటర్ పార్క్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అంగీకారం తెలిపింది. 4 జీడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులపై రూ.28వేల కోట్లు (3 జీడబ్ల్యూ విండ్, 1 జీడబ్ల్యూ సోలార్), పునరుత్పాదక వనరులు సమృద్ధిగా ఉన్న టైర్-2 నగరంలో సొంత విద్యుత్ పంపిణీతో 1 జీడబ్ల్యూ (ఐటీ లోడ్) డేటా సెంటర్ పార్క్‌పై సుమారు రూ.2,000 కోట్లు, 1 జీడబ్ల్యూ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై రూ.6,000 కోట్లు పెట్టుబ డి పెట్టనున్నట్లు సంస్థ చైర్మన్ కుల్ దీప్ జైన్ వెల్లడించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండ లం బీచిగానిపల్లె పరిసర గ్రామాల్లో రూ.1,200 కోట్లతో 200 మెగావాట్ల సోలార్ పార్క్ భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోం దని తెలిపారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 2029 నాటికి 25 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) సామర్థ్యానికి అనుగుణంగా క్లీన్ మాక్స్ విండ్-సోలార్ హైబ్రిడ్‌లో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) ను అనుసంధానం చేయాలని కోరారు.

సీమలో విండ్, సోలార్, బీఈఎస్ఎస్ ప్రాజెక్ట్

రిసాల్వెన్ సీఈవోతో మంత్రి లోకేష్ సమావేశం



విశాఖపట్నం(చైతన్యరథం): రిసాల్వెన్ సంస్థ సీఈవో మంత్రి నారా లోకేష్ విశాఖపట్నం సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ప్రాంగణం లో సమావేశమయ్యారు. 2025 పార్టనర్ షిప్ సమ్మిట్‌లో 1 గిగా వాట్ ఎంవోయూ నుంచి 180 మెగావాట్ల విండ్ ప్రాజెక్టు, నేటి ఎంవోయూ వరకు ఏపీలో రిసాల్వెన్ స్థిరంగా ఎదుగుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సకాలంలో ప్రాజెక్టు అమలుకు పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. రాయలసీమ పునరుత్పాదక ఇంధన జోన్ (అనంతపురం, కర్నూలు, కడప)లో రౌండ్-ది-క్లాక్ విండ్-సోలార్-బీఈఎస్ఎస్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని రిసాల్వెన్ సంస్థను కోరారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటివరకు 12.62 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీ స్టోరేజ్‌ను ఆమోదించింది. దాని 25 జీడబ్ల్యూహెచ్ లక్ష్యంలో సగం ఇంకా అందుబాటులో ఉందని చెప్పారు. రిసాల్వెన్ సీఈవో పరాగ్ శర్మ మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్‌లో ఇప్పటికే తమ సంస్థ మూడు ప్రాజెక్టులను నిర్వహిస్తోందని తెలిపారు. 2025 పార్టనర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో 1 గిగా వాట్ పునరుత్పా దక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధి కోసం రిసాల్వెన్ ఏపీ ప్రభు త్వంతో ఎంవోయూ కుదుర్చుకుందని చెప్పారు. జెలెస్ట్రా ఎస్‌పీవీ అయిన గనేకో త్రీ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌కు 180 మెగావాట్ల విండ్, 120 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టుతో కూడిన 300 మెగావాట్ల విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూ రు చేసిందన్నారు. మెసర్స్ రిసాల్వెన్ టూ ఎనర్జీ అనే వారి ఎస్‌పీ వీకి 75 మెగావాట్ల విండ్, 75 మెగావాట్ల సోలార్ సామర్థ్యాలతో కూడిన 100 మెగావాట్ల విండ్ సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టును (రూ.980 కోట్లు) ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రారంభించాల్సి ఉందని తెలిపారు. రిసాల్వె న్ సంస్థ ఆంధ్రాలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టు చేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు.

31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

రాష్ట్రంలో రెండో కియా కార్ల తయారీ ప్లాంట్





- సీఐఐ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం
- రూ.18,811 వేల కోట్ల పెట్టుబడులు..
- మరో 12 వేల మంది కి ఉద్యోగావకాశాలు
- ఏడాదికి అదనంగా 2 లక్షల వాహనాల ఉత్పత్తి
- ఈవీలు, హైబ్రిడ్ వాహనాలు, ఆటోమొబైల్
- విడిభాగాల తయారీకి కేంద్రంగా ఏపీ మారాలి
- తమపై నమ్మకముంచిన కంపెనీకి ధన్యావాదాలు
- కియా యాజమాన్యంపై సీఎం చంద్రబాబు ప్రశంసలు





విశాఖపట్నం(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక రంగ అభివృద్ధికి మరో భారీ ముందడుగు పడింది. దక్షిణకొరియాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ కియా సత్యసాయి జిల్లాలో తన కార్ల తయారీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుత పెనుకొండ ప్లాంట్‌కు అదనంగా ఎర్రమంచిలో ఏడాదికి 2 లక్షల వాహనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యంతో రెండో కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం కియా, దాని సరఫరా భాగస్వాములు సంయుక్తంగా 2 బిలియన్ అమెరికన్ డాలర్ల మేర భారతీయ కరెన్సీలో రూ.18,811 వేల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ విస్తరణ ద్వారా సుమారు 12 వేల మందికి అదనంగా ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఈ మేరకు విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ 31వ భాగస్వామ్య సదస్సు వేదికగా రాష్ట్ర ప్రభుత్వంతో కియా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ గ్వాంగ్ లీ, కియా కార్పొరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎయి చుల్ జెంగ్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

465 ఎకరాల్లో రెండో ప్లాంట్..2030 ప్రారంభంలో ఉత్పత్తి

ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండలో ప్రస్తుత కియా ప్లాంట్ పరిధిలోనే రెండో ప్లాంట్, అనుబంధ యూనిట్లను కలిపి మొత్తం 465 ఎకరాల్లో ఈ విస్తరణ చేపట్టనున్నారు. రెండో ప్లాంట్ లో ఏడాదికి మరో రెండు లక్షల వాహనాలు తయారు చేయాలని లక్ష్యంగా కియా నిర్దేశించుకుంది. 2030 ప్రారంభం నాటికి ఈ ప్లాంట్ నుంచి ఉత్పత్తి ప్రారంభించాలని కియా ప్రణాళిక రూపొం దించింది. కొత్త ప్లాంట్‌లో ఐసీఈ, ఈవీ వాహనాలకు సంబం ధించిన అధునాతన మోడళ్లను తయారు చేయనున్నారు. వాహన తయారీలో కీలకమైన స్టాంపింగ్, వెల్డింగ్, పెయింటింగ్, అసెంబ్లీ వంటి అన్ని ప్రధాన తయారీ ప్రక్రియలను ఈ ప్లాంట్‌లో చేపట్టను న్నారు. ప్రస్తుతం అనంతపురంలోని కియా ప్లాంట్ ఏడాదికి 4.30 లక్షల వాహనాలను ఉత్పత్తి చేస్తోంది. రెండో ప్లాంట్ ద్వారా ఏడాది కి 6.30 లక్షల వాహనాల తయారు చేయాలని కియా భావిస్తోం ది. రెండు ప్లాంట్ల ద్వారా మొత్తం కియా పెట్టుబడులు దాదాపు 5 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరనున్నాయి. కొత్త ప్లాంట్ విస్తర ణతో ఆటోమొబైల్ రంగంలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

పెట్టుబడులకు రక్షణ కల్పిస్తాం

కియా సంస్థతో ఒప్పందం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబా బు మాట్లాడుతూ కియా సంస్థ రాష్ట్రంలో మరో 2 బిలియన్ అమె రికన్ డాలర్ల పెట్టుబడితో ప్లాంట్ విస్తరణ చేపట్టడం అభినంద నీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకం ఉంచి మరోసారి భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చిన కియా యాజమాన్యానికి ధన్య వాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాలు, హైబ్రిడ్ కార్లు, ఆటోమొబైల్ విడిభాగాల తయారీలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రధా న కేంద్రంగా తీర్చిదిద్దాలని కియా ప్రతినిధి బృందాన్ని కోరారు. కియా సంస్థకు డిజైన్ ఇంజనీరింగ్ సెంటర్, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్, స్ట్రాటజిక్ బ్యాటరీ పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాటరీ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ఐఐటీ తిరుపతి భాగస్వామ్యం వహించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. పారిశ్రామిక పెట్టుబడిదారులకు మరింత భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణ లు చేపడుతోందని తెలిపారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం పెట్టుబడిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఎస్క్రో ఖాతా విధానం ద్వారా ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. పెట్టుబడులకు రక్షణ కల్పించేందుకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను కూడా తీసుకు వస్తున్నట్లు తెలిపారు. విదేశీ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ నమ్మక మైన భాగస్వామిగా నిలుస్తోందని, దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి రావడం దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. దక్షిణ కొరియా కంపెనీలు రాష్ట్రంలో యాంకర్ ఇండస్ట్రీస్ అంబా సిడర్లుగా నిలవాలని ఆకాంక్షించారు. ఏపీలో నైపుణ్యం కలిగిన యువతకు కొదవ లేదని, పరిశ్రమలు వారికి అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రెండో ప్లాంట్ విస్తరణ పనులను వేగవంతం చేసి 2029 మే నాటికే పూర్తి చేయాలని కియా యాజమాన్యాన్ని కోరారు.

కియా పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం

గతంలో కియా సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడానికి విస్తృత ప్రయత్నాలు చేసినట్లు ముఖ్యమంత్రి గుర్తుచేశారు. అనంత పురం జిల్లాలో కియా ప్లాంట్ ఏర్పాటు చేస్తుందని అప్పట్లో ఎవరూ ఊహించలేదని, సంస్థ యాజమాన్యాన్ని ఒప్పించేందుకు స్వయం గా దక్షిణ కొరియాకు వెళ్లినట్లు తెలిపారు. ప్లాంట్‌కు అవసరమైన నీటి సౌకర్యం కోసం గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకు వచ్చి సహకరించామని, జాతీయ రహదారి, బెంగళూరు విమానా శ్రయానికి అనుసంధాన సదుపాయాలు కల్పించామని చెప్పారు. కేవలం 14 నెలల్లోనే ప్లాంట్ నిర్మాణం పూర్తయ్యేలా ప్రభుత్వం సహకరించిందని, ఏపీలో తయారైన తొలి కియా కారును తానే ప్రారంభించినట్లు గుర్తుచేశారు. 2019 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కార్ల ఉత్పత్తి ప్రారంభించిన కియా సంస్థ ప్రస్తుతం అనంతపురం జిల్లా పెనుకొండ ప్లాంట్ నుంచి 100కు పైగా దేశాలకు వాహనా లను ఎగుమతి చేస్తోంది. కియా ప్రస్తుత ప్లాంట్‌లో సెల్టోస్, సైరో స్, సోనెట్, కారెన్స్, కారెన్స్ క్లావిస్, కార్నివాల్, సోరెంటో వంటి మోడళ్లను ఉత్పత్తి చేస్తోంది. తాజా విస్తరణతో అధునాతన వాహనాల తయారీ, ఎగుమతులు, అనుబంధ పరిశ్రమల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ మరింత కీలక పాత్ర పోషించనుంది.




31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం



మోండెలేజ్ భాగస్వామ్యంతో కోకో మిషన్

- సాగు బహుళ ప్రయోజనకరంగా మార్చేలా సహకరిస్తాం
- చాక్లెట్ల ముడి సరుకు స్థానికంగానే కొనుగోలు చేయాలి
- సంస్థ ప్రతినిధులతో భేటీలో సీఎం చంద్రబాబు ప్రతిపాదన
- యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలపై అభినందన



విశాఖపట్టణం(చైతన్యరథం): రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, వ్యవసాయ రంగాన్ని పరిశ్రమలతో అనుసంధానించడానికి ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. విశాఖ పట్టణంలో గురువారం ప్రారం భమైన రెండురోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా ప్రముఖ గ్లోబల్ స్నాకింగ్ దిగ్గజం మోండెలేజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెండ్ సంస్థ అధ్యక్షుడు సమీర్ జైన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. శ్రీసిటీలోని మొండెలేజ్ ప్లాంట్ విస్తరణ, రాష్ట్రంలో కోకో సాగు ప్రోత్సాహం, స్థానిక ఉపా ధి కల్పనపై చర్చించారు. శ్రీసిటీలో మొండెలేజ్ సంస్థకు చెందిన చాక్లెట్ తయారీ యూనిట్ విస్తరణకు సంబంధించి గతంలో తీసు కున్న నిర్ణయాలు... వాటిని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలు వీరి సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. రూ.1,800 కోట్ల పెట్టుబడితో చాక్లెట్ యూనిట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 90 శాతం పెంచే ప్రక్రియపై పనులు జరుగుతున్నాయని... ఈ విస్తరణ పనులు పూర్తయితే శ్రీసిటీలోని ప్లాంట్ ప్రపంచంలోనే అతిపెద్ద చాక్లెట్ తయారీ కేంద్రాలలో ఒకటిగా నిలుస్తుందని సంస్థ ప్రతి నిధులు సీఎం చంద్రబాబుకు వివరించారు. దీని కోసం అవసరమై న సహకారాన్ని, మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. రాష్ట్రంలో విరివిగా పండుతు న్న కోకో పంటకు ప్రోత్సాహం ఇవ్వటం ద్వారా రైతులకు ప్రయో జనం కలుగుతుందని తెలిపారు.

స్థానికులకు సహకరించండి... ప్రోత్సహించండి

మోండెలేజ్ సంస్థ తన ఉత్పత్తులకు కావలసిన ముడిసరుకుల స్థానికంగానే సమకూర్చుకోవాలని సీఎం సూచించారు. ఉత్పత్తుల కు అవసరమైన వాటిని స్థానికంగా సేకరించుకుంటే... ఆ మేరకు ఆయా ప్రాంతాల్లోని రైతులు, డ్వాక్రా మహిళలకు మరింత ఆదా యం లభిస్తుందని ఆ సంస్థ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరిం చారు. కోకో, పాడి ఉత్పత్తులు, ప్యాకేజింగ్ మెటీరియల్‌ను రాష్ట్రం లోని తయారీదారుల నుంచే సేకరించాలని, ముఖ్యంగా ప్యాకేజింగ్ పరిశ్రమల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు స్థానికులకు ఎక్కువగా ఇచ్చేలా చూడాలని కోరారు. రాష్ట్రంలోని స్థానిక రైతులు, పొదుపు సంఘాల మహిళలను నేరుగా తమ సప్లై చైన్‌లోకి అనుసంధా నించి, పాలు, చక్కెర సహా వివిధ వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా సేకరించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా తాము స్థానిక యువతకు ఇస్తున్న స్కిల్ ట్రైనింగ్ వివరాలను ముఖ్యమంత్రికి సంస్థ ప్రతినిధులు వివరించారు. మోండెలేజ్ సంస్థ చేపడుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను సీఎం అభినందించారు. స్థానిక పారిశ్రామిక అవసరాలకు మానవ వనరుల సామర్థ్యాన్ని మరింత పెంపొందిం చేందుకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.


పీ4లో భాగస్వాములు కావాలి

రాష్ట్రంలో కోకో సాగును బహుళ ప్రయోజనకరంగా మార్చేం దుకు మోండెలేజ్ భాగస్వామ్యంతో కోకో మిషన్ ప్రారంభిస్తామని.. దానికి సహకరించాలని సీఎం ప్రతిపాదించారు. దీని ద్వారా ప్రతి ఏటా 10,000 హెక్టార్లలో కోకో సాగును విస్తరించి 2040 నాటికి 50,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకోవాలని పేర్కొ న్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో నాణ్యమైన కోకో సాగును ప్రోత్సహించ డానికి తిరుపతిలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యం తో కోకో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ –ఆర్ అండ్ డీ హబ్‌ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పాలీక్లోనల్ గార్డెన్స్ అభివృద్ధి, నాణ్యమైన విత్తనాలు, పరిశోధనలు పెంపొందిం చడం ద్వారా రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందని తెలి పారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై ఆ సంస్థ ప్రతినిధులు సాను కూలంగా స్పందించారు. అలాగే ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ భేటీలో మోండెలేజ్ ఇండియా సప్లై చైన్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ వెనెపల్లి, పరిశ్రమల శాఖ, ఈడీబీ ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

ఏపీలో జపాన్ ఇండస్ట్రియల్ క్లస్టర్


- ఏర్పాటుకు కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయి
- సీఎం చంద్రబాబుతో భేటీలో జేఆర్ఐ చైర్మన్
- త్వరలోనే అమరావతిలో ఏపీ-జపాన్ బిజినెస్
- సమ్మిట్ ఏర్పాటుకు ఆలోచిస్తున్నట్లు వెల్లడి

విశాఖపట్నం(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో జపాన్ ఇండస్ట్రి యల్ క్లస్టర్ ఏర్పాటుకు ఆ దేశ కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని జపాన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ కెంజీ హిరమత్సూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. అనంతపురం లేదా విశాఖ వద్ద ఈ పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేసేందుకు తమ కంపెనీలు ముందుకు వస్తాయని వెల్లడించారు. ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రీసెర్చితో కలిసి జేఆర్ఐ పని చేస్తోందని తెలిపారు. వాణిజ్యం లాజిస్టిక్స్ రంగాల్లో జపాన్ –ఇండియా వ్యూహాత్మక ఆర్థిక భాగస్వామ్యం కలిగి ఉన్నాయని వివరించారు. 100 బిలియన్ డాలర్ల విలువైన ఢిల్లీ– ముంబై ఇండస్ట్రియల్ కారిడార్‌లో జపాన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చొరవతోనే జపాన్ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నట్టు సీఎంకు తెలిపారు. ఏపీలో విజయవంతమైన శ్రీసిటీ సెజ్ మోడల్‌లోనే పారిశ్రామిక క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నట్టు కెంజీ స్పష్టం చేశారు. మారిటైమ్ అభివృద్ధిలో భాగంగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ల లాంటి మౌలిక సదుపాయాల కల్పనలోనూ ఆసక్తిగా ఉన్నట్టు వివ రించారు. ఇన్వెస్టర్ రెడీ ఇండస్ట్రియల్ బ్లూ ప్రింట్స్ రూపకల్పనలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు జేఆర్ఐ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. త్వరలోనే అమరావతిలో ఏపీ–జపాన్ బిజినెస్ సమ్మిట్‌ను ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నట్టు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం జపాన్ భాగస్వామ్యంతో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉందని.. రాష్ట్రంలోని అవకాశాలు, వనరులను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు.



31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

ఆంధ్రప్రదేశ్‌ను కార్పొరేట్ హోమ్‌గా మార్చుకోండి



- ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్‌కు వాస్తవ రూపమిస్తాం
- పారిశ్రామికవేత్తలకు ఫోన్ కాల్ దూరంలో ఉంటాం
- మీతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నాం
- మీ సొంత టీమ్‌ల కన్నా వేగంగా స్పందిస్తాం
- విశాఖ సీఐఐ సమ్మిట్‌లో మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం (చైతన్యరథం): గ్లోబల్ పారిశ్రామికవేత్తలు ఆంధ్ర ప్రదేశ్‌ను కేవలం సందర్శించడమే కాకుండా పెట్టుబడి పెట్టండి, ఆవిష్కరించండి, ఎదగండి..ఇక్కడ కేవలం మీ ఫ్యాక్టరీలు మాత్రమే నిర్మించకండి..ఆంధ్రప్రదేశ్‌ను మీ కార్పొరేట్ హోమ్‌గా చేసుకోవా లని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్‌లో సీఐఐ 31వ పార్టనర్‌షిప్ సమ్మిట్ పారిశ్రామిక దిగ్గజాల కోలాహలం నడుమ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భం గా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఈ సదస్సులో మనం ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్ గురించి మాట్లాడుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మూడు పదాలకు వాస్తవ రూపమిచ్చి పెట్టుబడులు, భాగస్వామ్యాలు, అవకాశాలుగా మార్చాలనుకుంటున్నాం. మా ప్రభుత్వ పూర్తి మద్దతు మీకు ఉంది. మా తలుపులు మీ కోసం ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి, మా టీమ్‌లు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటాయి. మీతో కలిసి పనిచేయడానికి మేము ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. ఆం ధ్రప్రదేశ్‌ను ఆస్వాదించండి. మీరు తిరిగి వెళ్లేటప్పుడు జ్ఞాపకాల కంటే ఎక్కువ తీసుకెళ్లండి. ఇక్కడి నుంచి మీ భవిష్యత్తును నిర్మిం చుకోవడానికి ఒక ప్రణాళికను తీసుకెళ్లండి. మా తరపున వంద శాతం మద్దతు మీకు ఉంటుంది. అని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

ఇదీ మా బలం-మా ధైర్యం

మాకు వెయ్యి కిలోమీటర్లకు పైగా తీరప్రాంతం ఉంది. విశాఖ పట్నం ప్రధాన పోర్టు, మా ఇతర పోర్టులు ఇప్పటికే సంవత్సరానికి సుమారు 10 కోట్ల టన్నుల కార్గోను నిర్వహిస్తున్నాయి. రామాయ పట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడలలో నాలుగు కొత్త గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి, దీంతో ఈ సామర్థ్యం రెట్టింపు కాబోతోంది. ఈ వారంలో మీలో చాలామంది మా కొత్త అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం, భోగాపు రంలో దిగారు. ఈ ఎయిర్‌పోర్టు ఆగస్టులో ప్రారంభమైంది. దీనికి 3,800 మీటర్ల రన్‌వే ఉంది..ఇది భారీ విమానాల కోసం నిర్మితమైంది. భారతదేశ విమానయాన మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో నిరంతరం మద్దతు ఇస్తున్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీకి, ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్ల డంలో కృషి చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి, ఈ కలను నిజం చేసిన జీఎంఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఐటీ సిటీగా విశాఖపట్నం

భారతదేశంలోని దాదాపు 60 శాతం ఎయిర్ కండిషనర్లు ఏపీ శ్రీసిటీలో ఒకే చోట తయారవుతాయి. భారతదేశ సముద్ర ఆహార ఎగుమతుల్లో పరిమాణం ప్రకారం సుమారు మూడో వంతు మా తీరం నుంచే వస్తుంది. రొయ్యల ఎగుమతుల్లో సుమారు 80 శాతం మా ఫార్మ్‌ల నుంచే వస్తుంది. భారతదేశ కోకోలో 40 శాతానికి పైగా మేమే పండిస్తాం. దేశంలో పండే ఎండు మిర్చిలో 40 శాతానికి పైగా గుంటూరు ప్రాంతం నుంచే వస్తుంది. అందు కే మా ఆహారం ఘాటుగా ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ భారతదేశ ఫ్రూట్ బౌల్. దేశంలోనే పండ్ల ఉత్పత్తిలో అతిపెద్ద రాష్ట్రం ఏపీ, జాతీయ ఉత్పత్తిలో సుమారు 16 శాతం వాటా మాదే. చేపలు, గుడ్ల ఉత్పత్తిలో కూడా భారతదేశంలో మేమే మొదటి స్థానంలో ఉన్నాం. భారతదేశ ఎఫ్‌సీవీ పొగాకులో సగానికి పైగా ఆంధ్రప్ర దేశ్ నుంచే వస్తుంది. మా ఫ్యాక్టరీలే మా సామర్థ్యానికి నిదర్శనం. 2019లో కియా అనంతపురంలో ఉత్పత్తి ప్రారంభించినప్పటి నుంచి ఆ ప్లాంట్ నుంచి దాదాపు 19 లక్షల కార్లు బయటకు వచ్చాయి. అవి 90కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఇదే సమయంలో విశాఖపట్నం ఐటీ సిటీగా మారుతోంది. జనవ రిలో ఇక్కడ కాగ్నిజెంట్ ప్రారంభమైంది. దాని శాశ్వత క్యాంపస్ సుమారు 25,000 మంది కోసం ప్రణాళిక రూపొందించారు. టీసీఎస్ కూడా ఇక్కడ ప్రారంభమైందని వివరించారు.

మేం వచ్చాక ఇండస్ట్రీ ఎకోసిస్టమ్ మారిపోయింది

మా ప్రభుత్వ హయాంలో ఇది రెండో పార్టనర్‌షిప్ సమ్మిట్. జూన్ 2024 నుంచి మాకు రూ.22.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి హామీలు వచ్చాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నా ను. ఇది చారిత్రాత్మకం, అపూర్వం. అంతకంటే ముఖ్యంగా వాటి లో 73 శాతం, అంటే 12.7 లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.17.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు అనుమతులుగా మారాయి, 51 శాతం గ్రౌండ్ అయ్యాయి. 7.4 లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.5.9 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టుల నిర్మా ణం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ఎకోసిస్టమ్ మారిందనడానికి ఇది నిదర్శనం. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీలో రూ.5,000 కోట్ల ఫ్యాక్టరీని నిర్మిస్తోంది. విశాఖపట్నంలోనే గూగు ల్ సంస్థ ఏఐ హబ్‌లో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతోం ది. గిగావాట్ స్థాయి డేటా సెంటర్ క్యాంపస్, అంతర్జాతీయ సబ్‌సీ కేబుల్ గేట్‌వేతో నిర్మితమవుతోంది. భారతదేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద ఎఫ్‌డీఐ అని తెలిపారు.

డిఫెన్స్ రంగంలో దూసుకుపోతున్న రేమాండ్స్

ఈరోజు మూడు ప్రధాన కంపెనీల సక్సెస్ స్టోరీలో మేం ఎలా భాగమయ్యామో మీకు చెప్పాలనుకుంటున్నాను. నేను దీనిని ఫ్లిప్, స్కేల్, ఇంక్యుబేషన్ అని పిలుస్తాను. మొదటిది, ఫ్లిప్. తరతరాలు గా, ఒక కంపెనీ పేరు భారతదేశంలో ప్రముఖ బ్రాండ్‌గా ఉంది. మీరు కొనగలిగే అత్యుత్తమ సూట్‌ను ఆ కంపెనీ తయారు చేస్తుం ది. తర్వాత ఇది ఇళ్లు కూడా నిర్మించింది. ఏరోస్పేస్, డిఫెన్స్‌లోకి ఫ్లిప్ అవ్వాలని నిర్ణయించుకుంది. మేము వారికి భూమి, ప్రోత్సా హకాలు, ప్లగ్ అండ్ ప్లే మౌలిక సదుపాయాలు ఇచ్చాం. వారి ప్రాజెక్టులు, సుమారు రూ.1,200 కోట్ల విలువైనవి, రాయలసీమ లోని టేకులోడులో ఏరోస్పేస్ విడిభాగాలు, గుడిపల్లిలో ఆటో విడిభాగాలు, రాప్తాడులో అపెరల్ పార్క్ వరకు వారి ప్రాజెక్టులు విస్తరించి ఉన్నాయి. ఇది మా కొత్త ఏరోస్పేస్ పాలసీ కింద వచ్చిన మొదటి పెట్టుబడి. వారి శంకుస్థాపన గత ఏడాది ఇదే సదస్సులో జరిగింది. ఏడాదిలోపే, ఆంధ్రప్రదేశ్‌లోని వారి తాత్కాలిక కేంద్రంలో 30కి పైగా మెషిన్లు ఏర్పాటు చేసి ట్రయల్ రన్ చేస్తున్నారు. అదే సమయంలో వారి ప్రధాన ప్లాంట్ కూడా నిర్మాణంలో ఉంది. ఆ కంపెనీ షేర్ ధర రెట్టింపు కంటే ఎక్కు వైంది. ఆ కంపెనీ పేరు రేమండ్. త్వరలో రేమండ్ ఏరోస్పేస్, డిఫెన్స్ అండ్ ఇంజనీరింగ్ కార్యకలాపాలు ప్రారంభమవు తాయని చెప్పారు.

అతిపెద్ద సోలార్ సెల్ తయారీదారుగా ప్రీమియర్

రెండోది, స్కేల్. భారతదేశంలో స్థిరపడిన సోలార్ తయారీ దారులలో ఒకరు ఒక విచిత్రమైన సమస్యను ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా సోలార్ ఆకాంక్షలు వేగంగా పెరుగుతున్నాయి, 2030 నాటికి భారత్ 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వం సోలార్ సెల్స్ దిగుమతి చేసుకోవడం కాకుండా దేశంలోనే తయారుచేయాలని చెబుతోం ది. వారు సెల్ సామర్థ్యాన్ని భారీ స్థాయిలో వేగంగా నిర్మించాల్సి వచ్చింది. వారు 2025 ప్రారంభంలో మా దగ్గరకు వచ్చారు. మేము నాయుడుపేటలో ప్లగ్ అండ్ ప్లే మౌలిక సదుపాయాలు అందించాం. సుమారు 18 నెలల తర్వాత వారు భారతదేశం లోనే అతిపెద్ద సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను ప్రారంభించారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. 101 ఎకరాల్లో రూ.3,293 కోట్ల పెట్టుబడితో ఏడు గిగావాట్ల ఎన్-టైప్ టాప్‌కాన్ సెల్స్ తయారీ పరిశ్రమ అక్కడ ఏర్పాటు చేశారు. దీంతో ఆ కంపెనీ భారతదే శంలోనే అతిపెద్ద సోలార్ సెల్ తయారీదారుగా మారింది. ఈ కంపెనీ పేరు ప్రీమియర్ ఎనర్జీస్ అని వివరించారు.

చిన్న కంపెనీ భారీ పరిశ్రమగా మారబోతోంది

మూడోది, ఇంక్యుబేషన్. మచిలీపట్నంలో ఎస్ఎస్‌డీ పాలిమ ర్స్ అనే ఎంఎస్ఎంఈ ఉంది. 30 ఏళ్లకు పైగా ఇది అద్భుత మైన పనితీరు కనబర్చింది. రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ఈఎంఐ షీల్డింగ్ కండక్టివ్ ఎలాస్టోమర్ గ్యాస్కెట్ల కోసం సీఈఎంఐఎల్ఏసీ టైప్ అప్రూవల్ పొందిన ఏకైక భారతీయ కంపెనీ ఇదే. వారి ఉత్పత్తులు భారతదేశం, విదేశాల్లో ఏరో స్పేస్, ఏవియేషన్, మెరైన్, నావల్ అప్లికేషన్‌లలో డిఫెన్స్ ఎల క్ట్రానిక్స్‌లో ఉపయోగిస్తున్నారు. మేము అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించినప్పుడు క్వాంటం కంపెనీల విడిభాగాలు తయారు చేయడానికి ఈ కంపెనీని భాగస్వామిని చేశారు. ఒక చిన్న పట్టణం నుంచి వచ్చిన ఆ చిన్న కంపెనీ, భవిష్యత్తులో పెద్ద కంపెనీగా అవతరించబోతోంది. అదే ఆంధ్రప్రదేశ్ ఘనత అని తెలిపారు.

స్పీడ్..స్టెబిలిటీ..సర్వీస్..మా విధానం

ఆంధ్రప్రదేశ్ విధానంలో మొదటిది స్పీడ్. వ్యాపారం చేసే వేగం. రెండోది స్టెబిలిటీ: మా విధానాల స్థిరత్వం. మూడవది సర్వీస్. ప్రైవేట్ రంగంతో సమానమైన సేవ. ఒక ఉదాహరణ చెబుతాను. ఎస్క్రో ఖాతాల ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపును మేము ప్రారంభిస్తున్నాం. అంటే మేము మీకు వాగ్దానం చేసిన ప్రోత్సాహకమే మీకు నేరుగా అందుతుంది, దాని కోసం మీరు మా వెంట పడాల్సిన అవసరం లేదు. ఆచరణలో స్థిరత్వం అంటే ఇదే. మీరు మాతో పని చేసినప్పుడు, మీరు మా క్లయింట్. మేము అత్యున్నత ప్రమాణాల వృత్తి నైపు ణ్యం, కస్టమర్ సర్వీస్‌కు కట్టుబడి ఉంటాం. మీకు ఏదైనా సమస్య, సూచన, ఫీడ్‌బ్యాక్ ఉంటే నన్ను నేరుగా వాట్సాప్‌లో సంప్రదించవచ్చు. నేను సమాధానం ఇస్తాను. కొన్నిసార్లు మీ సొంత టీమ్‌ల కంటే వేగంగా మేం వేగంగా స్పందిస్తామని తెలిపారు.

ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురాబోతున్నాం

త్వరలోనే ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురాబోతున్నాం. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి కేంద్రస్థాయిలో కూడా ఇటువంటి యాక్ట్ అమలు అయ్యేలా చర్చలు జరుపుతాం. ఇటువంటి యాక్ట్ వల్ల పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి మరిం త నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. మా వద్ద కేవలం ఫ్యాక్టరీ మాత్రమే నిర్మించకండి. మీ ప్రధాన కార్యాలయాన్ని ఏపీకి తరలించండి. ఎందుకంటే మొదటిది మీరు జీవించే విధానం. స్వచ్ఛమైన గాలి, అందమైన తీరప్రాంతం. మీ నగరాల్లో మాదిరి ట్రాఫిక్ జామ్‌లు ఇక్కడ లేవు. రెండోది ప్రతిభ. మా యువత ఆకాంక్షలతో పాటు నైపుణ్యంతో సిద్ధంగా ఉన్నారు. పరిశ్రమకు ఏమి అవసరమో దాని చుట్టూ మా కళాశాలలు, ఐటీఐలను మేం తీర్చిదిద్దుతున్నాం. మూడోది, కనెక్టివిటీ. ఒక ప్రధాన పోర్టు, నిర్మాణంలో మరో నాలుగు కొత్త పోర్టులు. గల్ఫ్, సింగపూర్‌కు నేరుగా చేరే విమానాలతో భోగాపురంలో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చింది. నాలుగోది, భవిష్యత్తు ఇక్కడే నిర్మించబడుతోంది. గూగుల్ ఏఐ హబ్ విశాఖపట్నంలో వస్తోంది. మా రాజధాని అమరావతిలో ఐబీఎం.. టీసీఎస్, ఎల్ అండ్ టీతో కలిసి క్వాంటం సిస్టమ్ టూల్‌ను ఏర్పాటు చేస్తోంది. 2027 ప్రారంభంలో కార్యకలా పాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐదోది, యాక్సెస్. ఆంధ్రప్రదేశ్‌లో మీరు సమావేశం కోసం నెలల తరబడి వేచి ఉండరు. మా ముఖ్యమంత్రి, మంత్రులు, నేను ఒక ఫోన్ కాల్ లేదా వాట్సాప్ సందేశం దూరంలోనే అందుబాటులో ఉంటా మని వివరించారు.



31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

2035కి హెల్తీ, వెల్దీ, హ్యాపీ ఏపీ ఆకాంక్ష

- యువతకు ఉద్యోగాలతో పాటు ఆరోగ్యం, ఆనందం, ఆత్మవిశ్వాసం ముఖ్యం
- పిల్లలకు తల్లిదండ్రులు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య నేర్పాలి
- యువతలో సాధించాలన్న తపన రావాలి.. నమ్మకంతో ముందడుగు వేయాలి
- 'యంగ్ ఆంధ్ర.. థ్రైవింగ్ ఆంధ్ర' ముఖాముఖిలో మంత్రి నారా లోకేష్
- మహిళల ఆరోగ్యం, ఉపాధి, ఆర్థిక స్వావలంబనపై అపోలో వైస్ చైర్‌పర్సన్ ఉపాసన ప్రశ్నలకు జవాబు



విశాఖపట్నం(చైతన్యరథం): యువతకు ఉద్యోగాలు కల్పించడ మే కాకుండా వారు ఆరోగ్యంగా, సంతోషంగా, నైపుణ్యాలతో, ఆత్మవిశ్వాసంతో జీవించేలా చేయడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 2035 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తన ఆకాంక్షగా పేర్కొన్నారు. యువతలో ఏదైనా సాధించాలన్న తపన వారిలో నుంచే రావాలని, ఆ ఆలోచనను తల్లిదండ్రులు, ప్రభుత్వం కల్పించలేదన్నారు. తమపై తాము నమ్మకంతో లక్ష్య సాధన దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. విశాఖ పట్నంలో గురువారం జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా 'యంగ్ ఆంధ్ర.. థ్రైవింగ్ ఆంధ్ర– ఆరోగ్యం, ఆనందం, మానవ సామర్థ్యంపై కొత్త సంభాషణ' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ వైస్ చైర్‌పర్సన్, యుఆర్ లైఫ్ వ్యవస్థాపకురాలు ఉపాసన కొణిదెల వ్యాఖ్యాతగా వ్యవహరించా రు. విద్య, ఉపాధి, ఆరోగ్యం, మహిళా సాధికారత, కుటుంబ విలువలు, సాంకేతికత, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం తదితర అంశాలపై ఉపాసన అడిగిన ప్రశ్నలకు లోకేష్ సూటిగా సమాధా నాలిచ్చారు.

రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములవడం గర్వంగా ఉంది

ఆంధ్రప్రదేశ్‌తో తన కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఉపాస న ప్రస్తావిస్తూ ఆధ్యాత్మిక యాత్ర అనగానే అందరికీ ఆంధ్రప్రదేశ్ గుర్తుకువచ్చేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. తిరుపతి బాలాజీతో పాటు తన తాత గారి స్వస్థలమైన చిత్తూరుతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. లోకేష్ తాత గారు ఆత్మగౌరవం కోసం నిలబడితే, తన తాత గారు వైద్య రంగానికి జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. వారి వారసత్వాన్ని ఎలా ముందుకు తీసుకె ళ్లాలని లోకేష్‌ను అడిగారు. ఇందుకు లోకేష్ స్పందిస్తూ మద్రాసు రాష్ట్రం నుంచి కర్నూలు, హైదరాబాద్, ఇప్పుడు అమరావతి వరకు ఆంధ్రప్రదేశ్ అనేకసార్లు పునఃప్రారంభం కావాల్సి వచ్చిందన్నా రు. రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టే ప్రక్రియలో భాగస్వాములం కావడం గర్వంగా ఉందన్నారు. ఉపాసన తాత గారు ఇప్పటికీ అదే ఉత్సా హంతో వైద్యరంగానికి సేవలందించడం తనకు స్ఫూర్తినిస్తోంద న్నారు. అనారోగ్య సమస్య వచ్చిన తర్వాతే వైద్యులను సంప్రదించే అలవాటుకు బదులుగా.. షుగర్, బీపీ వంటి సమస్యల విషయం లో ముందుగానే జాగ్రత్తలు తీసుకునేలా యువతలో అవగాహన కల్పించాలని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా నర్సులకు భారీ డిమాండ్.. ఏపీ యువతకు అవకాశాలు

హెల్త్‌కేర్ రంగంలో శిక్షణ పొందేందుకు ఆంధ్రప్రదేశ్‌కు రావా లనే స్థాయికి రాష్ట్రాన్ని ఎలా తీసుకెళ్లాలన్న ఉపాసన ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ వైద్యరంగంలో మన యువతకు దేశీయం గా, విదేశాల్లోనూ మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పా రు. కొందరు నర్సులు జపనీస్, జర్మన్ భాషలు నేర్చుకుంటు న్నారని, ఆయా దేశాల్లో ఉద్యోగాలు పొందేందుకు ఇది ఉపయోగ పడుతుందని వివరించారు. విద్యార్థులు చదువుకునే దశలోనే వివిధ దేశాల్లో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను పరిచయం చేయాలని, వాటికి అనుగుణంగా శిక్షణలో మార్పులు తీసుకు రావాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 58 లక్షల మంది నర్సుల అవసరం ఉందని, ఈ కొరతను తగ్గించడంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించవచ్చని ఉపాసన తెలిపారు. హెల్త్‌కేర్ రంగంలో ఎక్కడెక్కడ కొరత ఉంది, యువతను ఈ రంగంలోకి ఎలా తీసుకురావాలి, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశా లపై ఉపాసన సలహాలు తీసుకుంటానని లోకేష్ చెప్పారు.

మహిళలు ఉద్యోగాలు మానేయకుండా పిల్లల సంరక్షణ సదుపాయాలు

మాతా శిశు మరణాల రేటు తగ్గడం మంచి పరిణామమని, అయినప్పటికీ చాలామంది మహిళలు రక్తహీనతతో బాధపడుతు న్నారని ఉపాసన తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. పిల్లలు పుట్టిన తర్వాత సంరక్షణ బాధ్యతల కారణంగా చాలామంది మహిళలు ఉద్యోగాలు మానేస్తున్నారని, వారిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకురావడానికి ఏం చేయాలనే అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ కంపెనీలు మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ముఖ్యంగా ఫ్యాక్టరీల్లోనూ మహిళలకు అవకాశాలు పెరగాలని పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా అనంత పురంలో కలిసిన ఓ మహిళ కియా ఫ్యాక్టరీలో ఉద్యోగం వచ్చిన తర్వాత తన కుటుంబాన్ని తానే పోషించుకుంటున్నానని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. చదువుకున్నప్పటికీ అంతకుముందు ఆమెకు సరైన అవకాశం లభించలేదని తెలిపారు. పనిచేసే చోటే పిల్లల సంరక్షణకు సదుపాయాలు కల్పిస్తే మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అంగన్‌వాడీ కేంద్రాలు కూడా ఈ విషయంలో తోడ్పడతాయని చెప్పారు. ఒకటి, రెండు తరగతుల పాఠ్యపుస్తకాల్లో గతంలో ఇంటి పనులు చేస్తున్న మహిళల చిత్రాలే ఉండేవని, ఇప్పుడు మహిళలు, పురుషులు ఇద్దరూ పనులు పంచుకుంటున్నట్లు చిత్రాలను మార్చామని వివరించారు. అమెరికాలో ఉన్నప్పుడు తాను, బ్రాహ్మణి వంతుల వారీగా ఇంటి పనులు చేసుకునేవారమని చెప్పారు. సినిమా ల్లోనూ 'ఆడపిల్లలా ఏడవకు' వంటి మాటలను ప్రోత్సహించ కూడదని తెలిపారు.

క్రెడిట్ కార్డు బిల్లులు బ్రాహ్మణి చెల్లిస్తారు

తమ సంస్థలో కొందరు మహిళలు భర్తల కంటే ఎక్కువ సంపాదిస్తున్నా.. ఇంట్లో ఏమంటారోనన్న భయంతో జీతం వివరాలు చెప్పడం లేదని ఉపాసన సరదాగా వ్యాఖ్యానించారు. భర్త కంటే ఎక్కువ సంపాదిస్తే ఆయనకు ఓ బహుమతి కొనివ్వా లని చమత్కరించారు. దీనికి లోకేష్ స్పందిస్తూ బ్రాహ్మణి తన ఆదాయం విషయంలో ఎప్పుడూ బహిరంగంగానే ఉంటారని, తన క్రెడిట్ కార్డు బిల్లులు కూడా ఆమెనే చెల్లిస్తారని నవ్వుతూ చెప్పారు. తన జీవితంలో ఈ స్థాయికి చేరుకోవడానికి తల్లి, భార్య ఇద్దరూ ముఖ్యమైన కారణమని లోకేష్ పేర్కొన్నారు. తన చదువు విషయంలో తల్లి మార్గనిర్దేశం చేశారని, యువగళం పాదయాత్ర సమయంలో వారాంతాల్లో కూడా ఇంటికి వెళ్లలేని పరిస్థితుల్లో బ్రాహ్మణి ఇచ్చిన మద్దతుతోనే పాదయాత్రను కొన సాగించగలిగానని చెప్పారు.

ఇంటి నుంచే సమానత్వం మొదలవ్వాలి

తండ్రి పిల్లలకు అన్నం తినిపించినా, డైపర్ మార్చినా అంద రూ ప్రశంసిస్తారు..అదే తల్లి చేస్తే సాధారణ విషయంగా చూస్తా రని ఉపాసన పేర్కొన్నారు. పిల్లల పెంపకం తల్లిదండ్రులిద్దరి బాధ్యత..ఇంట్లో ఈ ఆలోచన మారితేనే కార్యాలయాల్లోనూ మార్పు వస్తుందని చెప్పారు. పిల్లలు ఇంట్లో తల్లిదండ్రులు ఒకరి తో ఒకరు ఎలా వ్యవహరిస్తున్నారో గమనిస్తారని లోకేష్ తెలిపా రు. తన తల్లిదండ్రులు పరస్పరం ఎలా ఉండేవారో చూసి తాను కూడా అదేవిధంగా ఉండాలని నేర్చుకున్నానని చెప్పారు. పాఠ శాలల్లో విలువలు నేర్పడంతో పాటు ఇంట్లో తల్లిదండ్రుల ప్రవర్తన కూడా పిల్లలపై ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. పిల్లలకు నేర్పించాల్సింది క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అని లోకేష్ చెప్పగా... మంచి తండ్రి పిల్లలను చూసుకోవడంతో పాటు భార్యకు కూడా అండగా ఉండాలని, ఇద్దరూ బాధ్యతలు పంచుకుంటే

(తరువాయి 11లో..)







నేపాల్ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ





విశాఖపట్నం(చైతన్యరథం): నేపాల్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, సరఫరాల శాఖ మంత్రి దీపక్ కుమార్ సాహ్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. విశాఖపట్నంలో సీఐఐ సమ్మిట్‌లో పాల్గొనేందుకు దీపక్ కుమార్ వచ్చారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం చంద్రబాబు ఆయనకు వివరించారు.

దీపక్ నైట్రైట్ ప్రతినిధులతో భేటీ

సీఎం చంద్రబాబు గురువారం దీపక్ నైట్రైట్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ మెహతా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మౌలిక్ మెహతాలతో సమావేశం అయ్యారు. ఏపీలో కెమికల్ పార్క్ ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రంలో మానవవనరులు, స్కిల్ డెవలప్‌మెం ట్ అంశాలను ఆయనకు వివరించారు.

2035కి హెల్తీ, వెల్దీ, హ్యాపీ ఏపీ ఆకాంక్ష

(10వ పేజీ తరువాయి..)

మహిళలు ఉద్యోగాల్లో కొనసాగేందుకు వీలవు తుందని ఉపాసన పేర్కొన్నారు.

రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది

రాజకీయాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని లోకేష్ చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎక్కువమంది మహిళలకు అవకాశాలు కల్పించిందని, వారు అద్భుతంగా పనిచేశారని తెలిపారు. ఇదేవిధంగా కొనసాగితే తన ఉద్యోగానికే ప్రమాదం రావచ్చంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

కుటుంబానికి సమయం కేటాయించడమే కష్టం

ర్యాపిడ్ ఫైర్‌లో భాగంగా ఒక మంత్రిత్వ శాఖ నిర్వహిం చడం కష్టమా? ముగ్గురు పిల్లలను చూసుకోవడం కష్టమా? అని ఉపాసన అడగ్గా.. కుటుంబానికి సమయం కేటాయించడమే తనకు అన్నింటికంటే కష్టమని లోకేష్ చెప్పారు. చదువు, ఉద్యో గాల కారణంగా తాను, బ్రాహ్మణి కొంతకాలం వేర్వేరు ప్రాంతా ల్లో ఉండాల్సి వచ్చిందని, అవకాశం దొరికినప్పుడల్లా కుటుం బంతో గడిపేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. దేవాన్ష్ డైనో సార్ పోడ్‌కాస్ట్‌లో ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడాడని ఉపాస న ప్రశంసించగా.. అతను సినిమాల్లోకి వెళతాడేమోనని తాను నిజంగానే ఆందోళన చెందుతున్నానని లోకేష్ సరదాగా వ్యాఖ్యానించారు. తన తాతగారి నుంచి నేర్చుకున్న ముఖ్యమైన విషయం క్రమశిక్షణ అని చెప్పారు. ఆయన ఉదయాన్నే నిద్ర లేచి చేసే పనిపై పూర్తి దృష్టి పెట్టేవారు.. చెప్పాల్సిన విషయాన్ని మొహమాటం లేకుండా చెప్పేవారని గుర్తుచేసుకున్నారు. ఉపా సన తన తాత గారికి 90 ఏళ్లు దాటినా ప్రతిరోజూ ఫోన్ చేసి 'ఈ రోజు నువ్వు చేసిన మంచి పని ఏంటి?' అని అడుగుతారని చెప్పారు. ఆ ప్రశ్న రోజూ ఏదో ఒక మంచి పని చేయాలనే స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు.

ఏఐని ఉపయోగించుకోవాలి.. నిర్ణయం మాత్రం మనదే

కృత్రిమ మేధస్సు (ఏఐ) ఎప్పటికీ మనిషి స్థానాన్ని భర్తీ చేయ లేని అంశం ఏమిటని ఉపాసన ప్రశ్నించగా.. సొంతంగా ఆలో చించి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని ఏఐ భర్తీ చేయలేదని లోకేష్ చెప్పారు. మన పనిని మరింత సమర్థంగా చేసుకోవ డానికి ఏఐని ఉపయోగించుకోవచ్చని, ఎన్నికల సమయంలో ఏ నియోజకవర్గాలపై ఎక్కువ దృష్టి పెట్టాలనే అంశాన్ని విశ్లేషించేం దుకు తాను కూడా ఏఐని ఉపయోగించానని తెలిపారు. చాట్ జీపీటీ వంటి టూల్స్‌ను వినియోగించుకోవాలని, తుది నిర్ణయం మాత్రం మనమే తీసుకోవాలని యువతకు సూచించారు. కాలేజీ నుంచి బయటకు వచ్చేలోపు ప్రతి యువకుడు నేర్చుకోవాల్సిన మూడు విషయాలు ఏమిటని ఉపాసన అడగ్గా.. మహిళలను గౌరవించడం, క్రమశిక్షణ, చేసే పని పట్ల తపన



కలిగి ఉండటం ముఖ్యమని లోకేష్ చెప్పారు. రోజువారీ పనులకు ఒక క్రమం ఏర్పాటు చేసుకుంటే ఏం చేయాలనే దానిపై స్పష్టత వస్తుంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 76 ఏళ్ల వయసులోనూ రాత్రి 11 గంటల వరకు పనిచేస్తున్నారని, మెరుగైన నగరాలను నిర్మిం చాలి, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్‌గా నిలపాలన్న తపనే ఆయనను ముందుకు నడిపిస్తోందని చెప్పారు.

ఇంటి పనులను భార్యాభర్తలు పంచుకోవాలి

ఇంట్లో ప్రతి తండ్రి తప్పనిసరిగా చేయాల్సిన పని ఏమిటని ఉపాసన అడగ్గా.. 'వాషింగ్ మెషీన్లు ఉన్నాయి కదా!' అంటూ లోకేష్ నవ్వులు పూయించారు. ఇంటి పనులను భార్యాభర్తలు ఇద్దరూ పంచుకోవాలని చెప్పారు. తాను, బ్రాహ్మణి కలిసి పెరుగుతూ ఒకరినొకరు అర్థం చేసుకున్నామని తెలిపారు. తాను యువగళం పాద యాత్రలో ఉన్న సమయంలో తండ్రి అరెస్టు కావడం, ఆ 53 రోజుల పాటు తల్లి భువనేశ్వరి, బ్రాహ్మణి తనకు అండగా నిలిచిన తీరు కుటుంబం విలువను మరింత తెలియజేశాయని చెప్పారు. కెరీర్‌లో ఎంత ఎదిగినా మనకు అండగా నిలిచే వారికి సమయం కేటా యించాలని సూచించారు.

లక్షలాది మంది పారిశ్రామికవేత్తల తయారు లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌లో 100 యూనికార్న్ కంపెనీలు ఉండాలా? లేక లక్ష మంది సొంతంగా వ్యాపారాలు చేసుకునే పారిశ్రామికవేత్తలు ఉండాలా? అని ఉపాసన అడిగిన ప్రశ్నకు.. తన ఎంపిక ఎప్పుడూ లక్షలాది మంది పారిశ్రామిక వేత్తలేనని లోకేష్ సమాధానమిచ్చారు. తమ లక్ష్యం 1.30 కోట్ల మంది ప్రజలకు సొంతంగా ఉపాధి కల్పించే అవకాశాలు కల్పించడమని, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామి కవేత్త రావాలన్నది ఆలోచనగా చెప్పారు. ఇటుకల ఫ్యాక్టరీలో పనిచేసే ఓ మహిళకు పీ4 కార్యక్రమం ద్వారా పెట్టుబడి, సలహాలు అందించడంతో ఇప్పుడు ఆమె సొంతంగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకుని నెలకు దాదాపు రూ.లక్ష సంపాదిస్తున్నారని ఉదాహరణగా వివరించారు. చీరలు తయారు చేయడం, ఇంట్లో వంట చేసి విక్రయించడం వంటి చిన్న వ్యాపారాలు కూడా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మార్గాలని ఉపాసన పేర్కొన్నారు. ఏ వయసులో ఉన్న వారైనా, ఎలాంటి పరిస్థితుల నుంచి వచ్చిన వారైనా సొంతంగా వ్యాపారం ప్రారంభించవచ్చని చెప్పారు.

పనులు పూర్తి చేయడంలో ఏపీ వేగం ప్రత్యేకం

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ఏ విషయంలో మెరుగ్గా ఉందని ఉపాసన అడగ్గా.. 'స్పీడ్.. స్పీడ్.. స్పీడ్' అని లోకేష్ సమాధానమిచ్చారు. పనులు పూర్తి చేసే వేగం, పెట్టుబడులు తీసుకొచ్చే వేగం, సంబంధాలు పెంచుకునే వేగం రాష్ట్రానికి ప్రత్యేకమని వివరించారు. డబ్బు అడ్డంకి కాకపోతే ఏ పాలసీ తీసుకొస్తారని అడిగిన ప్రశ్నకు.. ముందుగా ఏ అవకాశాలు ఉన్నాయో గుర్తించాలని, మొదట్లోనే డబ్బు సమస్యగా భావిస్తే చేయగలిగే పనుల పరిధి తగ్గిపోతుందని చెప్పారు. పాలసీ నిర్ణయించిన తర్వాత దానికి అవసరమైన నిధులు సమకూర్చుకునే మార్గాలు లభిస్తాయని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా చేశామని తెలి పారు. రాష్ట్రం ఇప్పటికీ వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడుతున్నప్పటికీ గత ఏడాదితో పోలిస్తే జీఎస్టీ వసూళ్లు 21 నుంచి 22 శాతం పెరుగుతున్నాయని చెప్పారు.

2035 నాటికి అత్యంత సంతోషకరమైన రాష్ట్రంగా ఏపీ

2035 నాటికి ఆంధ్రప్రదేశ్ ఏ విషయంలో దేశంలో నెంబర్ వన్ కావాలని కోరుకుంటున్నారని ఉపాసన అడగ్గా.. 'సంతోషంలో' అని లోకేష్ సమాధానమిచ్చారు. ప్రజలు తమకు నచ్చిన విధంగా జీవించగలుగుతున్నారా? వారికి అవసరమైన అవకాశాలు అందుతు న్నాయా? ప్రభుత్వం వారి అవసరాలకు స్పందిస్తోందా? అనే అంశాల ఆధారంగా ప్రజల సంతోషాన్ని అంచనా వేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ సేవలపై ప్రజలు ఎంత సంతృప్తిగా ఉన్నారో తెలుసుకునేందుకు ఫోన్ చేసి అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. తన గురించి ఫోన్ వస్తే మాత్రం మంచి మార్కులు వేయాలని సరదాగా కోరారు.

ఉపాసనకు లోకేష్ ప్రశ్నలు... యువతకు ఉపాసన కీలక సూచనలు

ఈ ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ కూడా ఉపాసనను పలు ప్రశ్నలు అడిగారు. సినిమాలా? హెల్త్‌కేరా? అన్న ప్రశ్నకు ఉపాసన హెల్త్‌కేర్ అని సమాధానమిచ్చారు. రామ్‌చరణ్ సినిమాల్లో తనకు 'నాయక్' అంటే ప్రత్యేక ఇష్టమని, వివాహం తర్వాత తొలిసారి సందర్శించిన చరణ్ సినిమా సెట్ అదే కావడంతో ఆ సినిమా ఎప్పటికీ గుర్తుండి పోతుందని చెప్పారు. యువతకు, ముఖ్యంగా మహిళలకు మీరిచ్చే సలహా ఏమిటని లోకేష్ అడగ్గా.. యువతకు గౌరవం, ఉద్యోగం, సొంత కాళ్లపై నిలబడే అవకాశం కావాలని ఉపాసన చెప్పారు. ముఖ్యంగా మహిళలకు సొంత ఆదాయం ఉంటే భద్రతతో పాటు తమ నిర్ణయాలు తామే తీసుకునే స్వేచ్ఛ లభి స్తుందని వివరించారు. తాను, లోకేష్ కలిసి కొంతమందికైనా ఉద్యోగాలు కల్పించగలిగితే అదే పెద్ద విజయమని పేర్కొన్నారు. కుటుంబ వ్యాపారంలోకి తిరిగి రావాలన్న ఆలోచన ఎలా వచ్చిందని లోకేష్ అడిగిన ప్రశ్నకు.. తన తాతగారి మాటలే అందుకు కారణమని ఉపాసన చెప్పారు. పుట్టిన కుటుంబం, వివాహం ద్వారా వచ్చిన కుటుంబం కారణంగా తనకు లభించిన అవకాశాలను ఉపయోగిం చుకుని ఇతరులకు ఉపయోగపడే పనులు చేయాలని తాతగారు చెప్పారని, ఆ మాట తనపై ఎంతో ప్రభావం చూపిందని వివరించారు. హెల్త్‌కేర్ రంగంలో తనకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక ఆసక్తి ఉందని తెలిపారు. కళాశాల విద్య పూర్తయ్యాక యువతులు తమ శరీరం, ఆరోగ్యం గురించి అవగాహన పెంచుకోవాలని, ఫెర్టిలిటీ చెక్‌అప్‌ల గురించి కూడా తెలుసుకోవాలని సూచించారు. దీనివల్ల కెరీర్, కుటుంబం వంటి అంశాలపై సరైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలవుతుందని చెప్పారు.

నమ్మకంతో తొలి అడుగు వేయాలి

కార్యక్రమం ముగింపులో యువతకు సందేశం ఇవ్వాలని ఉపాసన కోరగా.. ఏదైనా సాధించాలన్న తపన యువతలో అంతర్గతంగా రావాలని లోకేష్ చెప్పారు. తల్లిదండ్రులు లేదా ప్రభుత్వం ఆ తపనను వారిలో కల్పించలేరని స్పష్టం చేశారు. తాను కార్నెగీ మెలన్‌లో చదివానని, ప్రపంచ బ్యాంకులో పనిచేశానని, అయినప్పటికీ స్టాన్‌ఫోర్డ్‌లో ప్రవేశం వస్తుందని ఊహించలేదని గుర్తుచేసుకున్నారు. దరఖాస్తు చేసి ప్రయత్నించడంతోనే ఆ అవకాశం వచ్చిందని చెప్పారు. యువత తమపై తాము నమ్మకం పెట్టుకుని, కోరుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ధైర్యంగా తొలి అడుగు వేయాలని పిలుపునిచ్చారు.

31st CII PARTNERSHIP SUMMIT 2026 | VISAKHAPATNAM Growth • Partnership • Prosperity | చైతన్యరథం

మంత్రి లోకేష్ సమక్షంలో

తొలిరోజు పెట్టుబడుల ప్రవాహం

రూ.1,57,607 కోట్ల విలువైన 35 అవగాహనా ఒప్పందాలు - 52,956 మందికి ఉద్యోగావకాశాలు









విశాఖపట్నం (చైతన్యరథం): సీఐఐ 31వ భాగస్వామ్య సద స్సు తొలిరోజు రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇన్వెస్టర్లు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. 30 ఎంఓయూలు, 5 జీవోల ద్వారా రూ.1,57,607 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకు న్నారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 52,956 ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

రెన్యు వబుల్ ఎనర్జీ, ఇన్‌ఫ్రా, ఏరో స్పేస్, హెల్త్ కేర్, టూరిజం రంగా ల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపా రు. మెగా ఇంజనీరింగ్ సంస్థ 3 ఎంఓయూల ద్వారా రూ. 39,400 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చు కుంది.

ఈ ఒప్పందాల ద్వారా 12,940 ఉద్యోగావకాశాలు రానున్నాయి. రష్మీ మెటలర్జికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 18,500 కోట్లు, క్లీన్ మ్యాక్స్ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.41 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి. యునైటెడ్ టెలికం లిమిటెడ్ రూ.9,053 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చు కుంది. మంత్రి లోకేష్ సమక్షంలో ఇన్వెస్టర్లు కుదుర్చుకున్న ఎంఓయూలు, జీవో ఎక్స్చేంజీల వివరాలు ఇలా ఉన్నాయి.

తొలిరోజు మంత్రి లోకేష్ సమక్షంలో ఒప్పందాల వివరాలు

1. రష్మీ మెటలర్జికల్ – రూ.18,500 కోట్ల పెట్టుబడి – 10,000 ఉద్యోగాలు
2. రెన్యూ ఫోటోవోల్టాయిక్స్ – రూ.8,500 కోట్ల పెట్టుబడి – 800 ఉద్యోగాలు
3. రెన్యూ ప్రైవేట్ లిమిటెడ్ – 42 కోట్ల పెట్టుబడి – 1,500 ఉద్యోగాలు
4. N.A.N మాగ్నెటెక్ – 3,000 కోట్ల పెట్టుబడి – 1,000 ఉద్యోగాలు
5. చీ-ూ.చీ సెలాక్స్ గ్రీన్‌మెట్ – 1,800 కోట్ల పెట్టుబడి – 1,000 ఉద్యోగాలు
6. వెల్సపన్ గ్రూప్ – 2,500 కోట్ల పెట్టుబడి – 3,500 ఉద్యోగాలు
7. ఎవర్‌వోల్ట్ సోలార్ టెక్నాలజీ – 2,350 కోట్ల పెట్టుబడి – 1,200 ఉద్యోగాలు
8. మేఘా ఇంజినీరింగ్/ఇన్‌ఫ్రా – 2,300 కోట్ల పెట్టుబడి – 1,500 ఉద్యోగాలు
9. MEIL–ఎక్విప్‌మెంట్ స్కిడ్స్ – 1,100 కోట్ల పెట్టుబడి – 2,500 ఉద్యోగాలు
10. మేఘా ఇంజినీరింగ్/ ఇన్‌ఫ్రా – 36,000 కోట్లు పెట్టుబడి – 8940 ఉద్యోగాలు
11. హీరో మోటర్ కార్ప్ – 1,457 కోట్ల పెట్టుబడి – 1,000 ఉద్యోగాలు
12. పిఫైజర్ హెల్త్ కేర్ – రూ.983 కోట్ల పెట్టుబడి – 150 ఉద్యోగాలు
13. బ్లూజెట్ హెల్త్ కేర్ – 500 కోట్ల పెట్టుబడి – 1,000 ఉద్యోగాలు
14. ట్రైఫోస్ పవర్ – రూ.500 కోట్ల పెట్టుబడి – 200 ఉద్యోగాలు
15. రఘు వంశీ ఎయిరోస్పేస్ గ్రూప్ – 300 కోట్ల పెట్టుబడి – 300 ఉద్యోగాలు
16. రఘు వంశీ ఎయిరోస్పేస్ గ్రూప్ – 250 కోట్ల పెట్టుబడి – 300 ఉద్యోగాలు
17. సిటోటో డిజిటల్ పర్సనాలిటీ – 250 కోట్ల పెట్టుబడి – 230 ఉద్యోగాలు
18. ప్రీమియర్ ఎనర్జీస్ – 100 కోట్ల పెట్టుబడి – 75 ఉద్యోగాలు
19. డెల్టాక్స్ – 42 కోట్ల పెట్టుబడి – 110 ఉద్యోగాలు
20. క్లీన్ మాక్స్ ఇన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ – 41,000 కోట్ల పెట్టుబడి – 600 ఉద్యోగాలు
21. రేస్ పవర్ – 9,660 కోట్ల పెట్టుబడి – 500 ఉద్యోగాలు
22. రేస్ ఫ్యూయల్స్ – 3,000 కోట్ల పెట్టుబడి – 80 ఉద్యోగాలు
23. యునైటెడ్ టెలికామ్స్ – 9,053 కోట్ల పెట్టుబడి – 1,200 ఉద్యోగాలు
24. MNL సొల్యూషన్స్ – 750 కోట్ల పెట్టుబడి – 500 ఉద్యోగాలు
25. క్లారస్ ఎనర్జీ – 100 కోట్ల పెట్టుబడి – 50 ఉద్యోగాలు
26. ఫ్యాబ్రిక్ – 4,300 కోట్ల పెట్టుబడి – 10,000 ఉద్యోగాలు
27. SLN కాఫీ – 2,500 కోట్ల పెట్టుబడి – 1,400 ఉద్యోగాలు
28. మానే గ్లోబల్ – 120 కోట్ల పెట్టుబడి – 250 ఉద్యోగాలు
29. డీఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ – 140 కోట్ల పెట్టుబడి – 140 ఉద్యోగాలు
30. ది పార్క్ హోటల్ – 115 కోట్లు పెట్టుబడి – 150 ఉద్యోగాలు

జీఓ ఎక్స్చేంజ్ ద్వారా ఒప్పందాలు

31. ఎం.వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ – 3,078 కోట్ల పెట్టుబడి – 1,300 ఉద్యోగాలు
32. జాక్సన్ గ్రీన్ రెన్యూవబుల్స్ – 1,533 కోట్ల పెట్టుబడి – 250 ఉద్యోగాలు
33. ఓషిఆర్ గ్రీన్ ఫూయల్స్ – 616 కోట్ల పెట్టుబడి – 130 ఉద్యోగాలు
34. రెసల్వెన్ టూ ఎనర్జీ – 980 కోట్ల పెట్టుబడి – 250 ఉద్యోగాలు
35. గ్రాండ్ తిరుపతి హోటల్స్/రిసార్ట్స్ – 188 కోట్ల పెట్టుబడి – 851 ఉద్యోగాలు













రాష్ట్రంలో మరో రెండు భారీ రెన్యూ ప్రాజెక్టులు

- **మంత్రి లోకేష్‌తో భేటీలో సంస్థ చైర్మన్ సుముఖం**
- **రూ.29,500 కోట్ల పెట్టుబడులకు అంగీకారం**
- **కంపెనీ ప్రతినిధులు, ప్రభుత్వం మధ్య ఒప్పందం**



విశాఖపట్నం(చైతన్యరథం): రెన్యూ చైర్మన్, సీఈవో సుమంత్ సిన్హాతో మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రెన్యూ సంస్థ రాష్ట్రంలో పలు చోట్ల రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడంపై అభినందనలు తెలిపారు. మంత్రి లోకేష్‌తో చర్చల అనంతరం మరో రెండు భారీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేందు కు సుమంత్ సిన్హా సుముఖత వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మధ్య ఒప్పందం జరిగింది. రాష్ట్రంలో కొత్తగా 2 గిగావాట్ల పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులో రూ.12,500 కోట్లు, గ్రీన్ అమ్మోనియా/ఈ-ఫ్యూయల్ ప్రాజెక్టులో రూ.17,000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ మరో రూ.11 వేల కోట్ల విలువైన పాలి సిలికాన్, మెటలర్జికల్ గ్రేడ్ సిలికాన్ ప్రాజెక్టు సైతం ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేసేందుకు సూత్రప్రాయ అంగీకారం తెలిపినం దుకు అభినందనలు తెలియజేస్తూ ప్రాజెక్టులను వేగవంతం చేయా లని విజ్ఞప్తి చేశారు. ఆయా ప్రాజెక్టుల గ్రౌండింగ్‌కు అవసరమైన పూర్తి సహాయ, సహకారాలను ఏపీ ప్రభుత్వం అందిస్తుందని తెలి పారు. యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (యూఎన్ఎస్‌డబ్ల్యూ) సహకారంతో తిరుపతి ఐఐటీలో ఏర్పాటు చేయబోయే సోలార్ సెల్ ప్రోటోటైపింగ్ కేంద్రం ఏర్పాటులో భాగస్వామ్యం వహించాలని లోకేష్ కోరారు.

2015 నుంచే ఏపీలో రెన్యూ ప్రాజెక్టులు

రెన్యూ సంస్థ చైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ తమ సంస్థ ఏపీలో 2015 నుంచే వివిధ ప్రాజెక్టులను నిర్వహిస్తోందని చెప్పా రు. 2015లో మొదటి 24 మెగావాట్ల విండ్ ప్రాజెక్ట్ కళ్యాణ దుర్గంలో ఏర్పాటు చేశామని వివరించారు. ప్రస్తుతం 10 ప్రాంతా ల్లో 717 మెగావాట్ల విండ్, 60 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంతకల్లులో రూ.22,000 కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక ప్రాజెక్ట్ నిర్మిస్తు న్నామని చెప్పారు. ఇందులో 1.8 జీడబ్ల్యూ సోలార్, 1 జీడబ్ల్యూ విండ్, 2 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీ స్టోరేజ్ అంతర్భాగాలుగా ఉన్నా యని తెలిపారు. అనకాపల్లి జిల్లా మాకవారిపాలెంలో రెన్యూ సంస్థ ఆధ్వర్యంలో రూ.85,200 కోట్ల విలువైన 1,000 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆగస్టులో ఎస్ఐపీబీ ఆమోదం లభించిం దని, రాంబిల్లిలో రూ.4,200 కోట్ల విలువైన 6.5 జీడబ్ల్యూ ఇంగా ట్-వేఫర్ ప్లాంట్‌కు ఆగస్టులో శంకుస్థాపన చేశామని వివరించా రు. మరో 2 జీడబ్ల్యూ పంప్డ్ స్టోరేజ్, 300 కేటీపీఏ గ్రీన్-అమ్మోని యా ప్లాంట్, 5 జీడబ్ల్యూ హైబ్రిడ్ ప్రాజెక్టులు ఉన్నాయని చెప్పారు.



పవన్‌కళ్యాణ్‌తో మంత్రి లోకేష్ భేటీ

విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖలో జరుగుతున్న సీఐఐ 31వ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు హాజరైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువస్తున్న ఇన్వెస్టర్ల వివరాలను ఆయనకు తెలియ జేశారు. పెట్టుబడుల రాకకు చొరవ చూపుతున్న మంత్రి లోకేష్ ను పవన్‌కళ్యాణ్ అభినందించారు. భవిష్యత్తులో ఇదే ఒరవడి కొన సాగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



తిరుపతిలో సెమీ కండక్టర్స్ పార్క్ అభివృద్ధి

లోకేష్‌తో భేటీలో సైయంట్ ప్రతినిధి సుముఖం



విశాఖపట్నం (చైతన్యరథం): సైయంట్ ప్రెసిడెంట్, హెడ్ ఆఫ్ కార్పోరేట్ ఫంక్షన్స్ ప్రతినిధి పీఎన్ఎస్వీ నరసింహంతో మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ తిరుపతిలో సెమి కండక్టర్ పార్క్ అభివృద్ధికి జాయింట్ డెవలప్‌మెంట్ మోడల్‌ను పరిశీలించాలని కోరారు. సుమారు 200 ఎకరాల్లో సెమికాన్ పార్కు అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపా రు. సైయంట్ ఫౌండేషన్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) మధ్య గత ఏడాది జూన్‌లో కుదిరిన ఎంవోయూ, తదనంతర పురోగతిపై చర్చించారు. సైయంట్ ప్రెసిడెంట్ నరసింహం మాట్లాడుతూ ప్రస్తుతం విశాఖపట్నం (రుషికొండ), కాకినాడలలో సైయంట్ లిమిటెడ్ ఐటీ, ఇంజ నీరింగ్ ఎస్ఈజెడ్ క్యాంపస్‌లు పనిచేస్తున్నాయని చెప్పారు. జూన్ 2025లో అమరావతిలో కుదిరిన ఒప్పందం మేరకు విశాఖపట్నంలో సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్‌ను నిర్మించాలని లక్ష్యం గా పెట్టుకున్నామని చెప్పారు. పైలట్ క్లస్టర్‌లో 43 ఉన్నత విద్యా సంస్థలు, 270కు పైగా పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. జాయింట్ డెవలప్‌మెంట్ మోడల్‌లో తిరుపతిలో సెమికాన్ పార్క్ అభివృద్ధికి నరసింహం సుముఖత వ్యక్తం చేశారు.

ఆర్చియన్ కెమికల్స్ రూ.3 వేల కోట్ల పెట్టుబడులు

మంత్రి లోకేష్‌తో భేటీలో సంస్థ ఎండీ అంగీకారం



విశాఖపట్నం(చైతన్యరథం): ఆర్చియన్ కెమికల్ ఇండస్ట్రీస్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ రామ్‌ప్రవీణ్ స్వామినాథన్‌తో మంత్రి నారా లోకేష్ విశాఖ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ప్రాంగణంలో భేటీ అయ్యారు. మంత్రి లోకేష్ చర్చల అనంతరం రాష్ట్రంలో రూ.3 వేల కోట్లతో జింక్-బ్రోమైడ్ బ్యాటరీ గిగా ఫ్యాక్టరీ (2 × 5 జీడబ్ల్యూహెచ్/సంవత్సరం) ఏర్పాటుకు స్వామినాథన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. దీనిద్వారా రాష్ట్రంలోని యువతకు 1,000 ఉద్యోగాలు లభించనున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చిన ఆర్చియన్ సంస్థకు మంత్రి లోకేష్ ధన్యవాదాలు చెప్పారు. ప్రాజెక్టు గ్రౌండింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.

31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం



ఇంధన రంగంలో స్వయం సమృద్ధి ముఖ్యం

- క్లీన్ ఎనర్జీలో సౌదీలాగా ఏపీని తీర్చిదిద్దుతాం
- పరిశ్రమలకు విధానపరమైన స్థిరత్వం అవసరం
- గత ప్రభుత్వంలో పాలసీల్లో అటువంటి స్థిరత్వం లేదు
- గ్రీన్ ఎనర్జీతో డేటా సెంటర్ల విద్యుత్ అవసరాలు తీరుస్తాం
- ఇప్పటివరకు ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించాం
- ఇంధన రంగంపై ప్రత్యేక ప్లీనరీలో మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం(చైతన్యరథం): ఇంధన రంగంలో స్వయం సమృ ద్ధి సాధించాల్సిన అవసరం ఉందని, క్లీన్ ఎనర్జీ రంగంలో సౌదీ అరేబియాలాగా ఏపీని తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా 'భారతదేశ ఇంధన భవిష్యత్‌కు ఊతమివ్వడం, పునరుత్పాదక ఇంధన వనరులు, గ్రీన్ హైడ్రోజన్' అంశంపై జరిగిన ప్రత్యేక ప్లీనరీ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మోడరేటర్‌గా ఈటీ సీనియర్ అసిస్టెంట్ ఎడిటర్ నిధి శర్మ వ్యవ హరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్లీన్ ఎనర్జీలో రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను సౌదీ అరేబియాలాగా తీర్చిదిద్దాలనేది నా ఆకాంక్ష. పవన విద్యుత్, సౌర విద్యుత్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజె క్టుల ద్వారా క్లీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే కాకుండా ఆ విద్యు త్‌ను గ్రీన్ మాలిక్యూల్స్ రూపంలోకి మార్చి ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేయడంతో పాటు దేశీయంగా మన ఇంధన అవసరా లను కూడా తీర్చగలగాలి. దేశం కూడా ఇదే విధానాన్ని అనుసరిం చాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

గ్రీన్ మాలిక్యూల్స్ కీలక పాత్ర

గౌరవ సీఎం చంద్రబాబు కూడా తన ప్రసంగంలో మన ఇంధ న అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడుతున్నామని స్పష్టం చేశారు. దీర్ఘకాలంలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితు లను దృష్టిలో ఉంచుకుని ఇంధన రంగంలో మనం స్వయం సమృద్ధి సాధించడం చాలా ముఖ్యం. ఈ లక్ష్య సాధనలో గ్రీన్ మాలిక్యూల్స్ కీలక పాత్ర పోషిస్తాయి. ఈ అంశంపై జరుగుతున్న చర్చ ఇంధన ఉత్పత్తి నుంచి వినియోగం వరకు అన్ని దశలను సమగ్రంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఎందు కంటే మనం ఇప్పటికే సౌర విద్యుత్, పవన విద్యుత్, ఇంధన నిల్వ వ్యవస్థలపై పనిచేస్తున్నాం. అదే సమయంలో గ్రీన్ మాలిక్యూల్స్ ఉత్పత్తి చేస్తున్న కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచం లోని వివిధ ప్రాంతాల్లో సాధించిన అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ ఈ మొత్తం ప్రక్రియను సమగ్రంగా పరిశీలించాలి. తద్వారా ఈ ప్రయాణంలో భారత్ వేగంగా ముందుకు వెళ్లేందుకు వీలవుతుందని తెలిపారు.

పెరిగే విద్యుత్ అవసరాలకు అనుగుణంగా..

గత ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ వినియోగం దాదాపు 30 శాతం పెరిగింది. వాస్తవానికి ఇప్పుడిప్పుడే కార్య రూపం దాలుస్తున్న అవగాహన ఒప్పందాలు, ప్రారంభం కానున్న వాణిజ్య ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకోకముందే ఈ పెరుగుదల నమోదైంది. ఇప్పటికే కొన్ని కంపెనీలు వాణిజ్య ఉత్పత్తిని ప్రారం భించగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. వీటికి తోడు డేటా సెంటర్లు కూడా రాష్ట్రంలో ఏర్పాటు కావడం మనం చూస్తున్నాం. దీంతో 2028 నాటికి మన విద్యుత్ అవసరాలు దాదాపు రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. సంప్రదాయ ఇంధన వనరుల ద్వారా కొంత మేర బేస్‌లోడ్ విద్యుత్ అవసరాలను తీర్చుకోవాల్సి ఉంటుం ది. అయితే ఒక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు సహజ వనరుల పరంగా మంచి అవకాశాలు ఉన్నాయి. మనకు పవన విద్యుత్ ఉత్పత్తికి అనువైన ప్రాంతాలు ఉన్నాయి. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు చేపట్టేం దుకు అనువైన ప్రదేశాలు ఉన్నాయి. ముఖ్యంగా రాయలసీమలో సౌర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన సూర్యరశ్మి సమృద్ధిగా లభిస్తుం ది. కాబట్టి సౌర విద్యుత్ విషయంలో మనకు పెద్దగా సమస్య లేదని చెప్పారు.

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాం

అయితే ఇక్కడ ప్రధాన సవాలు ప్రాజెక్టులను ఎంత వేగంగా పూర్తి చేయగలమన్నదే. ఎందుకంటే మరో రెండున్నర నుంచి మూడు సంవత్సరాల్లో మన విద్యుత్ అవసరాలు కనీసం రెట్టింపు కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబ డులు పెట్టిన సంస్థల ముందున్న సవాల్.. పోటీ ధరలకు నిరంత రాయంగా గ్రీన్ ఎనర్జీని ఎలా అందించగలమన్నదే. పగటిపూట సౌర విద్యుత్ ధరలు గణనీయంగా తగ్గి యూనిట్‌కు 50 పైసల స్థాయికి చేరుకున్నాయి. అయితే రాత్రి వేళల్లో ధరలు మళ్లీ యూని ట్‌కు రూ. 10కి చేరుతున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న ధరల పరిమితిని తొలగిస్తే యూనిట్ ధర రూ. 30కి కూడా చేరవచ్చు. కాబట్టి నిరంతరాయంగా అందుబాటులో ఉండే గ్రీన్ ఎనర్జీని పోటీ ధరలకు ఎలా అందించాలన్నదే మన ముందున్న ప్రధాన లక్ష్యం. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆసక్తితో ముందుకు సాగు తోంది. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై కూడా పనిచేసేందుకు ఒప్పం దం చేసుకున్నాం. అయితే ఈ ప్రాజెక్టులను చాలా వేగంగా నిర్మిం చాల్సిన అవసరం ఉంది. ఇతర జలవిద్యుత్ ప్రాజెక్టుల మాదిరిగా సంప్రదాయ పద్ధతుల్లో ఐదు నుంచి ఏడు సంవత్సరాల సమయం తీసుకునే విధానాన్ని ఇక్కడ అనుసరించలేం.

(తరువాయి 15లో..)







31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

వాల్‌మార్ట్, ఫ్లిప్‌కార్ట్‌లో

స్వయం ఏపీ, లేపాక్షి ఉత్పత్తులు

- అమ్మకాలకు వీలుగా సప్లై చైన్లలో చేర్చండి
- వాల్‌మార్ట్ ప్రతినిధికి లోకేష్ ప్రతిపాదనలు



విశాఖపట్నం(చైతన్యరథం): వాల్‌మార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ అండ్ బిజినెస్ డిప్లొమసీ) పాల్ డైక్‌తో మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో సమావేశమ య్యారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర ఆహారం, వస్త్ర వ్యాపారంలో బలమై న భాగస్వామ్యాలు, పెట్టుబడులను అన్వేషించడానికి ఏపీలో జరిగే ఎంఎస్ఎంఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ కొను గోలుదారులను ఏపీకి తీసుకురావాలని లోకేష్ కోరారు. గతంలో న్యూఢిల్లీలో జరిగిన వాల్‌మార్ట్ గ్రోత్ సమ్మిట్ భారతదేశానికి చెందిన సరఫరాదారులు, వ్యవస్థాపకులు తమ ఉత్పత్తులను వాల్‌మార్ట్ గ్లోబల్ కొనుగోలుదారులకు పరిచయం చేయడానికి సహాయపడిందని గుర్తుచేశారు.

స్వయం ఏపీ, లేపాక్షి బ్రాండ్ల కింద స్థానిక కళాకారులు, మహిళలు నడిపే ఎస్‌హెచ్‌జీలను వాల్‌మార్ట్, ఫ్లిప్‌కార్ట్ దేశీయ, ప్రపంచ సప్లై చైన్‌లలోకి ప్రత్యేకంగా చేర్చడానికి మార్గాన్ని సులభతరం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనికి వాల్‌మార్ట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పాల్ డైక్ స్పందిస్తూ ఏపీ రొయ్యల అతిపెద్ద కొనుగోలుదారులలో వాల్‌మార్ట్ ఒకటిగా ఉందని తెలిపారు. సంవత్సరానికి 6.5 కోట్ల పౌండ్లకు పైగా రొయ్యలను తమ సంస్థ కొనుగోలు చేస్తోందన్నారు. దీనితో పాటు రాష్ట్రం నుంచి ఫార్మా, వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు కొనుగో లు చేస్తున్నామని చెప్పారు. ఏపీలో ఫ్లిప్‌కార్ట్ ఇప్పటికే పెట్టిన పెట్టు బడుల వల్ల 28,000కు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ–ఉపాధి అవకాశాలు లభించాయని వివరించారు. సుమారు 12 లక్షల చదరపు అడుగుల మౌలిక సదుపాయాల స్థలం, 0.33 మిలియన్ చదరపు అడుగుల హోల్‌సేల్ స్థలంతో రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా లాజిస్టిక్స్ హబ్‌ల ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఏపీ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో ఎంవోయూ మేరకు ఏపీలో 3,200కు పైగా ఎంఎస్ఎంఈలకు శిక్షణ ఇచ్చామని, వాటిలో 900కు పైగా ఫ్లిప్‌కార్ట్, వాల్‌మార్ట్ మార్కెట్ ప్లేస్‌లో చేర్చామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని పాల్ డైక్ చెప్పారు.





ఇంధన రంగంలో స్వయం సమృద్ధి ముఖ్యం

(14వ పేజీ తరువాయి)

చాలా ఎక్కువ. ఈరోజు ప్రాజెక్టును నిర్మించకపోతే మరో మూడేళ్ల తర్వాత అదే ప్రాజెక్టు నిర్మాణానికి రెట్టింపు ఖర్చు చేయాల్సి రావచ్చు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం వేగవంతమైన అమ లుకు ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు.

పరిశ్రమలకు విధానపరమైన స్థిరత్వం అవసరం

2019 నుంచి 2024 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ విధానపర మైన స్థిరత్వం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంది. అయితే 2024 తర్వాత మేం తీసుకున్న ప్రధాన చర్య.. పరిశ్రమలకు విధా నపరమైన స్థిరత్వాన్ని కల్పించడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాం. పరిశ్రమలతో ఉన్న సమస్యలను పరిష్కరించి కొత్త ఆరంభానికి మార్గం సుగమం చేశాం. దీని ఫలితంగా గత ఏడాది కాలంలోనే రాష్ట్రంలో దాదాపు 4.8 గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని అదనంగా చేర్చగలిగాం. అదే 2019 నుంచి 2024 మధ్య ఐదేళ్లలో కేవలం 6 మెగావాట్ల సామర్థ్యం మాత్రమే అదనంగా చేరింది. సౌర విద్యుత్, పవన విద్యుత్, పంప్డ్ స్టోరేజ్ వంటి ప్రాజెక్టులన్నీ దీర్ఘకాలిక పెట్టుబడు లతో కూడుకున్నవి. కాబట్టి పరిశ్రమలకు విధానపరమైన స్థిర త్వం ఎంతో అవసరం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి కూడా చాలా కీలకమైన పాత్ర ఉందని పేర్కొన్నారు.

సముద్రంలోకి ఏటా 3 వేల టీఎంసీల గోదావరి నీరు

ప్రతి సంవత్సరం గోదావరి నది నుంచి దాదాపు 3,000 టీఎంసీల నీరు బంగాళాఖాతంలో కలుస్తోంది. 3,000 టీఎం సీల నీరు అంటే.. బ్రెజిల్ దేశం ఒక ఏడాదిలో వినియోగించే నీటి



పరిమాణానికి ఇది దాదాపు సమానం. ఏపీలో పోలవరం ప్రాజెక్టుతో ఈ నీటిని నిల్వ చేసి వ్యవసాయం, పారిశ్రామిక అవసరాలు, గృహావసరాల కోసం వినియోగంలోకి తీసుకువస్తు న్నాం. ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న ప్రాజెక్టులను పరిశీలిస్తే.. గూగు ల్ డేటా సెంటర్ వచ్చింది. ఇది ఎయిర్ కూల్డ్ డేటా సెంటర్. అంటే నీటిని ఉపయోగించి చల్లబరిచే విధానం కాకుండా గాలి ద్వారా శీతలీకరణ చేసే సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రాజెక్టుకు పునరుత్పాదక ఇంధనం ఆధా రంగా విద్యుత్ అందిస్తారు. మనం బొగ్గు ఆధారిత విద్యుత్ నుంచి స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు మార్పు గురించి మాట్లాడుతున్నాం. అయితే ఒక గిగావాట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే థర్మల్ విద్యుత్ కేంద్రం.. అదే పరిమాణంలో విద్యుత్ వినియోగించే డేటా సెంటర్‌తో పోలిస్తే దాదాపు పది రెట్లు ఎక్కువ నీటిని వినియోగిస్తుంది. కానీ ఈ అంశంపై ఎవరూ పెద్దగా చర్చించడం లేదు. అందుకే ఈ గణాంకాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు పర్యావరణ పరి రక్షణకు ప్రజాప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.

డేటా సెంటర్లపై అపోహలు వద్దు

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కానున్న డేటా సెంటర్ల విషయంలో కనీసం 80 శాతం విద్యుత్ అవసరాలను గ్రీన్ ఎనర్జీ ద్వారా తీర్చాలనే నిబంధన ఉంది. అంతేకాకుండా అవన్నీ ఎయిర్ కూల్డ్ విధానంలోనే పనిచేయనున్నాయి. కాబట్టి డేటా సెంటర్లపై యువతలో ఉన్న అపోహలు, ఆందోళనలను తొలగించాల్సిన అవసరం ఉంది. మరోవైపు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో యువత తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేస్తుండటం మంచి పరిణామం. అయితే వారు ఉపయోగిస్తున్న ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలు కూడా డేటా సెంటర్లపైనే ఆధా రపడి పనిచేస్తున్నాయన్న వాస్తవాన్ని గుర్తించాలి. నేటి భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో డేటా సెంటర్లు చాలా కీలకమైనవి. ముఖ్యంగా భారతదేశానికి సంబంధించిన డేటా, మన పౌరుల వ్యక్తిగత డేటా మన దేశ భూభాగంలోనే భద్రపరచటం ఎంతో ముఖ్యమని చెప్పారు.

పారిశ్రామికవేత్తల సమస్యలు పరిష్కరిస్తున్నాం

పారిశ్రామికవేత్తలను నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నాం. ఆ పరిష్కారం ఒక కంపెనీకి లేదా ఒక ప్రాజెక్టుకు మాత్రమే పరిమితం కాకుండా ఆ సమస్యకు పరిష్కారం చూపే విధానాన్ని ఒక వ్యవస్థగా రూపొందిస్తున్నాం. ఇదే మా ప్రభుత్వ విధానం. ఈ విధానం ద్వారా పునరుత్పాదక ఇంధన రంగంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించడంలో గణనీయమైన పురోగతి సాధించాం. రాబోయే ఆరు నెలల్లో అన్ని సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు.

20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా..


ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మేం హామీ ఇచ్చాం. ఇప్పటివరకు దాదాపు 5 లక్షల ఉద్యోగాలను కల్పించ గలిగాం. వ్యవసాయం నుంచి సిమెంట్ పరిశ్రమ వరకు, క్వాంటం కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల వరకు వివిధ రంగాల్లో ఉద్యోగాల కల్పన జరుగుతోంది. ఇప్పు డు మా లక్ష్యం రాష్ట్రంలో గుర్తించిన 25 పారిశ్రామిక క్లస్టర్లు వాటి పూర్తి సామర్థ్యంతో అభివృద్ధి చెందేలా చూడటం. ఇదే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టే అంశం. మన రాష్ట్రంలో విద్యుత్ ధర ఇతర సమానస్థాయి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువగా ఉండడంతో పెట్టుబడుల ఆకర్షణలో ముందున్నాం. భవిష్యత్తులో విద్యుత్ టారిఫ్‌లను మరింత తగ్గిస్తామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మినరల్స్ హెడ్ రాబర్డో బోకా, ఏసీఎంఈ జాయిం ట్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో నిఖిల్ ధింగ్రా, రిసాల్వెన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పరాగ్ శర్మ, సుజ్లాన్ కార్పొరేట్ అఫైర్స్ అండ్ రిటైల్ బిజినెస్ ప్రెసిడెంట్ దినేష్ జగ్దాలే, క్లీన్ మ్యాక్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కుల్దీప్ జైన్ పాల్గొన్నారు.

31st CII PARTNERSHIP SUMMIT 2026 ® VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

సీఐఐ సదస్సులో ఏపీ పెవిలియన్

- ఎంఎస్ఎంఈల ప్రదర్శనల ఏర్పాటు
- ఏపీ సాంస్కృతిక వైభవాన్ని చాటేలా స్టాళ్లు
- ప్రత్యేక ఆకర్షణగా రాజధాని అమరావతి టవర్
- వీక్షించిన కేంద్రమంత్రి, సీఎం చంద్రబాబు,
- డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్

విశాఖపట్నం(చైతన్యరథం): సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ప్లీనరీ హాల్‌లో ఏపీ పెవిలియన్, ఎంఎస్ఎంఈల ప్రదర్శ న ఏర్పాటు చేశారు. వాటిని కేంద్రమంత్రి పీయూష్ గోయల్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌తో పాటు మంత్రి నారా లోకేష్ వీక్షించారు. ఈ సందర్భంగా ఏపీ సాంస్కృతిక, కళా రంగ వైభవాన్ని చాటిచెప్పేలా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను మంత్రి లోకేష్ సందర్శించారు. అరకు కాఫీ రుచి చూశారు. రాజ ధాని అమరావతి టవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరుపతి, విశాఖపట్టణం, అమరావతి ఎకనామిక్ రీజియన్లలో చేస్తున్న అభి వృద్ధిని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ఈ కార్యక్ర మంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, రాజ్యసభ ఎంపీ భాష్యం ప్రవీణ్, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.





















31st CII PARTNERSHIP SUMMIT 2026 VISAKHAPATNAM Growth • Partnership • Prosperity
చైతన్యరథం

ఏపీలో రేర్ ఎర్త్ మినరల్స్‌కు ప్రత్యేక కారిడార్

- ఎకో సిస్టమ్ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం
- పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు, రాయితీలు
- ఇందుకోసం రాష్ట్రంలో ప్రత్యేక వ్యవస్థలు
- రష్యా పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేష్ ఆహ్వానం



విశాఖపట్నం(చైతన్యరథం): భారత్–రష్యా సంబంధాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో భాగంగా రష్యా–ఇండియా ఆర్థిక భాగస్వామ్యంపై (రష్యా ఇండియా ఎకనమిక్ పార్టనర్‌షిప్: వైజాగ్ టు కజాన్: రీజినల్ పార్టనర్‌షిప్స్ టు గ్లోబల్ ఆపర్చునిటీస్) నిర్వహించిన ప్రత్యేక సదస్సులో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. భారత్‌లో రష్యా రాయబారి డెనిస్, ఆయనతో పాటు విశాఖపట్నం వచ్చిన ప్రతినిధి బృందానికి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాం. రష్యాతో నా పరిచయం, అనుబంధం, ప్రయాణం ఇటీవలే ప్రారంభమ య్యాయి. ఒక దేశాన్ని సందర్శించేటప్పుడు ఆ దేశం గురించి కొన్ని అభిప్రాయాలు, అంచనాలు ఉంటాయి. అయితే సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో పాల్గొనాల్సిందిగా మీరు నన్ను ఆహ్వానించడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఆ పర్యటన నాకు రష్యాను సందర్శించే అవకాశాన్ని మాత్రమే కాకుం డా ఆ దేశంతో లోతైన, అర్థవంతమైన సంబంధాన్ని ఏర్పరచుకునే గొప్ప అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ గత కొన్నేళ్లుగా నిర్మించిన బలమైన ద్వైపాక్షిక సంబంధాలకు కొనసాగింపుగా ఈ అనుబంధం మరింత బలోపేతమవుతోంది. రష్యాలోని వివిధ రంగాలకు చెందిన అనేక కంపెనీల ప్రతినిధులను కలుసుకునే అవకాశం కూడా లభించింది. అంతేకాకుండా కుటుంబంతో కలిసి రష్యా పర్యటించే అదృష్టం కూడా కలిగింది. ఆ పర్యటన ద్వారా తరతరాలుగా రష్యా నిర్మించుకున్న విలువలు, సంస్కృతి, సంప్రదా యాల గొప్పతనాన్ని మరింతగా అర్థం చేసుకోగలిగామని పేర్కొన్నారు.

పరస్పర సహకారంతో ప్రగతి

భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో రష్యా ఎప్పుడూ గొప్ప భాగ స్వామిగా నిలిచింది. ప్రపంచం మనకు దూరమైన సందర్భాల్లో కూడా రష్యా మనకు అండగా నిలిచింది. ఒక యువ భారతీయుడి గా, భారత్–రష్యా సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకూడదని విశ్వసిస్తున్నా. మన సహకారాన్ని మరింత అర్థవంతంగా విస్తరించుకోవాలి. పరిశోధన రంగంలో పరస్పర జ్ఞానాన్ని, అనుభవాలను పంచుకోవడం, శతాబ్దాలుగా రష్యా సంపాదించుకున్న నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దేశానికి తీసుకువచ్చి ఇక్కడి వనరులు, అవకాశాలతో అనుసంధానం చేసి పరస్పరం విలువను ఎలా సృష్టించుకోవాలి అనే అంశాలపై మనం దృష్టి పెట్టాలని ఆకాంక్షించారు.

వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ

దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. సీఎం చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధిస్తోంది. ఆయన వయసు 76 సంవత్సరాలు కావచ్చు. కానీ ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. వివిధ తరాల కు చెందిన ప్రజలతో, ప్రపంచంలోని వివిధ దేశాలతో లోతైన, అర్థవంతమైన భాగస్వామ్యాలను నిర్మించాలనే అపారమైన శక్తి, ఉత్సాహం ఆయనలో ఉన్నాయి. ద్వైపాక్షిక సమావేశం సందర్భంగా మనం చర్చించుకున్నట్లుగా ఒక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తర తరాలుగా ప్రపంచంలోని వివిధ దేశాలతో బలమైన సంబంధా లను నిర్మించుకుంటూ వస్తోంది. భారత్–రష్యా దేశాలు కలిసి



తమ భాగస్వామ్యంలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇరు దేశాల నాయకులు మన భవిష్యత్ ప్రయాణానికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారని వ్యాఖ్యానించారు.

భారత్-రష్యా బంధం మరింత బలోపేతం కావాలి

ఈ రోజు మన గౌరవ కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఒక అద్భుతమైన పోలికను ప్రస్తావించారు. దీపావళి సందర్భంగా వెలిగించే దీపం వెలుగును, శక్తిని అందిస్తుంది. అదేవిధంగా భారత్, రష్యా దేశాలు కూడా పరస్పరం శక్తిని అందించుకుంటూ ఒకరి కొకరు తోడ్పడే భాగస్వామ్యాన్ని నిర్మించుకోవాలి. ఇప్పటికే నిర్మిం చిన బలమైన పునాదులపై ఆధారపడి భారత్–రష్యా సంబంధా లను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. రష్యాలో నా పర్యటన సందర్భంగా గుర్తించిన సహకార రంగాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు.

రేర్ ఎర్త్ మినరల్స్ కోసం లోతైన పరిశోధనలు

ఏపీలో రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ప్రత్యేక కారిడార్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ఇందులో లోతైన పరిశోధన, పరస్పర సహకార అవకా శాలను పరిశీలిస్తున్నాం. ఈ రంగానికి సంబంధించి ఎకో సిస్టమ్ అభివృద్ధి, అందుబాటులో ఉన్న అవకాశాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశాలపై కలిసి పనిచేయాలని భావిస్తున్నాం. ఏపీ మెరుగైన ఫలితాలు సాధించడానికి మరింత వేగంగా ముందుకు సాగడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ ఏపీ ప్రత్యేకతలు. పెట్టుబడులు, ప్రాజెక్టుల అమలులో వేగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. రెండోది స్టెబిలిటీ. మనం చేపట్టే ప్రతి కార్యక్రమం కాలపరీక్షకు, రాజకీయ మార్పులకు తట్టుకుని నిలబ డాలి.



పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక విధాన స్థిరత్వంపై నమ్మకం కల్పించాలి. రష్యా నుంచి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆసక్తి చూపుతున్న పారిశ్రామికవేత్తల కోసం మేం రెండు ప్రత్యేక వ్యవస్థలను రూపొంది స్తున్నాం. ఎస్క్రో మెకానిజం ద్వారా ప్రభు త్వం పెట్టుబడిదారులకు ప్రకటించిన ప్రోత్సాహకాలు, రాయితీలు తప్పనిసరిగా అందేలా హామీ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేస్తు న్నాం. ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ యాక్ట్ ద్వారా పెట్టుబడిదారుల ప్రయో జనాలను పరిరక్షించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తున్నామని వివరించారు. మూడోది పెట్టుబడిదారులతో ఒకసారి చేతులు కలి పిన తర్వాత అది ఇకపై మీ ప్రాజెక్టు మాత్రమే కాదు. అది మనం దరి ఉమ్మడి ప్రాజెక్టుగా మారుతుంది. ఆ ప్రాజెక్ట్ విజయానికి ప్రభుత్వం కూడా సమాన బాధ్యత తీసుకుంటుంది. ఈ మూడు అంశాల ఆధారంగా రష్యాతో కలిసి పనిచేయడానికి ఎంతో ఆస క్తిగా ఎదురుచూస్తున్నాం. భారత్–రష్యా భాగస్వామ్య ప్రయాణం లో ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ అద్భుతమైన ప్రయా ణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రినాక్ ఇండియా లిమిటెడ్ సీఈవో, సీఐఐ కోల్డ్ చైన్ టాస్క్‌ఫోర్స్ కో చైర్మన్ డాక్టర్ సోజీ అబ్రహాం, భారత్‌లో రష్యా రాయబారి డెనిస్ అలి పోవ్, భారతదేశంలోని రష్యన్ ఫెడరేషన్ వాణిజ్య కమిషనర్ ఆండ్రీ సోబోలెవ్, ట్రేడ్ రిప్రజెంటేషన్ ఆఫ్ రష్యా ఇన్ ఇండియా జ్లాటా ఆంటుషేవా, రిపబ్లిక్ ఆఫ్ తతారిస్తాన్ పెట్టుబడుల అభి వృద్ధి సంస్థ డిప్యూటీ హెడ్ లెనార్ జమాలియేవ్, స్బేర్ బ్యాంక్ ఇండియా కార్పొరేట్ అండ్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ డిపార్ట్ మెంట్ హెడ్ ఆర్టెమ్ బటాలోవ్, రోసాటమ్ సౌత్ ఏషియా బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ ఎకటెరినా అస్తాషినా, జూజ గిరెడ్‌మెట్ సంస్థ అధిపతి ఆండ్రీ గోలినీ, మోహన్ ముత్తా ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ ప్రఫుల్ ముత్తా పాల్గొన్నారు.



ఏపీ పారిశ్రామిక ప్రగతికి సీఐఐ సదస్సు నూతన దిశ!

- రాష్ట్ర పారిశ్రామిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికగా విశాఖ సదస్సు
- ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం
- పెట్టుబడులకు అనుకూల వాతావరణం.. పరిశ్రమలకు ప్రోత్సాహం
- సదస్సు ద్వారా రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం
- ముఖ్యమంత్రి నాయకత్వంలో పారిశ్రామికాభివృద్ధికి కొత్త అవకాశాలు: మంత్రి అచ్చెన్నాయుడు



విశాఖపట్నం (చైతన్య రథం): సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి నూతన దిశను చూపుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సు రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి వేదికగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ప్రముఖ పారిశ్రామిక పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణతో పాటు పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగం దెబ్బతిందని, పెట్టుబడిదారుల్లో ఏర్పడిన అపనమ్మకాన్ని తొలగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వేగవంతం చేయడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' నినాదంతో ప్రపంచ పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నామని, విశాఖపట్నం వంటి పారిశ్రామిక నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలను విస్తరించాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.

రాష్ట్రంలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతం, నౌకాశ్రయాలు, రవాణా సౌకర్యాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, ఆహార శుద్ధి యూనిట్లు, శీతల గిడ్డంగులు, వ్యవసాయ ఉత్పత్తుల విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను పెంచవచ్చని పేర్కొన్నారు.

నేటి సదస్సు సమయానికి రాష్ట్రానికి రూ.32.49 లక్షల కోట్ల మేర పెట్టుబడులను ఆకర్షించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశ, విదేశీ పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌పై ఆసక్తి చూపుతున్నాయని, పెట్టుబడుల ప్రతిపాదనలను వాస్తవ పరిశ్రమలుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా మరిన్ని పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ పారిశ్రామిక భాగస్వామ్యాలు రాష్ట్రానికి వచ్చే అవకాశముందని తెలిపారు. పరిశ్రమలు కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో విస్తరించి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకోవడమే కాకుండా వాటిని కార్యరూపంలోకి తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించడమే నిజమైన పారిశ్రామికాభివృద్ధి అని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలు, యువత నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పారిశ్రామికాభివృద్ధితో రాష్ట్ర ఆదాయం పెరగడంతో పాటు రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక పురోగతికి సీఐఐ భాగస్వామ్య సదస్సు ఉపయోగపడుతుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

'ఆంధ్రాప్రెన్యూర్స్' సృష్టికి చంద్రబాబే చోదకశక్తి



- ఐటీ మ్యాన్, సీఈఓ మ్యాన్, ఇప్పుడు వాటర్ మ్యాన్..
- ఆయన నాయకత్వంలో పారిశ్రామికవేత్తల ఆవిర్భావం
- సీఐఐ సదస్సులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసలు

విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో 'ఆంధ్రాప్రెన్యూర్స్' ఆవిర్భావానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే చోదకశక్తి అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కొనియాడారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, సమర్థవంతమైన పాలన అందించడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించడం ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ.. వివిధ రంగాలకు చంద్రబాబు అందించిన సేవలకు గుర్తింపుగా ఐటీ మ్యాన్, సీఈఓ మ్యాన్, ఇప్పుడు వాటర్ మ్యాన్ వంటి బిరుదులు లభించాయని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. 'ఆంధ్రాప్రెన్యూర్' అనే పదం ప్రజలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో అవకాశాలను సృష్టించేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి ప్రతిబింబమని రామ్మోహన్ నాయుడు వివరించారు.

సమర్థవంతమైన నాయకత్వం, ప్రగతిశీల విధాన రూపకల్పన, భవిష్యత్తుపై స్పష్టమైన దార్శనికత ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకురాగలవని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ పాలనను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రస్తావించారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడి ప్రతిపాదనల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రాజెక్టులకు అవసరమైన సహకారం అందించి, వాటిని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు చొరవ చూపుతున్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.

విజయరామరాజు మృతి
టీడీపీకి తీరని లోటు

అధికారిక లాంఛనాలతో శత్రుచర్ల అంత్యక్రియలు

వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

పార్వతీపురం/కోటబొమ్మాళి (చైతన్య రథం): టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు మృతి పట్ల వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి, రాష్ట్ర రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తనదైన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న శత్రుచర్ల విజయరామరాజు ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా పేరు పొందారని మంత్రి కొనియాడారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.



విజయరామరాజు మృతిపట్ల రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించడం ఆయన ప్రజా జీవితానికి, రాష్ట్రానికి అందించిన సేవలకు తగిన గౌరవమని పేర్కొన్నారు. విజయరామరాజు కుటుంబ సభ్యులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ విషాద సమయంలో మనోధైర్యాన్ని భగవంతుడు వారి కుటుంబీకులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. శత్రుచర్ల విజయరామరాజు ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి అచ్చెన్న ప్రార్థించారు.

'మురసు' ప్రభావిత జిల్లాల్లో
నేడు కేంద్ర బృందం పర్యటన

రెండు రోజుల పర్యటన

తుపాను నష్టాలను పరిశీలించనున్న బృందాలు

అమరావతి (చైతన్య రథం): మురసు తుపాను ప్రభావిత జిల్లాల్లో క్షేత్రస్థాయిలో నష్టాల అంచనాకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ చిత్తరంజన్ దాస్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం (ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం) నేడు, రేపు ప్రభావిత జిల్లాల్లో పర్యటించనుందని రాష్ట్ర విపత్తల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. అర్నబ్ తుపాను నష్టాలను అంచనా వేయడానికి నియమించిన కేంద్ర బృందాన్నే మురసు తుపాను నష్టాల అంచనాకు కేంద్రం నియమించిందని తెలిపారు. శుక్రవారం ఒక బృందం బాపట్ల జిల్లాలో, రెండో బృందం ఏలూరు జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. అలాగే శనివారం ఒక బృందం పల్నాడు జిల్లాలో, మరో బృందం తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించి నష్టాల్ని స్వయంగా పరిశీలించడంతో పాటు తుపాను బాధితులతో మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ముఖ్యమంత్రితో సమావేశమయ్యే అవకాశం ఉందన్నారు. తుపాను నష్టాల అంచనాకు కేంద్ర బృందం నియమించిన సభ్యులలో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ ఏడీసీ ప్రశాంత్ ఆర్మోరికర్, కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కొల్లు రేఖారాణి, ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్యయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ హిమాలయ గార్గ్, రోడ్లు, రవాణా, రహదార్ల మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శశాంక్ శేఖర్ రాయ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రెటరీ అలోక్ జవహర్, విద్యుత్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రణయ్ గార్గ్, ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్వీఎస్పీ శర్మ ఉన్నారు.

జూన్ 2024 నుంచి ఇప్పటివరకు
714 ప్రాజెక్టులు.. రూ.22.61 లక్షల కోట్ల పెట్టుబడులు

- 526 ప్రాజెక్టులకు భూమి, ప్రోత్సాహకాల ఆమోదం
- రూ.7.30 లక్షల కోట్ల విలువైన 303 ప్రాజెక్టుల పనులు ప్రారంభం
- పెట్టుబడులకు భద్రత కల్పించేందుకు ప్రత్యేక చట్టం తెస్తున్నాం
- పారిశ్రామిక అభివృద్ధితోపాటు సాగు, సాగునీటికి ప్రాధాన్యం
- విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో మంత్రి పార్థసారథి



విశాఖపట్నం (చైతన్య రథం): జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 714 ప్రాజెక్టులకు రూ.22.61 లక్షల కోట్లతో ఒప్పందాలు కుదిరాయని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గురువారం విశాఖపట్నంలో ప్రారంభమైన భారత పరిశ్రమల సమాఖ్య –భాగస్వామ్య సదస్సు (సీఐఐ –పీఎస్)లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం సీఐఐ –పీఎస్ మీడియా కేంద్రంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు. 526 ప్రాజెక్టులకు (74శాతం) రూ.17.10 లక్షల కోట్ల విలువగల భూమి, ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. రూ.7.30 లక్షల కోట్ల విలువగల 303 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ –పీఎస్ చక్కగా విజయవంతమైందన్నారు. అనేక దేశాల నుంచి అనేక మంది పారిశ్రామిక రంగ ప్రముఖులు, పాలసీ మేకర్స్, ఇన్వెస్టర్స్, స్టార్టప్ ఎంటర్‌ప్రెన్యూర్స్ వీళ్లందరూ కూడా ఇక్కడ సమావేశమయ్యారని తెలిపారు. సదస్సు ముఖ్య ఉద్దేశం మేధావులు, పాలసీ మేకర్స్, ఇండస్ట్రియలిస్ట్స్, ఇన్వెస్టర్స్ అందరికీ కలిపి అనుసంధానం చేస్తూ, ఒకళ్ల అవకాశాన్ని ఒకళ్లు, ఒకరి అవసరాన్ని ఇంకొకళ్లు చర్చించుకుని, వారి అవసరాలు తీర్చుకుని పారిశ్రామిక వ్యాపార అవసరాలు తీర్చుకోవడానికి ఒక గొప్ప వేదిక అని పేర్కొన్నారు. భారతదేశంలో ఏ ఎంటర్‌ప్రెన్యూర్ అయినా, ఏ పెట్టుబడిదారుడైనా సరే, మొట్టమొదటిగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టాలని ఆలోచన చేస్తున్నారని చెప్పారు. దీనికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప దార్శనికత అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక గొప్ప విధానాలు, పెట్టుబడిదారులందరికీ కూడా పెట్టుబడి ఇక్కడ సేఫ్‌గా ఉంటుందని, మీకు అనుకూలమైన వాతావరణం ఉంటుందని, ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొంటూ ఒక గొప్ప సందేశంతో దాదాపు 30కి పైగా విధానాలను –డేటా సెంటర్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, టూరిజం తదితర విధానాలు తీసుకొచ్చి ప్రతి పెట్టుబడిదారుడు కూడా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెడతారని భావిస్తున్నట్టు చెప్పారు. భారతదేశంలో ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌ను త్వరితగతిన చేయడానికి ఎస్క్రో అకౌంట్ ఓపెన్ చేయాలని ఆలోచన చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పెట్టుబడిదారుడి పెట్టుబడికి ఎటువంటి ఆటంకం కలగకూడదు, ఎటువంటి నష్టం కలగకూడదు, వారి వారి పెట్టుబడులకు సేఫ్టీ ఉండాలి, సేఫ్టీ నెట్ ఉండాలి అనే ఉద్దేశంతో ఒక యాక్ట్‌ను తీసుకొచ్చి, కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా దాన్ని ఆమోదింప చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయడం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇప్పటికే దాదాపు 13, 14 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని తెలిపారు. ఇంకొక 15, 16 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఎంఓయూ రూపంలో తెచ్చుటకు ముందుకు వెళ్లడం జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ సదస్సు మూలంగా వివిధ పారిశ్రామికవేత్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలు పరంగా, వారి అవసరాలు, రాష్ట్ర అవసరాలను పరిగణనలోకి తీసుకుని, కొత్త విధానాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్, ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇవ్వాలనే ఆలోచన ఇప్పటిదాకా చేయలేదన్నారు. అందరు పారిశ్రామికవేత్తలను ఎంకరేజ్ చేసి, వారికి కావాల్సిన అవసరాలు, రాష్ట్ర అవసరాలు, రాష్ట్ర లక్ష్యాల్ని దృష్టిలో పెట్టుకుని అందరినీ ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎప్పుడూ ఆహ్వానం పలుకుతుందన్నారు. యువతలో నైపుణ్యం పెంచుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, కేవలం చదువు చెప్పించడమే కాదు, చదువు చెప్పించిన వాళ్లకి నైపుణ్యాలు నేర్పించడం, నైపుణ్యాలు నేర్పించిన తర్వాత వారికి ఉపాధి అవకాశాలు, మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. కేవలం ఏదో కాలేజీలో చదవడమే కాకుండా, ఇండస్ట్రీస్ రిక్వైర్‌మెంట్ ప్రకారం కరికులం తయారు చేయడం, కాలేజీ నుంచి పాస్ అవుట్ అయిన స్టూడెంట్స్‌కి ఇండస్ట్రీ రిక్వైర్‌మెంట్స్ ప్రకారం స్కిల్స్ నేర్పించడం ప్రభుత్వం ప్రాధాన్య రంగాల్లో ఒకటని అన్నారు.

రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, అమరావతి క్వాంటం వ్యాలీ తదితర ప్రాజెక్టులతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ప్రభుత్వం కేవలం పెట్టుబడులు, పరిశ్రమలే కాకుండా, ఇరిగేషన్, అగ్రికల్చర్‌కు కూడా అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. వెలిగొండ వంటి ప్రాజెక్టులు పూర్తి చేశామని, ఇంకొక ఏడు, ఎనిమిది నెలల కాలంలో దేశంలోనే అతి పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు పోలవరంను జాతికి అంకితం చేస్తున్నామని చెప్పారు. దాంతో పాటు గతంలో నిర్లక్ష్యానికి గురైన దాదాపు 31 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌ని ఒక డేట్ పెట్టుకుని, టార్గెట్ పెట్టుకుని వాటికి వేల కోట్ల పెట్టుబడులు పెట్టి పూర్తి చేసి, రాష్ట్రంలోని రైతాంగానికి భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం కాకుండా, వారు పండించిన పంటను సేకరిస్తే వెంటనే డబ్బులు చెల్లించే రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో మరి వరి పండిస్తే, ధాన్యం అమ్మిన 24 గంటల్లో డబ్బులు చెల్లించిన ప్రభుత్వం ఈ దేశంలో కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నారు.

రాష్ట్రంలో ప్రజలందరూ మంచి స్థితిలో జీవనం సాగించాలని, మంచి వసతులు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రతి సంవత్సరం 10 నుంచి 12 వేల కోట్ల రూపాయలు జీ రాంజీ పథకం ద్వారా లేదా ఇతర పథకాల ద్వారా కొన్ని వేల కోట్ల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం సహకారంతో చేసే అనేక కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మంచి మౌలిక వసతులు, డ్రైనేజెస్, రోడ్లు ఏర్పాటు చేసే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. 50 వేల కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ ప్రాంతాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి టెండర్లు ఖరారు చేయడం జరిగిందని వివరించారు. ఎవరైతే వ్యాపార రంగంలో కాలు పెట్టాలనుకుంటున్నారో, ఇప్పటికే పేరెన్నిక కలిగిన సంస్థలన్నిటిని రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఎటువంటి సేవలైనా అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

మైనింగ్ రంగంలో ఏపీ-ఆస్ట్రేలియా భాగస్వామ్యానికి కార్యాచరణ

- క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో ద్వైపాక్షిక సహకారానికి ఆసక్తి
- అత్యాధునిక మైనింగ్ సాంకేతికత, నైపుణ్యాల బదిలీకి ఆస్ట్రేలియా సంసిద్ధత
- బీచ్ శాండ్ ఖనిజాల ప్రాసెసింగ్, విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి
- త్వరలో ఆస్ట్రేలియాలో పర్యటిస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ – ఆస్ట్రేలియా మధ్య మైనింగ్ వ్యాపారాన్ని విస్తరించేలా ప్రత్యేక కార్యాచరణకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ మైదానంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సలాయి జకి, పాలసీ రీసెర్చ్ అనలిస్టులు అభిజిత్ నాయర్, జానకీ శ్రీరామ్ సమావేశమయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – ఆస్ట్రేలియా మధ్య క్రిటికల్ మినరల్స్ రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియాలో క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, బీచ్ సాండ్ మినరల్ ప్రాసెసింగ్ రంగాల్లోని అత్యాధునిక సాంకేతికతను మరియు నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆస్ట్రేలియా క్యాన్సులేట్ ప్రతినిధులు మంత్రుల బృందాన్ని ఆహ్వానించారు.

ఖనిజనీషణ, ప్రాసెసింగ్, సెపరేషన్, శుద్ధి చేయడం మరియు పర్యావరణ అనుకూల మైనింగ్‌లో ఆస్ట్రేలియా ప్రపంచస్థాయి అగ్రగామిగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మరియు నెల్లూరు తీర ప్రాంతాలలో బీచ్–శాండ్, మోనజైట్ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి.

భారతదేశపు "రేర్ ఎర్త్ కారిడార్"లో ఆంధ్రప్రదేశ్ కీలక రాష్ట్రంగా అవతరించే అపారమైన వనరులున్నాయి. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో వేలం వేయనున్న మినరల్ బ్లాక్‌లను విశ్లేషించడానికి మరియు పరీక్షించడానికి ఆస్ట్రేలియా సాంకేతిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. మైనింగ్ నుంచి రేర్ ఎర్త్ మాగ్నెట్ మరియు కాంపోనెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ వరకు విలువ ఆధారిత సహకారానికి ఆస్ట్రేలియా సిద్ధంగా ఉందని ఆస్ట్రేలియా క్యాన్సులేట్ ప్రతినిధులు తెలిపారు. త్వరలోనే ఆస్ట్రేలియాలో పర్యటించి వ్యాపార అభివృద్ధికి ఇరు ప్రభుత్వాల మధ్య సమన్వయానికి కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

మీ కలతోపాటు..
ఏపీ కలను నిజం చేద్దాం

- రాష్ట్ర ప్రగతి ప్రయాణంలో భాగస్వాములు కండి
- పెట్టుబడులకు రాష్ట్రం సొంతిల్లులా పనిచేస్తుంది
- గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లోనూ పెట్టుబడులు పెట్టండి
- చిన్నస్థాయి పారిశ్రామికవేత్తలను కలుపుకొని వెళ్లండి
- శాంతిభద్రతల పరిరక్షణ, వేగంగా అనుమతులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం
- క్షేత్రస్థాయిలో పెట్టుబడుల ప్రతిఫలాలు కనిపించాలి
- సీఐఐ భాగస్వామ్య సదస్సులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు

విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ అవకాశాల గని అని, పెట్టుబడిదారులు ఉన్నతమైన ఆలోచనలు, స్పష్టమైన విజన్‌తో రాష్ట్రానికి వస్తే వారు అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పెట్టుబడిదారులు భవిష్యత్తుపై భరోసాతో ధైర్యంగా పెట్టుబడులు పెట్టాలని, రాష్ట్రం వారికి సొంతిల్లులా పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. తక్కువ సమయంలోనే రాష్ట్ర కలతోపాటు తమ కలను కూడా నిజం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు పూర్తిస్థాయి భద్రత, భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో రెండ్రోజులపాటు జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగించారు. సదస్సుకు 58 దేశాల నుంచి 3,800 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర మానవ వనరుల మంత్రి నారా లోకేశ్, పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా భేటీ అయి, సీఐఐ సదస్సు ద్వారా రాష్ట్రానికి రాబోతున్న పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనంతరం సదస్సుకు హాజరైన పవన్ కల్యాణ్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రితో కలిసి అరకు కాఫీని ఆస్వాదించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ 1,053 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతాన్ని కలిగి ఉందని, ఆగ్నేయాసియా దేశాల సమూహానికి (ఆసియాన్) ముఖద్వారంగా రాష్ట్రం పనిచేస్తోందని తెలిపారు. ఇక్కడ మానవ వనరులు, వినూత్న ఆలోచనలు, ప్రతిభ కలిగిన యువతకు కొదవలేదన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్రానికి వస్తే వారికి పూర్తిస్థాయిలో సహకరించేందుకు, వేగంగా అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.



పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే ముందున్నాం

1995లో సీఐఐ సదస్సులు ప్రారంభమైనప్పటి నుంచి ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు కలిసి ముందుకు సాగుతున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2024లో జరిగిన సీఐఐ సదస్సులో 714 సంస్థలతో రూ.22.6 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టేలా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. వీటి ద్వారా 19.3 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇటీవల కాకినాడలో జరిగిన సీఐఐ ప్రాంతీయ సదస్సులో 15 అవగాహన ఒప్పందాల (ఎంఓయూల) ద్వారా రూ.4,256 కోట్ల పెట్టుబడులు, 14 వేల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న 31వ సీఐఐ సదస్సులోనూ 150 ఎంఓయూల ద్వారా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ఇది రాష్ట్రానికి ప్రగతి బాట వేయడంతోపాటు భవిష్యత్ తరాలకు మంచి అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు. దేశంలో పెట్టుబడుల సాధనలో రాష్ట్రం ముందుండటానికి స్థిరమైన ప్రభుత్వం, భవిష్యత్తుపై ఆశలు, స్పష్టమైన ఆలోచనలే ప్రధాన కారణమన్నారు. పెట్టుబడిదారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం తగిన విధంగా ముందుకు సాగుతుందని హామీ ఇచ్చారు.

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోనూ పెట్టుబడులు పెట్టండి

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలు క్షేత్రస్థాయిలో వెంటనే తమ కార్యకలాపాలు ప్రారంభించేలా చొరవ తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్ర గతిని మార్చేలా పారిశ్రామికవేత్తల ఆలోచనలు, భవిష్యత్తుకు బలమైన పునాదులు ఉండాలని ఆకాంక్షించారు. కేవలం భారీ పెట్టుబడులకే పరిమితం కాకుండా చిన్నస్థాయి ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులను కూడా అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మానవ వనరులను నమ్మి పెట్టుబడులు పెట్టండి

పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలోని మానవ వనరులపై నమ్మకంతో పెట్టుబడులు పెట్టాలని పవన్ కల్యాణ్ కోరారు. కేవలం ఉత్పత్తి సామర్థ్యాన్ని మాత్రమే కాకుండా వినూత్న ఆలోచనలను కూడా నమ్మి పెట్టుబడులు పెట్టాలని సూచించారు. పారిశ్రామికవేత్తలు బాధ్యత తీసుకుని పర్యావరణానికి, ప్రకృతికి నష్టం కలగకుండా తమ కార్యకలాపాలను కొనసాగిస్తామని ప్రతినబూనాలని అన్నారు. పెట్టుబడుల ద్వారా వచ్చే ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించాలని స్పష్టం చేశారు. సదస్సులో కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ భరత్, సీఐఐ అధ్యక్షుడు ముకుందన్, సీఐఐ ప్రెసిడెంట్ డిజిగ్నేట్ సుచిత్రా ఎల్లా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రలో 'రేర్ ఎర్త్ హబ్'

- సీఐఐ భాగస్వామ్య సదస్సులో చర్చ
- మంత్రులు కొల్లు రవీంద్ర, టీజీ భరత్‌తో రష్యా బృందం భేటీ
- క్రిటికల్ మినరల్స్ వెలికితీత, ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సిద్ధమని ప్రకటన

విశాఖపట్నం (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో సమృద్ధిగా ఉన్న బీచ్ సాండ్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ వనరులను వినియోగించుకుని పెట్టుబడులు పెట్టేందుకు రష్యాకు చెందిన 'గిరెడ్మెట్' సంస్థ ప్రతినిధులు ఆసక్తి చూపించారు. ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ మినరల్స్ డీప్ ప్రాసెసింగ్, రిఫైనింగ్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ మైదానంలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో మంత్రులు కొల్లు రవీంద్ర, టీజీ భరత్‌తో ఏపీ ప్రభుత్వ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఆధ్వర్యంలో రష్యా బృందం సమావేశమైంది. ఇటీవల మాస్కో పర్యటనలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేశ్ రష్యాకు చెందిన ప్రతిష్టాత్మక 'గిరెడ్మెట్' సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో ఉన్న అపారమైన ఖనిజ వనరులను వినియోగించుకుని ఉత్తరాంధ్రలో డీప్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆహ్వానించారు. ఆ ఆహ్వానం మేరకు సీఐఐ సదస్సుకు హాజరయ్యామని రష్యా ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో త్వరలోనే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అరుదైన ఖనిజాల వెలికితీత, వేరు చేయడం, శుద్ధి చేయడం, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ తయారీలో తమ సంస్థలకు ప్రపంచస్థాయి గుర్తింపు ఉందని వివరించారు.



రేర్ ఎర్త్ రంగంలో సాంకేతిక భాగస్వామ్యం

సమావేశంలో ప్రధానంగా మోనజైట్ ఖనిజ పరీక్షలు, వేరు చేయడం, శుద్ధి ప్రక్రియల్లో సాంకేతిక భాగస్వామ్యంపై చర్చించారు. ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్, డీప్ ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించడం, రాష్ట్రంలోని పరిశోధనా సంస్థలతో కలిసి సంయుక్త పరిశోధనలు చేపట్టడం, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, నెల్లూరు తీర ప్రాంతాల్లో మోనజైట్, బీచ్ సాండ్ ఖనిజ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. ఉత్తరాంధ్రలో పోర్టులు, పారిశ్రామిక కారిడార్లు, ఖనిజ వనరులు అందుబాటులో ఉండటం వల్ల ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలిపింది. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, విధానపరమైన మద్దతు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి వివరించారు. తొలుత రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి, అనంతరం ప్రాసెసింగ్ ఫెసిలిటీ, చివరిగా అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

రష్యన్ సంస్థల ప్రతినిధుల హాజరు

సమావేశానికి రష్యన్ ఫెడరేషన్ పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన 'ట్రేడ్ రిప్రజెంటేషన్ ఆఫ్ రష్యా ఇన్ ఇండియా' జీఆర్, ఫైనాన్స్ సెక్టార్ హెడ్ జ్లూటా అంటుషెవా నేతృత్వం వహించారు. ఈ బృందంలో రష్యాకు చెందిన ప్రముఖ సంస్థలైన గిరెడ్మెట్ ఇన్‌స్టిట్యూట్, రోసాటమ్, స్బెర్‌బ్యాంక్, ట్రాన్స్‌మాష్‌హోల్డింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రెండేళ్లలో 'మేడ్ ఇన్ ఇండియా'

పౌర విమానం గగనవిహారం

- ఉడాన్-2 కింద మరో 100 విమానాశ్రయాలు, 200 ఆధునిక హెలిపోర్టులు
- విమానయాన రంగంలో ఆంధ్రప్రదేశ్ అపూర్వ ప్రగతి
- 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో కేంద్ర మంత్రి కింజరాపు



విశాఖపట్నం (చైతన్య రథం): భారత పౌర విమానయాన రంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని, వచ్చే రెండేళ్లలో పూర్తిగా దేశీయంగా తయారైన పౌర విమానం (మేడ్ ఇన్ ఇండియా సివిల్ ఎయిర్‌క్రాఫ్ట్) గగనవిహారం చేయనుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. గురువారం విశాఖపట్నంలో జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్లీనరీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, 'భారత విమానయాన రంగంలో తదుపరి అడుగు- అనుసంధానం, సామర్థ్యం, పోటీతత్వం' అనే అంశంపై ప్రసంగించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 166కు పెరిగిందని తెలిపారు. ఉడాన్ పథకం ద్వారా సామాన్యులకు విమాన ప్రయాణం చేరువైందని, ఫలితంగా వార్షిక విమాన ప్రయాణికుల సంఖ్య 25 కోట్లకు చేరిందని వివరించారు. రూ.30,000 కోట్ల బడ్జెట్‌తో ప్రారంభించిన ఉడాన్ రెండో దశలో భాగంగా 2036 నాటికి దేశంలో మరో 100 విమానాశ్రయాలు, 200 ఆధునిక హెలిపోర్టులను నిర్మించనున్నట్లు వెల్లడించారు. విమానాశ్రయాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం 'డిజి యాత్ర' వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడం వల్ల ప్రవేశానికి పట్టే సమయం 90 సెకన్ల నుంచి 20 సెకన్లకు తగ్గిందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పౌర విమానయాన రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి ప్రశంసించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్ణీత గడువు కంటే ఆరు నెలల ముందుగానే పూర్తి చేయడం అభినందనీయమన్నారు. అనంతపురం జిల్లా లేపాక్షి సమీపంలో ఏరోస్పేస్, డిఫెన్స్ సిటీని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రకాశం బ్యారేజీ, శ్రీశైలం, హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ మధ్య సీ-ప్లేన్ సేవలను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. విమాన విడిభాగాల తయారీ, మరమ్మతులు (ఎంఆర్ఓ), డ్రోన్లు, ఎయిర్ ట్యాక్సీలు (ఈవీటీఓఎల్) రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమల ప్రతినిధులు, యువ పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం జరిగిన చర్చలో సీఐఐ నేషనల్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ కో-చైర్, కాంటినెంటల్ క్యారియర్స్ ఎండీ వైభవ్ తోహ్రా, జోధ్‌బీర్ సింగ్ సచ్‌దేవా, కేపీఎంజీ పార్ట్‌నర్ అనుభవ్ కుమార్, బోయింగ్ ఇండియా అండ్ సౌత్ ఏషియా హెడ్ ఆఫ్ స్ట్రాటజీ అండ్ గవర్నమెంట్ పాలసీ, డాక్టర్ అభయ్ పషికర్, సీఎస్ఐఆర్-నేషనల్ ఏరోస్పేస్ లాబొరేటరీస్ డైరెక్టర్, యుఎన్ఈపీ సీనియర్ అడ్వైజర్ సుధీర్ పేర్ల పాల్గొన్నారు. దేశంలో విమాన అనుసంధానతను విస్తరించడం, విమానాశ్రయాలు, విమానయాన సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించడం, అంతర్జాతీయ స్థాయిలో పోటీతత్వాన్ని సాధించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.

రక్షణ రంగంలో

ఏపీ 'డ్రోన్ సిటీ' పరుగులు



- 2,000 ఎకరాల్లో దొనకొండ వద్ద భారీ డీఆర్‌డీఓ కేంద్రం ఏర్పాటు
- రాష్ట్రంలో 'సెక్యూరిటీ ఇన్నోవేషన్ శాండ్‌బాక్స్': హోంమంత్రి అనిత వెల్లడి

విశాఖపట్నం (చైతన్యరథం): భవిష్యత్ యుద్ధతంత్రం పూర్తిగా మారిపోయిందని, సంప్రదాయ ఆయుధాల స్థానంలో డ్రోన్లు, కృత్రిమ మేధ (ఏఐ), సైబర్ భద్రత కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఐఐ భాగస్వామ్య సదస్సులో వక్తలు పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలోజరుగుతున్న సదస్సులోభాగంగా గురువారం 'భద్రత, సాంకేతికత, వృద్ధి'అంశంపై నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ఆర్థిక వృద్ధి, జాతీయ భద్రత ఒకే నాణేనికి రెండు వైపులని చెప్పారు.ఓర్వకల్లులో నిర్మిస్తున్న'డ్రోన్ సిటీ' పరిశోధన, తయారీ రంగాలకు కేంద్రంగా మారనుందని తెలిపారు. స్టార్టప్‌లు, పరిశ్రమలు డ్రోన్లు, యాంటీ డ్రోన్ వ్యవస్థలను పరీక్షించుకునేందుకు రాష్ట్రంలో 'సెక్యూరిటీ టెక్నాలజీ ఇన్నోవేషన్ శాండ్‌బాక్స్' ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సింగిల్ విండో విధానంలో మూడు నుంచి ఏడు రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నట్లు వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు 'ఏఐ4ఏపీ', 15 వేల కెమెరాలతో 'సీసీటీవీ 360' వ్యవస్థలను అమలు చేస్తున్నామని, మహిళలకు అత్యంత సురక్షిత నగరాల్లో విశాఖ ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు.

దొనకొండలో భారీ డీఆర్‌డీఓ కేంద్రం

రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు, డీఆర్‌డీఓ మాజీ ఛైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. రక్షణ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఎదుగుతోందన్నారు. దొనకొండలో 2,000 ఎకరాల్లో భారీ డీఆర్‌డీఓ కేంద్రంతో పాటు బీడీఎల్, బీఈఎల్, భారత్ ఫోర్జ్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని వెల్లడించారు. కర్నూలు, జగ్గయ్యపేట ప్రాంతాలు ప్రొపల్షన్, రక్షణ పరికరాల తయారీ కేంద్రాలుగా మారుతున్నాయని తెలిపారు. విశాఖలో ఆమ్కా ప్రాజెక్టుకు కేవలం 36 రోజుల్లోనే శంకుస్థాపన పూర్తిచేశామని చెప్పారు. సమన్వయకర్త, విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ రాజ్ శుక్లా మాట్లాడుతూ.. ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాలు ఆధునిక డ్రోన్ సాంకేతికత శక్తిని ప్రపంచానికి చాటాయని పేర్కొన్నారు. భారత్ కూడా పరిశోధనతో పాటు వేగవంతమైన తయారీపై దృష్టి సారించాలని సూచించారు. చర్చలో ఎల్‌అండ్‌టీ ప్రతినిధి అరుణ్ రామ్‌చందానీ, బీఏఈ సిస్టమ్స్ ఎండీ టోనీ వాల్టన్, కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ ఛైర్మన్ అరుణ్ రాజిందర్ సింగ్ భాటియా పాల్గొన్నారు. రక్షణ రంగంలో స్టార్టప్‌ల భాగస్వామ్యం, సాంకేతిక ఆవిష్కరణల ఆవశ్యకతను వారు వివరించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖకు

జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం



- దేశవ్యాప్తంగా ప్రకటించిన 60 అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఆరు
- వచ్చే ఏడాది 50 శాతం అవార్డులు సాధించడమే లక్ష్యం
- ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకం: మంత్రి నారాయణ

విశాఖపట్నం (చైతన్యరథం): స్వచ్ఛ సర్వేక్షణ్ జాతీయ అవార్డుల్లో ఆంధ్ర ప్రదేశ్ మరోసారి తన సత్తా చాటిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా ప్రకటించిన 60 అవార్డుల్లో రాష్ట్రం ఆరు అవార్డులను సాధించడం గర్వకారణమన్నారు. ముఖ్యంగా పది లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల విభాగంలో విశాఖపట్నం దేశంలోనే మొదటిస్థానాన్ని దక్కించుకోవడం విశేషమని పేర్కొన్నారు. గురువారం సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలోని మీడియా పాయింట్‌లో పురపాలకశాఖ కార్యదర్శి ఎం.సురేష్ కుమార్, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి మంత్రి నారాయణ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖ నగరానికి ఈ ఘనత సాధించిపెట్టిన నగరపాలక సంస్థ కమిషనర్, సిబ్బంది, మేయర్, కార్పొరేటర్లు, సంబంధితశాఖల అధికారులు, స్వచ్ఛ ఆంధ్రకార్పొరేషన్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. గతఏడాది దేశవ్యాప్తంగా 79అవార్డులు ప్రకటించగా, ఆంధ్రప్రదేశ్ ఐదు అవార్డులు సాధించిందని గుర్తుచేశారు. ఈసారి అవార్డుల సంఖ్య 60కి తగ్గినప్పటికీ రాష్ట్రం ఆరు అవార్డులు సాధించడం విశేషమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రకటించిన 60 అవార్డుల్లో కొన్ని ప్రత్యేక విభాగాలు కూడా ఉన్నాయని మంత్రి వివరించారు. హిల్ స్టేషన్లు, నదీ తీర నగరాలకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 123పురపాలక సంస్థలకు అందుబాటులో ఉన్న 24 అవార్డు విభాగాల్లో ఆరు అవార్డులు సాధించి, 25శాతం విజయాన్ని నమోదు చేసుకున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్రం సాధించే అవార్డుల సంఖ్యను మరింత పెంచి, మొత్తం అవార్డుల్లో 50శాతం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వ శాఖల కృషితో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని స్పష్టం చేశారు.

సీఐఐ సమ్మిట్:

ప్రగతికి అద్దంపట్టిన ఏపీ పెవిలియన్

- **అతిథులకు సంప్రదాయ పద్ధతుల్లో అపూర్వ స్వాగతం**
- **ప్రాంగణంలో అరకు కాఫీ ఘుమఘుమలు.. భోగాపురం విశేషాలు**



విశాఖపట్నం (చైతన్య రథం): భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలు, పారిశ్రామిక ప్రగతి కళ్లకు కట్టినట్లు ఆవిష్కృతమయ్యాయి. సదస్సు ప్రాంగణానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కళాకారులు ఘన స్వాగతం పలికారు. ఉత్తరాంధ్ర గిరిజన సంప్రదాయ థింసా, తప్పెటగుళ్లు, గరగ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ప్రాంగణం మార్మోగింది. డోలు కళాకారుల వద్దకు నేతలు స్వయంగా వెళ్లి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం వివిధ కళా బృందాలతో కలిసి ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా సదస్సు ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. వారితో కలిసి ఫొటోలు దిగారు. అనంతరం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి నారా లోకేశ్ కలిసి ఏపీ పెవిలియన్, ఎంఎస్ఎంఈ పెవిలియన్లను ప్రారంభించారు. పెవిలియన్ ప్రాంగణాన్ని నేతలు ఆసక్తిగా పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏయే పంటలు పండుతున్నాయి, ఆయా ప్రాంతాల్లో ఎలాంటి పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలతలు ఉన్నాయనే అంశాలను మంత్రి నారా లోకేశ్ డిజిటల్ స్క్రీన్ల ద్వారా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు సమగ్రంగా వివరించారు. వివిధ రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని సీఎం చంద్రబాబు వివరించగా.. 'స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్', సోలార్ విద్యుత్ ప్లాంట్ల అభివృద్ధి, దేశాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన సూచనలను అధికారులు డిజిటల్ తెరలపై ప్రదర్శించారు. తిరుపతి, విశాఖపట్నం, అమరావతి ఎకనామిక్ రీజియన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులతోపాటు సీఆర్డీఏ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలు, విశాఖ భవిష్యత్ ప్రణాళికలపై అధికారులు డిజిటల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతున్న చిన్న, మధ్య తరహా పరిశ్రమల వివరాలను నేతలకు వివరించారు.

అరకు కాఫీకి అతిథుల ఫిదా

అనంతరం పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్ వద్దకు నేతలు చేరుకున్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కలిసి అరకు కాఫీని ఆస్వాదించారు. సదస్సుకు వచ్చిన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కళాకృతుల వద్ద నేతలు ఫొటోలు దిగారు.

గిరిజనులు రూపొందించిన చిత్రాలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా తిలకించారు. స్వయంగా నమూనా చిత్రాలను తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వివిధ కళారంగాల ప్రముఖుల పేర్లతోఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించిన నేతలు, తోలుబొమ్మలాట, పెన్ కలంకారీ తదితర హస్తకళల స్టాళ్లను సందర్శించారు. ఆయా కళాకారులు సాధించిన నైపుణ్యాలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు.

చివరగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సదస్సు ప్రాంగణంలో కొద్దిసేపు బ్యాటరీ కారులో ప్రయాణిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. నేతలతోపాటు సమావేశానికి వచ్చిన విదేశీ అతిథులు కూడా అరకు కాఫీ ఘుమఘుమలను ఆస్వాదించారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అరకు కాఫీ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు తన ప్రారంభోపన్యాసంలో వచ్చే భాగస్వామ్య సదస్సుకు ప్రతినిధులను అరకు కాఫీ తోటలకు తీసుకెళ్తామని, గిరిజనుల ఆతిథ్యాన్ని స్వీకరించాలని కోరారు. మరోవైపు సదస్సుకు హాజరైన పలువురు అతిథులు భోగాపురం విమానాశ్రయం గురించి ముఖ్యమంత్రి వద్ద ప్రత్యేకంగా ప్రస్తావించారు. భోగాపురం ఎయిర్‌పోర్టును ఎంతో అందంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. విమానాశ్రయ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతినిధులకు వివరించారు.

ప్రపంచ వాణిజ్య పునర్వ్యవస్థీకరణలో ఏపీ కీలక పాత్ర

- **2047 నాటికి దేశ సరుకు రవాణాలో 20 శాతం ఏపీ పోర్టుల నుంచే..**
- **ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు నిర్మాణమే లక్ష్యం**
- **రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శి కోన**



విశాఖపట్నం (చైతన్య రథం): అంతర్జాతీయ స్థాయిలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి, వాణిజ్య అడ్డంకులు ఎదురవుతున్న ప్రస్తుత తరుణంలో ప్రపంచ సప్లై చైన్ వ్యవస్థను పునర్నిర్మించడంలో కీలక పాత్ర పోషించేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ వాణిజ్య సదస్సులో భాగంగా "రివైరింగ్ గ్లోబల్ ట్రేడ్: సప్లై చైన్స్, మారిటైమ్ కారిడార్స్, లాజిస్టిక్స్ అండ్ ఎకనామిక్ రెసిలియన్స్" అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చాగోష్ఠిలో ఆయన ప్యానలిస్టుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాలను, సాధించిన ప్రగతిని వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 970 కి.మీ.లకు పైగా తీరప్రాంతాన్ని ఉపయోగించుకుని పోర్టులు, పరిశ్రమలు, లాజిస్టిక్స్, పట్టణాభివృద్ధి, ఇంధన రంగాలను అనుసంధానిస్తూ ఒక సమగ్ర ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 6 పోర్టులు కార్యకలాపాలు సాగిస్తుండగా, మరో 4 కొత్త గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయని, వీటిలో 3 పోర్టులు రాబోయే ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. భవిష్యత్తులో తీరప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా ప్రణాళికలు రూపొందించామని, తద్వారా ఆంధ్రప్రదేశ్ ఒక వికేంద్రీకృత సముద్ర ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి దూరదృష్టికి అనుగుణంగా లక్ష్యాలను సాధించే దిశగా చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా 2030 నాటికి ప్రపంచంలోని అత్యుత్తమ 20 పోర్టుల్లో ఒకటిగా ఏపీ పోర్టులు నిలవాలనే లక్ష్యంతో వాటి అభివృద్ధికి ప్రత్యేక కృషి జరుగుతోందని పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశం నుంచి జరిగే మొత్తం సరుకు రవాణాలో 20 శాతం ఆంధ్రప్రదేశ్ పోర్టుల నుంచే జరిగేలా లక్ష్యంగా పెట్టుకున్నామని శశిధర్ తెలిపారు. కోస్టల్ ఎకనామిక్ కారిడార్ల ఏర్పాటు, పోర్టు ఆధారిత పారిశ్రామికీకరణ, మారిటైమ్ వాణిజ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడం ద్వారా తయారీదారులకు లాజిస్టిక్స్ ఖర్చును తగ్గించి, ఎగుమతుల్లో పోటీతత్వాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా దుగ్గరాజపట్నంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు కానుందని తెలిపారు. దేశంలో జరిగే ఆక్వా ఎగుమతుల్లో 40 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే జరుగుతున్నాయని శశిధర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సెషన్‌కు మోడరేటర్‌గా వ్యవహరించిన సన్మార్ మ్యాట్రిక్స్ మెటల్స్ లిమిటెడ్ వైస్ చైర్మన్ నారాయణ్ సేతురామన్ మాట్లాడుతూ... ప్రపంచ వాణిజ్యంలో 80 శాతానికి పైగా సముద్ర మార్గం ద్వారానే జరుగుతోందని తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం వంటి పరిస్థితుల వల్ల సముద్ర రవాణాలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, పటిష్టమైన మౌలిక సదుపాయాల అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత ప్రభుత్వం తీసుకొచ్చిన నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ, సాగరమాల ప్రాజెక్టుల వల్ల దేశంలోని ప్రధాన పోర్టుల సామర్థ్యం రెట్టింపు అయిందని అన్నారు.

ఎవాల్వ్ లిమిటెడ్ (యూరప్) ఫౌండర్ అండ్ సీఈఓ డా. టిమో బెహర్ మాట్లాడుతూ... ప్రస్తుత ప్రపంచ వాణిజ్య మార్పులు తాత్కాలికమైనవి కావని, భౌగోళిక రాజకీయ అంశాలు సప్లై చైన్‌ను శాశ్వతంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో భారత్, యూఏఈ, మెక్సికో వంటి 'కనెక్టర్ ఎకానమీ' దేశాలకు వ్యూహాత్మక ప్రాధాన్యత పెరుగుతోందని అన్నారు. పారదర్శకత, విశ్వసనీయత ఆధారంగానే భవిష్యత్ వాణిజ్య భాగస్వామ్యాలు కొనసాగుతాయని విశ్లేషించారు.

ఈస్ట్ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ (సింగపూర్) చీఫ్ రిప్రజెంటేటివ్ అండ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో ప్రొఫెసర్ ఆల్ఫ్రెడ్ షిప్కే మాట్లాడుతూ... బహుళజాతి సంస్థలు కేవలం ఒకే దేశంపై ఆధారపడకుండా వివిధ ప్రాంతాల్లో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకునే 'రీజనల్ స్ట్రాటజీ' వైపు మొగ్గు చూపుతున్నాయని తెలిపారు. భౌగోళిక రాజకీయ అంక్షలను అధిగమించేందుకు కంపెనీలు తమ కార్యకలాపాలను వికేంద్రీకరిస్తున్నాయని, ఈ క్రమంలో ఆగ్నేయాసియా, భారత్ వంటి వర్ధమాన మార్కెట్లపై దృష్టి సారిస్తున్నాయని వివరించారు.

టీవీఎస్ సప్లై చైన్ సొల్యూషన్స్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ బాబీ మోహన్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అడ్డంకులు ఎదురవుతున్నప్పటికీ అంతర్జాతీయ వాణిజ్యం 3.9 శాతం వృద్ధి చెందుతోందని వివరించారు. కంపెనీలు తమ సప్లై చైన్‌లో ఎదురయ్యే నష్టాలను ముందుగానే అంచనా వేయడానికి ఏఐ (AI) కంట్రోల్ టవర్ సిస్టమ్స్ వంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు.

గ్వాటెమాలా రిపబ్లిక్ విదేశాంగ శాఖ ఉప మంత్రి హెచ్.ఇ. జూలియో ఒరోజ్కో మాట్లాడుతూ... అంతర్జాతీయ వాణిజ్యం కొత్త యుగంలోకి ప్రవేశించిందని, పసిఫిక్ మరియు అట్లాంటిక్ మహాసముద్రాల మధ్య ఉన్న గ్వాటెమాలా లాజిస్టిక్స్ హబ్‌గా ఎదుగుతోందని తెలిపారు. భారత్ మరియు గ్వాటెమాలా మధ్య 55 ఏళ్ల దౌత్య సంబంధాలు ఉన్నాయని గుర్తు చేస్తూ, ఆసియా మరియు అమెరికా ఖండాల మధ్య సప్లై చైన్ అనుసంధానానికి భారత్ తమకు అత్యంత కీలక వ్యూహాత్మక భాగస్వామి అని పేర్కొన్నారు.

ఏపీ పర్యాటక రంగం జోరు

- **రూ.7,287 కోట్ల పెట్టుబడులు.. ఏపీతో 62 ఒప్పందాలు**
- **సీఐఐ భాగస్వామ్య సదస్సులో పర్యాటక శాఖ ప్రత్యేక చొరవ..**
- **5,155 హోటల్ గదులు, 46,853 మందికి ఉపాధి అవకాశాలు**



విశాఖపట్నం (చైతన్య రథం): ఏపీ టూరిజాన్ని రాష్ట్ర ఆర్థిక ప్రగతికి 'గ్రోత్ ఇంజిన్'గా మారుస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో 'నేవిగేటింగ్ ది న్యూ వరల్డ్' థీమ్‌తో నవంబర్ 12, 13 తేదీల్లో జరుగుతున్న 31వ సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సు వేదిక వద్ద పర్యాటక శాఖ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గురువారం ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆయా శాఖల కార్యదర్శుల సమక్షంలో 236 గదులతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా 890 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే రూ.255 కోట్ల విలువైన రెండు ఎంఓయూలు, ఒక జీవో మార్పిడి చేసుకున్నారు. ఎంఓయూల్లో భాగంగా రూ.139.92 కోట్లతో నెల్లూరులో డీఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ (123 గదులు), విశాఖలో రూ.115 కోట్లతో ది పార్క్ హోటల్స్ (98 గదులు) ఏర్పాటుకానున్నాయి. అలాగే రూ.188 కోట్లతో తిరుపతిలోని రేణిగుంట వద్ద గ్రాండ్ తిరుపతి హోటల్స్, రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 201 గదులతో ఫైవ్‌స్టార్ హోటల్ ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,030 మందికి ఉపాధి లభించనుంది. మొత్తంగా నవంబర్ 12, 13 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సులో పర్యాటక శాఖ రూ.1,114.92 కోట్ల పెట్టుబడితో 12 ఎంఓయూలు కుదుర్చుకోనుంది. వీటి ద్వారా 991 హోటల్ గదుల నిర్మాణంతో పాటు 5,940 మందికి ఉపాధి లభించనుంది.

గత నెల (అక్టోబర్ 2026)లో విశాఖ, కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిలలో నిర్వహించిన ఐదు ప్రాంతీయ సదస్సుల్లో రూ.6,172.38 కోట్ల విలువైన 50 ఎంఓయూలు కుదిరాయి. వీటి ద్వారా 4,164 గదులు, 40,913 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రాంతీయ సదస్సులు, ప్రధాన భాగస్వామ్య సదస్సు కలిపి మొత్తం 62 ఎంఓయూల ద్వారా రూ.7,287.30 కోట్ల పెట్టుబడులు, 5,155 గదులు, 46,853 మందికి ఉపాధి లభించనుందని వివరించారు. రాష్ట్ర పర్యాటక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ విస్తృత ఏర్పాట్లు చేసింది. సదస్సుకు విచ్చేసిన దేశ, విదేశీ ప్రతినిధులకు విశాఖ అందాలను పరిచయం చేయడంతో పాటు పర్యాటక ప్రోత్సాహానికి చేపట్టిన చర్యల వివరాలను అధికారులు వెల్లడించారు.

సీఎంతో భేటీ.. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలతో వన్-టు-వన్ సమావేశాలు

అనంతరం మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.ఎస్. రావత్, సెక్రటరీ ఆమ్రపాలి కాట, ఏపీటీడీసీ ఎండీ పట్టాన్ శెట్టి రవి సుభాష్ తదితరులు తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం వివిధ దేశాల నుంచి తరలివచ్చిన పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను, కేంద్ర సహకారాన్ని, 'నూతన పర్యాటక పాలసీ 2024-29' వివరాలను, తద్వారా కల్పిస్తున్న రాయితీలను పారిశ్రామికవేత్తలకు సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పర్యాటక రంగానికి ప్రభుత్వం 'పారిశ్రామిక హోదా' కల్పించడంపై పలువురు పారిశ్రామికవేత్తలు ప్రత్యేక ఆసక్తి కనబరచడం విశేషం.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "గడిచిన రెండున్నరేళ్లలో రాష్ట్ర పర్యాటక రంగానికి రూ.20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. ఇందులో ఇప్పటికే దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేశాం. ఈ ఏడాది మరిన్ని భారీ పెట్టుబడులను తీసుకువస్తాం. ఆంధ్రప్రదేశ్‌లో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో పారిశ్రామికవేత్తలకు రియల్ టైమ్‌లో అనుమతులు మంజూరు చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పర్యాటక రంగం అత్యంత కీలకమైన ఆదాయ వనరు. పీపీపీ విధానంలో పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం. యువతకు భారీ ఎత్తున ఉపాధి కల్పిస్తూ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగాన్ని ఒక 'గ్రోత్ ఇంజిన్'గా మారుస్తాం" అని స్పష్టం చేశారు.

పర్యాటక మార్కెటింగ్, బ్రాండింగ్

సరికొత్త ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తూ సాగుతున్న ఈ అంతర్జాతీయ సదస్సులో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర పర్యాటక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ విస్తృత ఏర్పాట్లు చేసింది. సదస్సుకు విచ్చేసిన దేశ, విదేశీ ప్రతినిధులకు విశాఖ అందాలను పరిచయం చేయడంతో పాటు పర్యాటక ప్రోత్సాహానికి చేపట్టిన చర్యల వివరాలను అధికారులు వెల్లడించారు. సదస్సు సందర్భంగా విశాఖ నగరంలోని ప్రధాన కూడళ్లు, వ్యూహాత్మక ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను ప్రతిబింబించేలా భారీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 10 ప్రధాన పర్యాటక ప్రాంతాలు, సర్క్యూట్‌ల వివరాలతో కూడిన లక్ష (1,00,000) ప్రత్యేక బ్రోచర్లను ముద్రించి డెలిగేట్ కిట్లు, హోటళ్లు, టూరిజం హెల్ప్ డెస్క్‌ల ద్వారా పంపిణీ చేశారు.

ప్రతినిధుల కోసం ప్రత్యేక ఫ్యామ్ ట్రిప్స్

నవంబర్ 11 నుంచి 14వ తేదీ వరకు ప్రతినిధులకు విశాఖ, పరిసర ప్రాంతాల పర్యాటక అనుభూతిని అందించేందుకు ఏపీటీఏ ఐదు ప్రత్యేక సర్క్యూట్‌లను నిర్వహిస్తోంది. వీటిలో హెరిటేజ్ సర్క్యూట్, కంబాలకొండ అడ్వెంచర్ టూరిజం, బౌద్ధ సర్క్యూట్, విశాఖపట్నం సిటీ టూర్, పోర్ట్ ప్రొమెనేడ్ ఉన్నాయి. ఇందుకోసం ప్రత్యేక బస్సులు, టూరిజం హోస్ట్‌లు, ఇన్‌ఛార్జ్ అధికారులు, క్యూఆర్ ఆధారిత రిజిస్ట్రేషన్, టూరిజం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.

ఏపీ పెవిలియన్‌లో ప్రత్యేక టూరిజం కియోస్క్‌లు

సదస్సు ప్రాంగణంలోని ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో పర్యాటక ప్రచారం కోసం ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఏపీటీఏకు ప్రత్యేకంగా నాలుగు కియోస్క్‌లను కేటాయించింది. వీటి ద్వారా రాష్ట్రంలోని పర్యాటక సర్క్యూట్‌లు, సాంస్కృతిక ఆకర్షణలు, అడ్వెంచర్ టూరిజం, పెట్టుబడి అవకాశాలను ఇన్వెస్టర్లకు వివరించారు.

ముఖ్యమంత్రి పెవిలియన్‌కు సాంస్కృతిక శోభ

ముఖ్యమంత్రి పెవిలియన్‌కు ఆంధ్రప్రదేశ్ ఘనమైన సంస్కృతి, వారసత్వం ఉట్టిపడేలా ఏపీటీఏ సుందరీకరణ పనులు చేపట్టింది. సంప్రదాయ కళాఖండాలు, హస్తకళలు, శిల్పాలు, పెయింటింగ్‌లతో పెవిలియన్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలోని అపారమైన ప్రకృతి వనరులు, తీర ప్రాంతం, ఆధ్యాత్మిక, వారసత్వ సంపదను ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపే దిశగా ఈ సదస్సు ఒక కీలక మలుపుగా మారింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పారదర్శక విధానాలు తమను ఎంతో ఆకట్టుకున్నాయని పలువురు పారిశ్రామికవేత్తలు మంత్రి దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారుల వద్ద పేర్కొన్నారు. ఈ ఒప్పందాల ద్వారా విశాఖపట్నం, తిరుపతి, నెల్లూరు నగరాల్లో అంతర్జాతీయ స్థాయి ఆతిథ్య వసతులు అందుబాటులోకి రావడంతో పాటు రాష్ట్ర పర్యాటక రంగంలో కొత్త పెట్టుబడులకు మార్గం సుగమం కానుంది.

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులపై సీఎం ప్రశంసలు

- **మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ అధికారులకు అభినందనలు..**
- **మరిన్ని జాతీయ అవార్డులు సాధించేలా కృషి చేయాలని సూచన**

విశాఖపట్నం (చైతన్య రథం): జాతీయ స్థాయిలో ఆరు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ఆంధ్రప్రదేశ్ సొంతం చేసుకోవడంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషిచేసిన పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణతోపాటు మున్సిపల్ శాఖ అధికారులను అభినందించారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి జాతీయ స్థాయిలో లభించిన ఆరు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు, ప్రశంసా పత్రాలను ముఖ్యమంత్రికి చూపించారు. ఈ విజయంపై ముఖ్యమంత్రి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ద్వారా పట్టణాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంవల్లే అవార్డులు సాధ్యమయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అవార్డులు సాధించడంలో భాగస్వాములైన మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణను సమర్థంగా అమలు చేసిన మున్సిపల్ కమిషనర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో మరిన్ని జాతీయ స్థాయి అవార్డులు సాధించేలా ముందుకు సాగాలని మంత్రి నారాయణకు సూచించారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, నగరాల్లో పరిశుభ్రత ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



ఆరు అవార్డులు సాధించిన పట్టణాలు ఇవే..

తాజా స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, తిరుపతి నగరపాలక సంస్థలతోపాటు కుప్పం మున్సిపాలిటీ జాతీయ స్థాయి గుర్తింపు పొందాయి. మొత్తం 60జాతీయ అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఆరు అవార్డులు లభించాయి. ఈ అవార్డులు పట్టణ పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పారిశుధ్య కార్మికుల భద్రత, ప్రజల భాగస్వామ్యంవంటి అంశాల్లో స్థానికసంస్థలు చేపట్టిన కార్యక్రమాలకు గుర్తింపుగా నిలిచాయి. ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది.

బాలికపై దాడి ఘటనపై మంత్రి సవిత ఆరా

- **తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై వివరాల సేకరణ**
- **మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాసుపత్రి వైద్యులకు ఆదేశం**



అమరావతి (చైతన్య రథం): శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో జామకాయ కోసినందుకు ఓ బాలికపై మహిళ రాయితో దాడి చేసిన ఘటనపై రాష్ట్ర మంత్రి సవిత స్పందించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బాధిత బాలిక తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాల నుంచి బాలిక కోలుకుంటున్నట్లు వారు మంత్రికి తెలిపారు. అనంతరం అనంతపురం ప్రభుత్వాసుపత్రి వైద్యులతో మంత్రి సవిత మాట్లాడారు. బాలికకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోటు లేకుండా చూడాలని సూచించారు. జామకాయ కోసినందుకు బాలికపై రాయితో దాడి చేయడం అమానుషమని మంత్రి పేర్కొన్నారు. విచక్షణ కోల్పోయి మహిళ బాలికపై దాడి చేయడం బాధాకరమన్నారు. బాధిత బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దాడికి పాల్పడిన మహిళపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

పారిశ్రామిక అభివృద్ధికి నీటి భద్రతే కీలకం

- రిజర్వాయర్ల నిల్వల్లో 10 శాతం నీటిని పరిశ్రమలకు కేటాయిస్తున్నాం
- నదుల అనుసంధానం, జల సంరక్షణతో కరవురహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం
- సీఐఐ సమ్మిట్‌లో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

విశాఖపట్నం (చైతన్య రథం), నవంబరు 12: ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన జలవనరులు, అద్భుతమైన భౌగోళిక అనుకూలతలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ కరువు రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జలవనరుల అభివృద్ధి, నదుల అనుసంధానం, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు 1,053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం ఉందని, రాష్ట్రంలో 5 ప్రధాన నదులు, 35 మధ్య తరహా, చిన్న నదులు, 114 ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లు, 38 వేలకు పైగా చిన్న నీటిపారుదల చెరువులు, 19 లక్షలకు పైగా వ్యవసాయ బోరుబావులు ఉన్నాయని తెలిపారు. ఈ అపారమైన జలసంపదను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు.

నదుల అనుసంధానమే కరవు నివారణకు పరిష్కారం

మిగులు జలాలున్న ప్రాంతాల నుంచి కరువు పీడిత ప్రాంతాలకు నీటిని తరలించేందుకు నదుల అనుసంధానాన్ని తమ ప్రభుత్వం ప్రధాన వ్యూహంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఇంజనీర్ డాక్టర్ కె.ఎల్. రావు నదుల అనుసంధానానికి ఆద్యులని, కరువు రహిత భారతదేశం కోసం ఆయన ప్రతిపాదించిన నదుల అనుసంధాన ఆలోచనకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శ్రీకారం చుట్టగా, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ దానిని ముందుకు తీసుకెళ్తున్నారని వివరించారు.

పట్టిసీమతో రూ.లక్ష కోట్లకు పైగా సంపద సృష్టి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి--కృష్ణా నదుల అనుసంధానం సాకారమైందని మంత్రి నిమ్మల తెలిపారు. సుమారు రూ.1,600 కోట్ల వ్యయంతో రికార్డు సమయంలో పూర్తయిన ఈ ప్రాజెక్టు గత 12 సంవత్సరాల్లో కృష్ణా డెల్టాలో వ్యవసాయం, ఆక్వాకల్చర్‌ను కాపాడటంతో పాటు రూ.లక్ష కోట్లకు పైగా సంపద సృష్టికి దోహదపడిందన్నారు. ఇప్పటివరకు క్లిష్ట సమయాల్లో 500 టీఎంసీలకు పైగా గోదావరి జలాలను కృష్ణా నదీ వ్యవస్థకు తరలించామని, ఎల్‌నినో వంటి తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లోనూ కృష్ణా డెల్టాకు నీటి భద్రత కల్పించామని వివరించారు.

హంద్రీ-నీవాతో రాయలసీమకు జలభరోసా

రాయలసీమ జీవనాడి హంద్రీ-నీవా మొదటి దశ దేశంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకమని మంత్రి తెలిపారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 738 కిలోమీటర్ల దూరం, 751 మీటర్ల ఎత్తుకు 72 లిఫ్టుల ద్వారా నీటిని తరలించే ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణతో కేవలం ఏడాది రికార్డు సమయంలో పూర్తి చేశామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 7 కరువు పీడిత జిల్లాలకు నీరందించడంతో పాటు 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించనున్నామని తెలిపారు. కియా సహా రాయలసీమలోని పారిశ్రామిక క్లస్టర్లకు కూడా నీటి భద్రత కల్పించనున్నామని పేర్కొన్నారు.

పోలవరం ఎడమ కాలువతో ఉత్తరాంధ్రకు నీరు

పోలవరం ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం అనేక సవాళ్లతో కూడుకున్నదని మంత్రి వివరించారు. ఏలేరు, శారద, తాండవ, వరాహ నదులను దాటుతూ, 9 చోట్ల జాతీయ రహదారులను క్రాస్ చేస్తూ, తూర్పు కనుమల్లో 100 మీటర్ల లోతైన కట్స్ గుండా ఈ కాలువ ప్రయాణిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజువారీ పర్యవేక్షణ, ఆదేశాల వల్ల రెండేళ్లలోపే అనకాపల్లి, విశాఖపట్నంలకు గోదావరి జలాలు తరలించడం సాధ్యమైందన్నారు.



2027 నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష్యం

బహుళార్థసాధక పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. పోలవరం ద్వారా 17,500 క్యూసెక్కుల నీటిని ఉత్తరాంధ్రకు తరలించి విశాఖపట్నం తాగునీటి అవసరాలతో పాటు స్టీల్ ప్లాంట్, పారిశ్రామిక సంస్థలు, డేటా సెంటర్లకు నీటి భద్రత కల్పిస్తామని వెల్లడించారు. పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదికి తరలించి, కృష్ణా నదిలో ఆదా అయ్యే నీటిని రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలకు వినియోగిస్తామని తెలిపారు. 18.8 కిలోమీటర్ల పొడవైన జంట సొరంగాల ద్వారా కృష్ణా జలాలను నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు తరలించే ప్రణాళికను కూడా వివరించారు.

మరిన్ని నదుల అనుసంధానాలకు ప్రాధాన్యత

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి--ఏలేరు అనుసంధానం, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా కృష్ణా-పెన్నా అనుసంధానాలను ఇప్పటికే పూర్తి చేశామని మంత్రి తెలిపారు. పోలవరం-బనకచర్ల, పోలవరం-చంపావతి, వంశధార-నాగావళి, నాగావళి-చంపావతి నదుల అనుసంధానాలను ముందుకు తీసుకెళ్లడం తమ ప్రభుత్వ తక్షణ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

భూగర్భ జలాల రీఛార్జ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత

భూగర్భ జలాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో భూగర్భ జలమట్టం ప్రతి మీటరు పెరిగితే సుమారు 99 టీఎంసీల అదనపు భూగర్భ జల నిల్వ అందుబాటులోకి వస్తుందని వివరించారు. ప్రతి నీటి బొట్టును భూగర్భంలోకి ఇంకింపజేసి, భూగర్భ జల వనరులనే భారీ రిజర్వాయర్లుగా వినియోగించుకునే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,700 పీజోమీటర్ల ద్వారా భూగర్భ జలమట్టాలను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నామని, వర్షాకాలం తర్వాత భూగర్భ జలమట్టాన్ని 3 మీటర్లకు, వర్షాకాలానికి ముందు 6 మీటర్లకు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

జలధార-జలహారతితో నీటి సంరక్షణ

'జలధార-జలహారతి' కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. జలాశయాల్లో పూడికతీత పనులు నిర్వహించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాల రీఛార్జ్‌లో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందన్నారు.

పారిశ్రామిక రంగానికి 10 శాతం నీటి కేటాయింపు

పారిశ్రామిక అభివృద్ధికి నీటి భద్రత అత్యంత కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి విధానంలో భాగంగా రిజర్వాయర్ల నిల్వల్లో 10 శాతం నీటిని పారిశ్రామిక అవసరాలకు కేటాయిస్తున్నామని తెలిపారు. నీటి సంరక్షణ, స్మార్ట్ ఇరిగేషన్, నీటి శుద్ధి, రీసైక్లింగ్, డిజిటల్ వాటర్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు పారిశ్రామిక సమాఖ్య ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి పనిచేస్తే జలవనరుల నిర్వహణలో సరికొత్త సాంకేతిక పరిష్కారాలను అమలు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా కల్పించేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నదుల అనుసంధానం, ప్రతి నీటి బొట్టు సంరక్షణ, ఆధునిక జలవనరుల నిర్వహణ ద్వారా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును సురక్షితం చేసేందుకు ప్రభుత్వం, పారిశ్రామిక రంగం, ప్రజలందరూ సమష్టిగా ముందుకు రావాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు.

సదరం స్లాట్లలో 84.47శాతం బుకింగ్

- 75,350 స్లాట్లకు 63,637 భర్తీ
- ఆరు జిల్లాల్లో పూర్తయిన బుకింగ్
- ప్రారంభమైన వైకల్య నిర్ధారణ పరీక్షలు
- 30 రోజుల్లోగా ధ్రువపత్రాల జారీకి చర్యలు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో దివ్యాంగులకు సదరం వైకల్య ధ్రువపత్రాలను సకాలంలో అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. నవంబర్ 2 నుంచి ప్రారంభమైన స్లాట్ల బుకింగ్‌లో గురువారం నాటికి మొత్తం 75,350 స్లాట్లకు 63,637 మంది నమోదు చేసుకున్నారు. దీంతో 84.47 శాతం స్లాట్లు నిండగా.. మరో 11,713 స్లాట్లు ఖాళీగా ఉన్నాయి. వైకల్య నిర్ధారణ పరీక్షలు కూడా ప్రారంభమయ్యాయి. అనంతపురం, బాపట్ల, మార్కాపురం, ఎన్టీఆర్, పల్నాడు, శ్రీ సత్యసాయి జిల్లాల్లో కేటాయించిన స్లాట్లన్నీ నిండిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా 117 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

వైకల్యాలవారీగా బుకింగ్ వివరాలు

లోకోమోటార్‌కు సంబంధించిన వైకల్యం విభాగంలో 29,902 స్లాట్లకు 29,136 మంది నమోదు చేసుకున్నారు. వినికిడి లోపం విభాగంలో 8,680 స్లాట్లకు 8,530 మంది, కంటి చూపు లోపం విభాగంలో 8,643 స్లాట్లకు 6,610 మంది, అంధత్వం విభాగంలో 2,880 స్లాట్లకు 2,821 మంది బుక్ చేసుకున్నారు. మానసిక వైకల్యం విభాగంలో 3,240 స్లాట్లకు 3,224 మంది, ఇంటిలెక్యువల్ డిజేబిలిటీ విభాగంలో 3,240 స్లాట్లకు 2,444 మంది నమోదు చేసుకున్నారు. దీర్ఘకాలిక నాడీ సంబంధిత సమస్యల విభాగంలో కేటాయించిన 1,280 స్లాట్లన్నీ నిండాయి. ఇతర వైకల్యాల విభాగాల్లోనూ బుకింగ్‌లు కొనసాగుతున్నాయి.



జిల్లాల వారీగా స్లాట్ల లభ్యత

కృష్ణా జిల్లాలో అత్యధికంగా 1,696స్లాట్లు ఖాళీగా ఉన్నాయి. శ్రీకాకుళంలో 1,194, విజయనగరంలో 1,138, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 1,111 స్లాట్లు అందుబాటులో ఉన్నాయి. విశాఖపట్నంలో 727, కాకినాడలో 617,తూర్పుగోదావరిలో 550, ప్రకాశంలో 516, పార్వతీపురం మన్యంలో 509, గుంటూరులో 442, తిరుపతిలో 436, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 402 స్లాట్లు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన జిల్లాల్లోనూ స్లాట్ల బుకింగ్ వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

వివిధ మార్గాల్లో స్లాట్ల బుకింగ్

నవంబర్ 2 నుంచి సదరం వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం స్లాట్లను విడుదల చేశారు. దివ్యాంగులు తమకు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకునేందుకు స్లాట్లు బుక్ చేసుకుంటున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వాట్సాప్ ద్వారా అందించే 'మన మిత్ర' సేవలు, ఏపీ సేవా పౌర సేవల పోర్టల్ ద్వారా కూడా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు.

30 రోజుల్లోగా ధ్రువపత్రాల జారీ

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు గురువారం నిర్వహించిన సమీక్షలో సదరం సేవలపై చర్చించారు. స్లాట్ బుకింగ్ నుంచి వైకల్య నిర్ధారణ పరీక్షలు, వైద్య బోర్డు ధ్రువీకరణ, ధ్రువపత్రం జారీ వరకు మొత్తం ప్రక్రియను 30 రోజుల్లో పూర్తి చేయాలని వెల్లడించారు. ఆసుపత్రుల్లోగానీ, ఆరోగ్య శాఖలోగానీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ జిల్లాల

కేంద్ర సాయం.. ప్రజా ద్రోహమా?

- జగన్‌రెడ్డి ఆరోపణలపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్ యాదవ్
- కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణంలో నిర్వాకాలను ఎండగట్టిన వైనం
- కేవలం ఏడాదిలో రూ.6,000 కోట్లు వ్యయం ప్రభుత్వానికి ఎలా సాధ్యమని ప్రశ్న?
- నాలుగు పేజీల లేఖలో జగన్‌రెడ్డిని నిలదీసిన మంత్రి



అమరావతి (చైతన్య రథం): పీపీపీ విధానంలో నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం, ఇందుకోసం కేంద్రం నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) సహాయం పొందడంపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలపై వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో కొట్టుమిట్టాడుతున్న కళాశాలల నిర్మాణానికి సంబంధించి పలు ప్రశ్నలు సంధిస్తూ జగన్‌రెడ్డికి మంత్రి గురువారం నాలుగు పేజీల లేఖ రాశారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై కూటమి ప్రభుత్వంపై బురదజల్లడాన్ని ఇకనైనా మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

కేంద్ర సాయం పొందడం ప్రజా ద్రోహమా?

దేశవ్యాప్తంగా వైద్యరంగంలో ప్రైవేట్ పెట్టుబడుల ద్వారా వైద్య కళాశాలలతో సహా మౌలిక వసతుల కల్పనను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం వీజీఎఫ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనల మేరకు ఐదు వైద్య కళాశాలల (నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ) నిర్మాణానికి ఈ పథకం కింద వీజీఎఫ్ సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు మంత్రి తెలిపారు. ఈ మేరకు ఈ ఐదు కళాశాలల మొత్తం నిర్మాణ ఖర్చు రూ.3,706.60 కోట్లలో రూ.1,091.11 కోట్లు (30 శాతం) వీజీఎఫ్‌గా కేంద్రం ఇవ్వనున్నదని తెలిపిన మంత్రి, రాష్ట్రంలో వైద్య విద్య విస్తరణ కోసం ఈ మేరకు భారీ సహాయాన్ని పొందడం ప్రజాద్రోహం ఎలా అవుతుందని జగన్‌రెడ్డిని నిలదీశారు. వీజీఎఫ్‌ను వ్యతిరేకించడంలో... తన నిర్వాకం వల్ల కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ నూతన వైద్య కళాశాలల నిర్మాణం కూటమి ప్రభుత్వ కృషితో సానుకూలమవుతుందేమోనన్న అంతర్లీనమైన భయం జగన్‌లో వ్యక్తమవుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఈ వైఖరిని ఇకనైనా మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

తనకొక నీతి-కూటమికి మరొకటా?

తాను ప్రకటించిన 17 నూతన వైద్య కళాశాలల నిర్మాణానికి ఎంతో చేశానని... కూటమి ప్రభుత్వం ఏడాదికి కేవలం రూ.1,000 కోట్లు వెచ్చిస్తే అన్నీ ఉనికిలోకి వచ్చి ఉండేవన్న జగన్ వ్యాఖ్యను మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. రూ.8,480 కోట్ల వ్యయంతో 2020-21లో 17 వైద్య కళాశాలల నిర్మాణాన్ని ఆర్భాటంగా ప్రకటించిన మాజీ సీఎం అప్పటి నుంచి అందుబాటులో ఉన్న నాలుగేళ్ల కాలంలో కేవలం రూ.1,406.60 కోట్లు (16.56 శాతం) మాత్రమే వెచ్చించిన జగన్‌రెడ్డి ప్రస్తుత స్థితికి కూటమి ప్రభుత్వాన్ని నిందించడం ఏమాత్రం సబబు కాదని మంత్రి స్పష్టం చేశారు.

17 కళాశాలలను పూర్తి స్థాయిలో నిర్మించడానికి జగన్‌రెడ్డి లెక్కల ప్రకారమే ఇంకా రూ.7,093.40 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని, జగన్‌రెడ్డి వ్యాఖ్యానించినట్లు ఏడాదికి రూ.1,000 కోట్లు చొప్పున వ్యయం చేస్తే వీటి నిర్మాణాలను పూర్తి చేయడానికి కనీసంగా ఏడేళ్లు పడుతుందని, ఆ లెక్కన 2031 వరకు వీటి నిర్మాణాలు కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మంత్రి వివరించారు. 2025-26 నాటికి ఒక్కో కాలేజీలో 150 ఎంబీబీఎస్ ప్రవేశాల లెక్కన మొత్తం 17 కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన మాజీ సీఎం బుధవారం మాట తప్పడాన్ని మంత్రి ఎత్తి చూపారు.

జగన్ హయాంలో కునారిల్లిన నిర్మాణాలు

జగన్ హయాంలో అత్యంత మందకొడిగా సాగిన వైద్య కళాశాలల నిర్మాణాల వివరాలను మంత్రి తన లేఖలో మాజీ సీఎం దృష్టికి తెచ్చారు. మొత్తం 17 కళాశాలలకు సంబంధించి జగన్‌రెడ్డి నాలుగేళ్లలో ఎనిమిది కాలేజీల నిర్మాణంపై ఆమోదిత వ్యయంలో కేవలం 10 శాతానికి లోపు నిధులు వ్యయం చేశారని, మరో ఆరు కళాశాలలకు సంబంధించి జరిగిన వ్యయం 11 శాతం నుంచి 25 శాతం వరకు మాత్రమే ఉందని, కేవలం పులివెందుల కళాశాలకు మాత్రమే ఆమోదిత రూ.500 కోట్ల వ్యయంలో రూ.396.16 కోట్లు (79.23 శాతం) వెచ్చించి తన పాక్షిక మానసికతను వెల్లడించుకున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ జగన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు.

మారిన ఎన్ఎంసీ నిబంధనలు

2022 వరకు అమలులో ఉన్న జాతీయ వైద్య సంఘం (ఎన్ఎంసీ) నిబంధనల మేరకు... కేవలం మొదటి సంవత్సరం విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఉంటే ప్రతిపాదిత మొత్తం ప్రవేశాలకు ఎన్ఎంసీ అనుమతించేదని... ఆ మేరకు మొదటి దశలోని ఐదు కళాశాలలకు సంబంధించి జరిగిన వ్యయం కేవలం 19.38 శాతమే అయినా ఏడాదికి 150 సీట్లతో 2023-24లో ఎన్ఎంసీ అనుమతించిందని మంత్రి అన్నారు. అయితే 2023లో నిబంధనలు మార్చిన ఎన్ఎంసీ 2024-25లో పాడేరు కళాశాల నిర్మాణానికి దాదాపు 27 శాతం వ్యయం జరిగినా కేవలం 50 ప్రవేశాలకే అనుమతించిందని జగన్‌రెడ్డికి మంత్రి గుర్తు చేశారు. నూతన ఎన్ఎంసీ నిబంధనల మేరకు రెండు, మూడో దశల్లో జగన్‌రెడ్డి ప్రతిపాదించిన మిగిలిన 12 కళాశాలల్లో 2024-25 మరియు 2025-26ల్లో 150 ప్రవేశాల చొప్పున ఎన్ఎంసీ అనుమతి పొందడానికి జూన్ 2024లో అధికారంలోకొచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం ఒక ఏడాదిలోనే రూ.5,807 కోట్ల వ్యయం చేయాల్సి ఉందని, ఇదెలా సాధ్యమని జగన్‌రెడ్డిని మంత్రి నిలదీశారు.

జగన్ నిర్వాకాల వల్లే పీపీపీ

ఐదేళ్ల పాలనలో అస్తవ్యస్త పరిపాలన, ఆర్థిక విధానాలతో రూ.10 లక్షలకు పైగా రుణ భారాన్ని వారసత్వంగా పొందిన కూటమి ప్రభుత్వం, ఆర్థిక ఆదాయం, వనరుల లభ్యత, నూతన వైద్య కళాశాలల నిర్మాణం, వార్షిక నిర్వహణ ఖర్చులను దృష్టిలో పెట్టుకొని తొమ్మిది ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో కొనసాగించడానికి నిర్ణయించిందని మంత్రి స్పష్టం చేశారు. పీపీపీ వల్ల వైద్య విద్య ఖర్చు పెరుగుతుందన్న జగన్‌రెడ్డి వ్యాఖ్యను మంత్రి దుయ్యబట్టారు.

నూతన వైద్య కళాశాలల నిర్మాణం కేవలం ప్రభుత్వ నిధులతో నిర్మించలేమని స్పష్టం చేసి, సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానమంటూ నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సగం సీట్ల వార్షిక ఫీజును రూ.10 లక్షలు మరియు రూ.20 లక్షలుగా నిర్ణయించిన మాజీ సీఎంకు పీపీపీని వ్యతిరేకించే నైతిక హక్కు లేదని మంత్రి స్పష్టం చేశారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కూడా పీపీపీ విధానంలోనే నడుస్తోందని, 2024-25 సంవత్సరానికి ప్రైవేట్ ఆసుపత్రులకు దాదాపు రూ.2,500 కోట్ల మేర ప్రభుత్వ చెల్లింపులు జరిగాయని, ఇది కూడా ప్రజా వ్యతిరేకమా అని జగన్‌రెడ్డిని మంత్రి నిలదీశారు. కూటమి పాలనలో ఈ పథకం కింద లబ్ధిదారుల సంఖ్య, ఉచిత వైద్య సేవల వ్యయం, సాలీనా నిధుల విడుదలలో 60 శాతం నుంచి 70 శాతం పెరుగుదల నమోదైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

చర్చకు సదా సిద్ధం

వైద్య రంగానికి సంబంధించి ఏ విషయంపైనైనా జగన్‌రెడ్డితోగాని, ఆయన సూచించిన ప్రతినిధులతోగాని చర్చించడానికి తాను సదా సిద్ధంగా ఉన్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తన లేఖలో జగన్‌రెడ్డికి స్పష్టం చేశారు.

ఏపీ అభివృద్ధికి పెట్టుబడులే చోదకశక్తి

- భోగాపురం విమానాశ్రయం ఎకనామిక్ ఇంజన్‌గా మారుతుంది: జీఎంఆర్ ఛైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు
- రూ.18 వేల కోట్లతో కియా ప్లాంట్ విస్తరణ.. 12 వేల మందికి పైగా ఉద్యోగాలు: కియా సీఈఓ గ్వాంగ్ లీ
- ఏపీ నా భాగ్యభూమి.. రక్షణ, మారిటైమ్ రంగాల్లో భారీ అవకాశాలు: సాగర్ డిఫెన్స్ సీఈఓ నికుంజ్ పరాశర్

విశాఖపట్నం (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని ప్రముఖ పారిశ్రామిక సంస్థల అధినేతలు అభిప్రాయపడ్డారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో జీఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు, కియా సీఈఓ, ఇండియా ఎండీ గ్వాంగ్ లీ, సాగర్ డిఫెన్స్ సీఈఓ నికుంజ్ పరాశర్ ప్రసంగించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న సహకారం, వివిధ రంగాల్లో భవిష్యత్ వృద్ధిపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

భోగాపురం ఎకనామిక్ ఇంజన్‌గా మారుతుంది

జీఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా నడిపిస్తోందన్నారు. భోగాపురం విమానాశ్రయం రాష్ట్రానికి ఒక ఎకనామిక్ ఇంజన్‌గా మారుతుందని పేర్కొన్నారు. గతంలో శంషాబాద్ విమానాశ్రయాన్ని నిర్మించాలన్న ఆలోచనతో ముందడుగు వేయడం వల్లే నేడు అది కీలకమైన మౌలిక వసతిగా ఎదిగిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి శంషాబాద్ విమానాశ్రయం ప్రధాన ఆదాయ వనరుగా నిలుస్తోందని తెలిపారు.

ఒక పెట్టుబడిదారుడిగా చెబుతున్నానంటూ.. ఆంధ్రప్రదేశ్‌లో కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాత్రమే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలవుతోందని ప్రశంసించారు. ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు జీఎంఆర్ గ్రూప్ రాష్ట్రంలో ఏరోసిటీని ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు.

రూ.18 వేల కోట్లతో కియా ప్లాంట్ విస్తరణ

కియా సీఈఓ, ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గ్వాంగ్ లీ మాట్లాడుతూ.. ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం విజయవంతం కావడానికి కియా ఒప్పందమే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఏటా నాలుగు లక్షల వాహనాలను ఉత్పత్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఆటోమొబైల్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి కియా తోడ్పడుతోందన్నారు. రాష్ట్రంలో తయారవుతున్న కార్లను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నామని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లకు అందించే లక్ష్యంతో కియా పనిచేస్తోందని వివరించారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా సుస్థిర ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుత ప్లాంట్‌ను విస్తరించి, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు రూ.18 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ విస్తరణ ద్వారా ప్రత్యక్షంగా 12 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌పై తమకున్న పూర్తి విశ్వాసంతోనే ఈ స్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చామని గ్వాంగ్ లీ స్పష్టం చేశారు.

ఏపీ నా భాగ్యభూమి

సాగర్ డిఫెన్స్ సీఈఓ నికుంజ్ పరాశర్ మాట్లాడుతూ.. మహారాష్ట్ర తన జన్మభూమి అయితే, ఆంధ్రప్రదేశ్ తన భాగ్యభూమి అని అభివర్ణించారు. రక్షణ రంగంలో తమ సంస్థ స్థానిక యువతను భాగస్వాములను చేస్తూ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా ముందుకు సాగుతోందన్నారు. మారిటైమ్ టెక్నాలజీ రంగంలో ఐదో పారిశ్రామిక విప్లవం రాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ చెబుతుంటారని, ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చామని వివరించారు. మత్స్యకారులు తీర ప్రాంతానికి నిజమైన రక్షకులని, వారి కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం ద్వారా సంపద సృష్టించవచ్చని నికుంజ్ పరాశర్ అభిప్రాయపడ్డారు.

జోన్ - 1
(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)
చైతన్యరథం

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



విజయనగరం (చైతన్యరథం): విజయనగరంలోని టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు 8 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. లబ్ధిదారులకు మంజూరైన రూ.7.13 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చంద్రబాబు ఆర్థిక చేయూత అందిస్తున్నారన్నారు. పేదల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నగరపాలక సంస్థ మేయర్ అవనాపు భార్గవి, నాయకులు విజయ్, రవి, మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శత్రుచర్ల విజయరామరాజు కన్నుమూత



విజయనగరం (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నేత శత్రుచర్ల విజయరామరాజు కన్నుమూశారు. విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శత్రుచర్ల తుదిశ్వాస విడిచారు. కొద్దిరోజులుగా విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మంత్రిగా శత్రుచర్ల విజయరామరాజు సేవలందించారు. 1978లో జనతా పార్టీ తరఫున నాగూరు ఎమ్మెల్యేగా తొలిసారి శత్రుచర్ల ఎన్నికయ్యారు. 1983, 1985లో కాంగ్రెస్ తరఫున నాగూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1989, 1991లో పార్వతీపురం ఎంపీగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1998లో టీడీపీ తరఫున పార్వతీపురం ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత 1999లో నాగూరు నుంచి మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో పార్వతీపురం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన శత్రుచర్ల వైఎస్ఆర్ మంత్రివర్గంలో అటవీ, పర్యావరణ మంత్రిగా పనిచేశారు. రోశయ్య మంత్రివర్గంలో రవాణాశాఖ మంత్రిగా సేవలందించారు. 2017లో టీడీపీ తరఫున శ్రీకాకుళం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

జీవీఎంసీ మేయర్‌గా ఎన్నికైన శ్రావణికి అభినందనలు తెలిపిన బుద్ధ నాగ జగదీష్



విశాఖపట్నం (చైతన్యరథం): జీవీఎంసీ మేయర్‌గా ఎన్నికైన ముక్కా శ్రావణిని విశాఖపట్నంలో వారి స్వగృహంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంకి ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించుకొని కూటమి ప్రభుత్వంపై ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో మనకు మీతో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను 98 మందిని గెలిపించిన ఓటర్ల నమ్మకాన్ని వమ్ము కాకుండా శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు ఎమ్మెల్సీలను కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని సమిష్టి నిర్ణయాలతో ముందుకు వెళ్లాలని శ్రావణికు నాగ జగదీష్ సూచనలు చేశారు.

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి మరో ముందడుగు..

● రెన్యూ సంస్థతో రూ.29,500 కోట్ల పెట్టుబడుల ఒప్పందం

● సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో ఏపీకి పెట్టుబడులు

: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక, పునరుత్పాదక ఇంధన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. రెన్యూ సంస్థ రాష్ట్రంలో మరో రెండు భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు రూ.29,500 కోట్ల పెట్టుబడులకు అంగీకారం తెలపడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి శుభపరిణామమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నంలో మంత్రి నారా లోకేష్, రెన్యూ సంస్థ ఛైర్మన్, సీఈవో సుమంత్ సిన్హా మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ పెట్టుబడులకు సంబంధించి ఒప్పందం కుదరడం రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక అనుకూల విధానాలకు నిదర్శనమన్నారు. ఇందులో భాగంగా 2 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, గ్రీన్ అమ్మోనియా, ఈ-ఫ్యూయల్ ప్రాజెక్టుకు రూ.17,000 కోట్లు పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఇప్పటికే రెన్యూ సంస్థ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో విండ్, సోలార్, హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టులను నిర్వహిస్తుండగా, గుంతకల్లులో రూ.22 వేల కోట్లతో భారీ హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టును నిర్మిస్తోందని పేర్కొన్నారు.

విశాఖ సీఐఐ సమ్మిట్‌లో సందడి... పారిశ్రామికవేత్తల ఆవిష్కరణల పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో ఘనంగా జరుగుతున్న 31వ సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ 2026లో భాగంగా ఏర్పాటు చేసిన "మీట్ ది ఆంధ్రప్రెన్యూర్స్" స్టాళ్లను రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎస్ఆరా సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఒక్కో స్టాల్లో ప్రదర్శించిన వినూత్న ఉత్పత్తుల గురించి ఆరా తీశారు. వారి నూతన ఆవిష్కరణలు, వ్యాపార విస్తరణకు భవిష్యత్తులో ఉన్న అవకాశాలపై పారిశ్రామికవేత్తలతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ ప్రదర్శనలో మొత్తం తొమ్మిది వివిధ విభాగాల్లో పలువురు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి చూపించారు. ఇందులో ప్రెసిషన్ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్ సొల్యూషన్స్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, మెటీరియల్ అండ్ మొబిలిటీ సొల్యూషన్స్, అలాగే ఆర్టీఐహెచ్ ఇన్నోవేటర్స్ అరేనా విభాగాలు సమ్మిట్కు వచ్చే సందర్శకులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా అగ్రి-టెక్ అండ్ సర్క్యులర్ ఎకానమీ, ఎసెచిజీ అండ్ మహిళా నేతృత్వంలోని సంస్థలు, ఫార్మా అండ్ మెడ్-టెక్, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాల్లో మహిళా పారిశ్రామికవేత్తలతో పాటు ఎంతోమంది యువ పారిశ్రామికవేత్తలు తమ సరికొత్త ఉత్పత్తులను ప్రదర్శించి సత్తా చాటారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టేస్టింగ్ కార్నర్లో అరకు కాఫీ, ఆత్రేయపురం పూతరేకులు, వివిధ రకాల సాంప్రదాయ ఆంధ్ర రుచులు సమ్మిట్ కు విచ్చేసిన దేశవిదేశీ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లోని ఎంఎస్ఎంఈ రంగమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అసలైన వెన్నెముక అని కొనియాడారు. చిన్న పరిశ్రమలకు ప్రపంచ స్థాయి మార్కెట్ సదుపాయం, అధునాతన సాంకేతికత, తగిన పెట్టుబడులు అందించడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పెద్ద పరిశ్రమలతో చిన్న పరిశ్రమలు భాగస్వామ్యం పంచుకునేలా రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు.

దేశంలోని రైతులు, చిన్న వ్యాపారులకు శుభవార్త... కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



అమరాతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని రైతులు, చిన్న వ్యాపారులకు శుభవార్త చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఢిల్లీలో బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఇందులో ప్రధానంగా దేశంలోని రైతులకు, చిరు వ్యాపారులకు ఊరట కలిగించేలా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పశ్చిమాసియా సంక్షోభంలో అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయంగా రైతులపై అదనపు భారం పడకుండా కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రబీ పంటల సాగు కోసం ఎరువుల సబ్సిడీ రూపంలో ఏకంగా రూ.62,370 కోట్లు కేటాయించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 రబీ సీజన్ తో పోల్చితే ఇది ఏకంగా 64శాతం అధికం. 2025-26 రబీలో ఎరువుల రాయితీ కోసం రూ.37,952 కోట్లు కేటాయించగా.. ఇప్పుడు అదనంగా మరో రూ.24,418 కోట్లు కేటాయించారు.

రబీ సీజన్‌కు ఎరువులపై సబ్సిడీ 2027 మార్చి 31వరకు అమల్లో ఉంటుంది. దీనికింద కిలో నైట్రోజన్‌కు రూ.94.21, పాస్ఫరస్‌కు రూ.66.11, పొటాషియంకు రూ.2.38, సల్ఫర్ రూ.10.42 చొప్పున సబ్సిడీ అందజేస్తారు. 50 కిలోల డీఏపీ బస్తాను రూ.1,350కే అందించనున్నారు. రైతులకు తక్కువ ధరలకు ఎరువులు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా అక్టోబర్ నుంచి మార్చి వరకు రబీ పంటల సాగు జరుగుతుంది. ఈ సమయంలో రైతులు గోధుమలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు తదితర పంటలను సాగు చేస్తారు. వీటి సాగుకు అవసరమైన డీఏపీ, ఎన్‌పీకే వంటి ఎరువులను రైతులకు అందుబాటు ధరల్లో అందించేందుకు ప్రభుత్వం ఈ సబ్సిడీని ప్రకటించింది. మరోవైపు కేంద్ర కేబినెట్ మొత్తం రూ.77వేల కోట్ల విలువైన పథకాలకు సమ్మతి తెలిపింది. ఇందులో చిన్న వ్యాపారులకు రుణాలు సులభంగా అందేలా ప్రధానమంత్రి ముద్ర యోజన కింద రూ.5,000 కోట్ల రుణ హామీ నిధికి కూడా ఆమోదం తెలిపింది.

ఏపీలోని పేదవర్గాల ప్రజలకు శుభవార్త... సర్కార్ కీలక నిర్ణయం



అమరావతి (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. ఎల్ నినో ప్రభావంతో ఈ సంవత్సరం వరిసాగు విస్తీర్ణం తగ్గింది.. దీంతో ధాన్యం దిగుబడులు గణనీయంగా తగ్గాయి. దీంతో బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. పలు బ్రాండ్లకు సంబంధించి 26 కేజీల బియ్యం బ్యాగ్ ధర రూ. 1700 నుంచి రూ. 1800 వరకు విక్రయాలు చేస్తున్నారు. దీంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు బియ్యం కొనుగోళ్లు ఆర్థికంగా భారంగా మారాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆయా వర్గాల ప్రజలకు భారీ ఊరట లభించినట్లయింది. బియ్యం ధరలు పెరగడంతో పేదలు, మధ్యతరగతి వర్గాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ నేపథ్యంలో సామాన్యులపై ఆర్థిక భారం తగ్గించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బియ్యం ధరల భారం తగ్గించేందుకు ధరణి పేరుతో తక్కువ ధరకే బియ్యాన్ని అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు బియ్యం అందిస్తున్నారు.పథకాలు చూడండి

బియ్యం విక్రయించేందుకు ప్రత్యేక కేంద్రాలు

రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బియ్యం విక్రయించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం లభిస్తుండటంతో ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఆధార్ కార్డు తదితర ఆధారాలతో ధరణి బియ్యం అవసరమయ్యే లబ్ధిదారులను గుర్తించారు. ప్రతి రేషన్ కార్డుదారుడికి పారదర్శకంగా అందిస్తున్నారు. ఇందులో ఆర్ఎన్ఆర్, కేఎన్ఎం రకాలను కిలో రూ.50 చొప్పున 26 కిలోల బస్తాను రూ.1,300కు, బీపీటీ రకం కిలో రూ.49 చొప్పున 26 కిలోల బస్తాను రూ.1,274కు విక్రయిస్తున్నారు. ధరణి బియ్యం బస్తా తీసుకునేవారి పేరు, ఆధార్, మొబైల్ నంబర్లను నమోదు చేస్తారు. రేషన్ కార్డు ఉన్న వారందరికీ ధరణి బియ్యం అందిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ధరణి పేరుతో ప్రభుత్వం విక్రయిస్తున్న బియ్యానికి డిమాండ్ పెరిగింది. భారీ సంఖ్యలో లబ్ధిదారులు బియ్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. గుంటూరు జిల్లాలో దాదాపు 5వేల మంది ప్రజలు 1170 క్వింటాళ్ల బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు బియ్యం హోల్‌సేల్ షాపుల దగ్గర ధరల పట్టికను ప్రదర్శించాలని అధికారులు ఆదేశించారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

ప్రతి మహిళ సమస్యలు లేకుండా ఉండాలన్నదే మా లక్ష్యం: ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ప్రతి మహిళ సమస్యలు లేకుండా ఆనందంగా ఉండడమే లక్ష్యంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన 'మహిళా గ్రీవెన్స్' కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మహిళల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి గురువారం నియోజకవర్గ కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్‌ను నిర్విరామంగా నిర్వహిస్తున్నామని, మహిళలు ఎంతో స్వేచ్ఛగా కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను చెప్పుకుని, పరిష్కారం పొందుతుండటం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఒక మహిళా ఎమ్మెల్యేగా తోటి మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి ఒక పరిష్కార మార్గం చూపించడం అత్యంత సంతృప్తికరమైన పనిగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రీవెన్స్‌లో భాగంగా ఈరోజు ఆర్థికంగా నష్టపోయిన, మోసపోయిన మహిళల కేసులు ఎక్కువగా వెలుగులోకి వచ్చాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తెలియని వ్యక్తులతో పరిచయాలు ఉన్నప్పటికీ, ఆర్థిక లావాదేవీల విషయంలో మహిళలు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎవరి మాటలో నమ్మి మోసపోయి, తద్వారా కుటుంబం ఇబ్బందుల పాలు కాకుండా ప్రతి మహిళా జాగ్రత్తగా ఆలోచించాలని హితవు పలికారు. అలాగే, నియోజకవర్గంలోని కొన్ని కొత్త ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వసతుల కల్పన, మరికొన్ని ప్రాంతాల్లో మంచినీటి సమస్యలపై మహిళలు అర్జీలు అందించారని తెలిపారు. వీటితో పాటు పోలీస్ స్టేషన్ కేసులు, విద్యార్థుల సర్టిఫికెట్ల సంబంధిత సమస్యలు కూడా తన దృష్టికి వచ్చాయన్నారు. ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించినట్లు వెల్లడించారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : వై.వీ.బీ



ఉమ్మూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్‌కి, లోకేష్ బాబుకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రజానీకానికి టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కంకిపాడు మండల జడ్పీటీసీగా గెలుపొందిన దండమూడి పూజిత, పెదవోగిరాల సెగ్మెంట్ ఎంపీటీసీగా గెలుపొందిన చాగంటి నాగలక్ష్మి గార్లు రాజేంద్రప్రసాద్... మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. తదుపరి గెలుపొందిన అభ్యర్థులకు అభినందనలు తెలిపి, వారిని సత్కరించి "ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకొని వారికి సేవ చేయాలన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ కూటమి పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, మన బిడ్డల భవిష్యత్తుకు మంచి జరుగుతోందని నమ్మకంతో ప్రజలు కూటమి అభ్యర్థులను ఇంత పెద్ద ఎత్తున గెలిపించడం జరిగిందని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబుకు, ప్రభుత్వానికి అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించిన రాష్ట్ర ప్రజలందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని" రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ చేదుర్తి పాటి ప్రవీణ్, కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి, తెదేపా నాయకులు జంపన వీర శ్రీనివాస్, సయ్యద్ అజ్మతుల్లా, షాదీ ఖానా చైర్మన్, మాజీ చైర్మన్ ఖుద్దూస్, 13వ వార్డు కౌన్సిలర్ బొర్రా సుబ్బారావు, చాగంటి పోతిరెడ్డి, చలపాటి శ్రీను, జంపాన నరసింహారావు, సలీం, రసూల్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో అక్వాన్ తుఫాన్

అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో మరో తుఫాను ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అర్ణబ్, మురసు తుఫానుల తర్వాత ఇప్పుడు 'అక్వాన్' పేరుతో మరో తుఫాన్ రూపుదిద్దుకునే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ చెబుతోంది. అక్వాన్ తుఫాన్ పూర్తి స్థాయిలో ఏర్పడే విషయంలో ఇంకా స్పష్టత రాలేదని.. మరో మూడు, నాలుగు రోజుల్లో క్లారిటీ వస్తుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడితే దానికి అక్వాన్ అనే పేరు పెడతారని.. ఈ పేరును ఇరాన్ ప్రతిపాదించినట్లు వివరించింది భాతర వాతావరణ శాఖ. 2026, నవంబర్ 13వ తేదీ నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ అల్పపీడనం వాయుగుండంగా మారిన.. ఆ తర్వాత తుఫాన్‌గా మారుతుందా అనేది 15వ తేదీ నాటికి స్పష్టత వస్తుందని.. తుఫాన్ ఏర్పడితే మాత్రం దానికి అక్వాన్ అనే పేరు ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

వల్లభనేని వంశీకి యార్లగడ్డ సవాల్... గెలిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా

- **స్థానిక జడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు సిద్ధమా?**

గన్నవరం (చైతన్యరథం): స్థానిక జడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు సిద్ధమా? అని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి గన్నవరం ఎమ్మెల్యే, టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావ్ సవాల్ చేశారు. నువ్వే నేరుగా టీడీపీ అభ్యర్థిపై జడ్పీటీసీగా పోటీకి దిగాలని సదరు మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. ఈ ఎన్నికల్లో నువ్వు గెలిస్తే.. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. రాజకీయాలు కూడా వదిలేస్తానని స్పష్టం చేశారు. పరిషత్ ఎన్నికల్లో గన్నవరంలో వైసీపీ అభ్యర్థి జడ్పీటీసీ గెలుపు నేపథ్యంలో ఆ పార్టీ స్థానిక నేత వల్లభనేని వంశీ అనుసరిస్తున్న వైఖరిపై మండిపడ్డారు. గురువారం గన్నవరంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నోటికి వచ్చినట్లు మాట్లాడారంటూ వల్లభనేని వంశీపై నిప్పులు చెరిగారు. టీడీపీలో గెలిచి.. వైసీపీలోకి దూకిన నువ్వా నీతులు చెప్పేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నవరం వైసీపీ ఇన్‌ఛార్జ్ పదవి కోసం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు భార్యను దూషించిన చరిత్ర నీదంటూ నిప్పులు చెరిగారు.

రాజకీయ ప్రత్యర్థులకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ వార్నింగ్

మొన్న ప్రజలు నీకు బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారని వ్యంగ్యంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ అన్నారు. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న నువ్వు ఇప్పుడు ఒక్క గెలుపుతో రంకెలు వేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదృష్టవశాత్తు గెలిచినందుకు సంబరాలు అంటున్నావని తెలిపారు. మొత్తంగా గన్నవరం నియోజకవర్గంలో చూస్తే కూటమికే ఎక్కువ శాతం ఓట్లు వచ్చాయని వివరించారు. మీ లాగా తాను డబ్బులు ఉన్నవారికి సీట్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. బూత్ ఏజెంట్ సతీమణికి ఎంపీపీగా అవకాశం ఇచ్చానని పేర్కొన్నారు. అలాగే నగదు లేని నలుగురిని ఎంపీపీలు చేశానని చెప్పారు. తాను ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానని... తన సొంత డబ్బునే ఖర్చు పెడుతున్నానని వివరించారు. మాజీ ఎమ్మెల్యే హైదరాబాద్‌లో ఉంటూ.. ఐదు నెలలకి



ఒకసారి గన్నవరం నియోజకవర్గానికి వచ్చే వారని అన్నారు. తనపై సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లుగా ట్రోలింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది యూట్యూబర్లు ఫోన్ పేలు, డైమండ్ రింగ్‌లు తీసుకుంటున్నారని తెలిపారు. అక్రమ మైనింగ్ చేసి కోట్ల రూపాయిలు దోచిన కంట్రిబ్యూటర్లు కూడా ఉన్నారని చెప్పారు. తప్పు చేయకుండా తన ఆత్మగౌరవం దెబ్బ తీస్తే చూస్తూ ఊరుకోనంటూ రాజకీయ ప్రత్యర్థులకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ వార్నింగ్ ఇచ్చారు. గన్నవరంలో జడ్పీటీసీ ఓటమిపై అధిష్టానం తనపై చర్యలు అంటూ రాస్తున్నారంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాను ఎప్పుడూ తప్పు చేయలేదు, కుట్రలు చేయలేదు, దందాలు చేయలేదని స్పష్టం చేశారు.

చంద్రబాబు ఆలోచన మరో పారిశ్రామిక విప్లవానికి నాంది పలకనుంది

- **చంద్రబాబు దార్శనికత, అనుభవాల నుంచి పుట్టిన మరో వినూత్న ఆలోచనే పెట్టుబడుల భద్రతకు ప్రత్యేక చట్టం**
- **ఈ చట్టం అమల్లోకి వస్తే దేశ పారిశ్రామిక, ఆర్థిక పురోగతి ప్రపంచాన్నే అబ్బురపరుస్తుంది : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట (చైతన్యరథం): "పెట్టుబడుల భద్రతకు ప్రత్యేక చట్టం' ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, అనుభవాల నుంచి పుట్టిన మరో వినూత్న ఆలోచన. ఆయనలోని అభివృద్ధి కాంక్ష, ప్రగతిశీల భావజాలానికి ప్రత్యక్ష నిదర్శనం. విశాఖ భాగస్వామ్య సదస్సు (సీఐఐ సమ్మిట్) వేదిక సాక్షిగా ముఖ్యమంత్రి మరో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికారు.

ఆయన ఆలోచన కార్యరూపం దాలిస్తే, ప్రపంచమే అబ్బురపడేలా

భారత పారిశ్రామిక ప్రగతి, మరే దేశానికీ సాధ్యం కాని విధంగా దూసుకెళ్తుంది. కేంద్రం ప్రభుత్వం తక్షణమే ఈ చట్టాన్ని అమల్లోకి తేవాలి. ఈ చట్టం వల్ల దేశ ఆర్థిక, పారిశ్రామిక, ఉపాధి రంగాలు జెట్ స్పీడ్‌తో పురోగమిస్తాయి. ప్రభుత్వాలు మారినా, ఒప్పందాలు, ప్రోత్సాహకాలు, అనుమతులు యథావిధిగా కొనసాగుతాయి. దాంతో పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు నిజమైన భద్రత, భరోసా లభిస్తాయి. దాంతో వారు తమ ఆలోచనలు, పెట్టుబడుల విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. వ్యాపార, వాణిజ్య కార్యకలాపాల విస్తరణతో పారిశ్రామిక వృద్ధి పెరిగి, స్థానిక వ్యాపారాలు ఊపందుకొని, యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి పెట్టుబడిదారుల్లో నమ్మకం, వారి పెట్టుబడులకు సరైన భద్రత కల్పించడమనేది పాలకులు, ప్రభుత్వాల కనీస బాధ్యతగా మారాలి. తమ పెట్టుబడులు, వ్యాపారాలు, సంస్థలకు రక్షణ లేనందునే 2019-24 మధ్య ఏపీలో పారిశ్రామిక వేత్తలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దాంతో ఆనాడు రాష్ట్రం లక్షల కోట్ల ఆదాయాన్ని, వేలాది ఉపాధి అవకాశాల్ని కోల్పోయి, పొరుగు రాష్ట్రాల చేతిలో అవహేళనలు, అవమానాలు ఎదుర్కొంది. భరోసా స్థానంలో భయాన్ని పెంచిన జగన్ ఏకపక్ష నిర్ణయాలు, రాష్ట్ర ఆర్థికరంగాన్ని, ప్రజల జీవన ప్రమాణాల్ని, యువత ఉపాధిని దిగజార్చాయి. గత పాలకుల విధ్వంసం, విధానపరమైన అస్థిరత రాష్ట్రానికి చేసిన నష్టం ఎప్పటికీ పూడ్చలేనిది. ఆనాటి నష్టంతో రాష్ట్రంలో ఉపాధి కరవై,, ఉద్యోగాలు దొరక్క యువత తీవ్ర మానసిక వేదన



అనుభవించి, బలవన్మరణాలకు పాల్పడ్డారు. పెట్టుబడుల్ని తరిమేసి, రాష్ట్రాన్ని తిరోగమన బాట పట్టించిన వైసీపీ ప్రభుత్వ, అవినీతి పాలకుల అంధకార పాలన ఏపీని 30 ఏళ్లు వెనక్కు నెట్టింది. 2014-19లో టీడీపీ ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి ఒప్పందాల్ని పున:సమీక్షల పేరుతో రద్దు చేసిన జగన్ ప్రభుత్వం రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. ప్రభుత్వాలు, పాలకులు మారినప్పుడల్లా పాలసీలు, నిర్ణయాలు మారడమనే అనాలోచిత, విధానం దేశ పారిశ్రామిక ప్రగతికి, ఆర్థిక వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిదే." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం : తూర్పు ఎమ్మెల్యే నసీర్

- **పీ ఫోర్ ద్వారా పేదలకు మేలు జరిగేలా కార్యక్రమాలు**
- **మహిళకు కుట్టు మిషన్ అందజేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో మహిళకు ఎమ్మెల్యే నసీర్ కుట్టుమిషన్ అందజేశారు. నియోజకవర్గంలోని 11వ వార్డుకు చెందిన షేక్ . షకీరా గతంలో తనకు స్వయ ఉపాధి కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే నసీర్ కు వినతిపత్రం అందజేశారు. పీ ఫోర్ కార్యక్రమం ద్వారా ఆమెకు సహకారం అందిస్తానని అప్పట్లో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ మేరకు షేక్ షకీరాకు కుట్టుమిషన్ అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ ఫోర్ పథకం ద్వారా మహిళలకు స్వయం ఆర్థిక అభివృద్ధి సాధించేలా చేయూత అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పీ ఫోర్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు జరిగేలా సీఎం చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. దాతల సహకారం ద్వారా పేదల జీవనోపాధికి కృషి చేస్తున్నామని చెప్పారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు

అధికారులకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశం



గిద్దలూరు (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, వార్డు ప్రతినిధులతో సమావేశమైన ఎమ్మెల్యే పట్టణంలోని ప్రస్తుత నీటి సరఫరా పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్య పరిష్కారానికి చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ట్యాంకర్ల ద్వారా జరుగుతున్న నీటి సరఫరా, అందుబాటులో ఉన్న నీటి వనరులు, పనిచేయని బోర్లు, వాటి మరమ్మతుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పరిష్కారానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సంబంధిత మంత్రితో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నిరంతరం నీటిని సరఫరా చేయాలని, మరమ్మతులకు గురైన బోర్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని, నీటి సరఫరా విషయంలో వార్డుల వారీగా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజల తాగునీటి అవసరాలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని శాసన సభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రమణ బాబు, అధికారులు, వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

కావలిలో వైసీపీ ఖాళీ : టీడీపీలోకి భారీగా వలసలు..!

పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి (చైతన్యరథం): కావలి పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నాయకత్వంపై నమ్మకంతో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం కావలి పట్టణం కొత్త 44వ వార్డుకు చెందిన సుమారు 20 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. వార్డుల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పనితీరు, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం నచ్చే తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కొత్తగా చేరిన కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తుపానును తట్టుకుని.. అన్నదాతను ఆదుకుని..!

ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చేసిన సాగుతో సత్ఫలితాలు



ఒంగోలు (చైతన్యరథం) ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పీఎండీఎస్, ఘన, ద్రవ, జీవామృతాల కషాయాలు వాడిన పంటలు ఇటీవల సంభవించిన తుఫాన్ తీవ్రతకు తట్టుకొని నిలబడ్డాయి. అదేసమయంలో పురుగుమందులు, రసాయన ఎరువులు వాడిన పంట పొలాలు నేలమట్టమయ్యాయి. ఈనెల 3న మురసు తుఫాన్ ప్రభావంతో గంటకు 100-110కి.మీ వేగంతో పెనుగాలులు వీచాయి. దీంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. అయితే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసిన మిర్చి, వరి తుఫాన్ ప్రభావాన్ని తట్టుకొని నిలకడగా ఉన్నాయి. ప్రకృతి వ్యవసాయం, రసాయన వ్యవసాయ క్షేత్రాల మధ్య పంటల విషయంలో స్పష్టమైన వ్యత్యాసం క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడైందని ప్రకృతి వ్యవసాయ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ద్రవ జీవామృతం, ఘన. జీవామృతం, పంటల వైవిద్యాన్ని ప్రోత్సహించే పీఎంజీఎస్ వంటి పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యాన్ని, పంటల ఆరోగ్యం మెరుగుపడిందని ఆమె చెప్పారు. ఈ పద్ధతులు పంటల స్థిరత్వాన్ని, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని ఆమె చెప్పారు. వాతావరణ మార్పులు, తుఫాన్‌లు, భారీ వర్షాలు, వ్యవసాయ రంగానికి సవాళ్లుగా మారుతున్న తరుణంలో ముండ్లమూరు, అద్దంకి మండలాలలోని ఈ క్షేత్రస్థాయి ఉదాహరణలు ప్రకృతి వ్యవసాయ పంటల నిలకడను చాటిచెబుతున్నాయి. రైతులకు పంట నష్టాలను తగ్గించుకునే స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రకృతి వ్యవసాయంపై మరింత నమ్మకాన్ని, భరోసాను కల్పిస్తున్నాయి.



ప్రజాభిమానమే విజయానికి చిరునామా

టీడీపీ శ్రేణులతో సుగవాసి ప్రసాద్ బాబు

గాలివీడు (చైతన్యరథం): జడ్పీటీసీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయిలో రికార్డు స్థాయి మెజారిటీతో చారిత్రాత్మక విజయం సాధించిన రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు గురువారం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ విజయం ఒక్క వ్యక్తిది కాదని, గాలివీడు ప్రజల ఆశీస్సులు, పార్టీ శ్రేణుల కష్టానికి దక్కిన అపూర్వ విజయమని పేర్కొన్నారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. వారి అభినందనలు స్వీకరించిన ప్రసాద్ బాబు, తనపై నమ్మకం ఉంచి ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, నిరంతర ప్రజాసేవే తన ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. పదవితో బాధ్యత పెరుగుతుందన్నారు. విజయంతో ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. ప్రజాభిమానంతో సేవా ప్రస్థానం మరింత ముందుకు సాగాల్సి ఉందన్నారు.



ఘనంగా మాగుంట పుట్టినరోజు వేడుకలు

పాల్గొన్న అభిమానులు, టీడీపీ శ్రేణులు

ఒంగోలు (చైతన్యరథం): యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. స్థానిక నాయకులు తాతా ప్రసాద్, బెల్లం సత్యం, కుప్పా రంగ సాయి, ఆత్మ గురు బ్రహ్మయ్య, నాదెండ్ల సుధాకర్, ఆళ్ల శ్రీనివాస రావు , 43వ డివిజన్ కార్పొరేటర్ రాజేష్, జయవారం కృష్ణా రెడ్డి, మహిళా నాయకురాళుచెరుకూరి ఆదిలక్ష్మీ, పుష్పలత మాగుంట అభిమానులు పాల్గొన్నారు.

ప్రమాదాలను మనోధైర్యంతో ఎదుర్కోవాలి

మహానంది (చైతన్యరథం): అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు మనోధైర్యంతో ఎదుర్కోవాలని ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి శంకర ప్రసాద్ సూచించారు. బుధవారం మహానంది క్షేత్రంలో ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా అగ్ని మాపక శాఖ, పోలీస్ శాఖలు సంయుక్తంగా భక్తులకు ఆకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర ఘటనలు జరిగినప్పుడు వెంటనే తీసుకోవాల్సిన ప్రతి చర్యలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా పుణ్య క్షేత్రాల్లో భక్తుల రద్దీ సమయంలో తోపులాటలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వ్యవహరించాల్సిన పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి రఘునాథ్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఏఈఓ మధు, ఎస్ఐ శివాంజల్, వైద్యాధికారి భగవాన్‌దాస్, ఎంపీహెచ్ఈవో ఉసేన్‌రెడ్డి, పర్యవేక్షకుడు నీలకంఠరాజు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



కపిల తీర్థంలో సుబ్రహ్మణ్యస్వామి హోమం ప్రారంభం



తిరుమల (చైతన్యరథం): తిరుపతిలోని కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో నెల రోజుల పాటు నిర్వహించే కార్తీక మాస హోమ మహోత్సవాల్లో భాగంగా గురువారం సుబ్రహ్మణ్యస్వామి వారి హోమం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యాగశాలలో విశేష పూజలు, హోమం, లఘు పూర్ణాహుతి, నివేదన, హారతి కార్యక్రమం నిర్వహించారు.. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు హోమం, సహస్ర నామార్చన, విశేష దీపారాధన నిర్వహించారు. శుక్రవారం హోమం కొనసాగనుంది. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో కుమారి దేవి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



నూరేళ్ల కలల సాకారం

ఎమ్మెల్యే అమిలినేని చొరవతో తరలి వచ్చిన కృష్ణా జలాలు

కళ్యాణదుర్గం (చైతన్యరథం): అన్నదాత కంట్లో ఆనందం చూడాలన్న సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకును కేవలం పది రోజుల్లోనే తమ సంస్థ ఎస్సార్సీ సహకారంతో పూర్తి చేసి కృష్ణా జలాలను కళ్యాణదుర్గం నేలను చాపిరి చెరువును ముద్దాడేలా చేసిన ఘనత అమిలినేని సురేంద్ర బాబుకు దక్కుతుంది..వందేళ్లుగా కృష్ణా జలాల కోసం ఎదురుచూసిన ఈ ప్రాంత ప్రజల కోరికను తీర్చి ఈ ప్రాంత ప్రజలకు అపరభగీంథుడు అనిపించుకున్నారు. గురువారం పండుగ వాతావరణంలో మహిళలు, గ్రామస్థులు ఊరేగింపుగా వెళ్లిచాపిరి చెరువు వద్ద మరువ పారుతున్న కృష్ణా జలాలకు జలహారతి ఇచ్చారు.



తితిదే అభిప్రాయ సేకరణ వ్యవస్థ పనితీరుపై సమీక్ష

తిరుమల (చైతన్యరథం): తితిదే అభిప్రాయ సేకరణ వ్యవస్థ పనితీరు, భక్తుల నుంచి అందుతున్న అభిప్రాయాలు, ఫిర్యాదుల పరిష్కారంపై బుధవారం తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు తితిదే సేవలపై భక్తుల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు సేకరించి, వాటి ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్నప్రసాదం కేంద్రంలో భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు రిసెప్షన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి, విద్యుత్ పొదుపుపై భక్తులకు అవగాహన కల్పిస్తూ, వనరులు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి సముదాయాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలతోపాటు పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. నందకం యాప్ పనితీరును



ప్రతిరోజూ నిరంతరం పర్యవేక్షించాలని, యాప్లో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే 24 గంటల్లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లగేజీ కౌంటర్ల వద్ద భక్తుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా సీసీటీవీ కెమెరాలు, ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల అభిప్రాయాలు, సూచనలను ఎప్పటికప్పుడు పరిగణనలోకి తీసుకుంటూ తితిదే సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు ఈవో తెలిపారు.

మల్లన్నకు విరాళాల వెల్లువ



శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం అమలు చేసే పలు సేవా పథకాలకు భక్తులు విరాళాలు సమర్పించారు. బుధవారం హైదరాబాద్కు చెందిన కేఆర్ సుధారకర్రావు దంపతులు అన్నప్రసాద వితరణకు రూ.1,00,001, గోసంరక్షణ పథకానికి రూ.1,00,001, ప్రాణదాన ట్రస్టుకు రూ.1,00,001ల చెక్కును అందజేశారు. అలాగే ఒంగోలుకు చెందిన బి.శ్రీనివాసరావు కుటుంబసభ్యులతో కలిసి అన్న ప్రసాద వితరణ కోసం 1,00,000 రూపాయల చెక్కును విరాళంగా ఆలయ పర్యవేక్షకుడు శివప్రసాద్కు అందజేశారు. దాతలకు దేవస్థానం వారు స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు కల్పించి ప్రసాదాలు, శేషవస్త్రాలతో పాటు రసీదు అందజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి సేవలు విస్తృతం

ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వెల్లడి

ఆదోని (చైతన్యరథం): ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి సేవలను విస్తృతం చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. గురువారం ఆసుపత్రి ఆవరణంలో రూ.98 లక్షలతో నిర్మించిన అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, ఆర్వో నీటి ప్లాంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదోని వైద్య కళాశాలను పీపీపీ విధానంలో కాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆస్పత్రిలో వైద్యుల కొరత, అత్యాధునిక వైద్య సేవలు, సమస్యలపై అధికారులు నివేదించినట్లు తెలిపారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఇందుకోసం ఆస్పత్రి పడకల స్థాయితో పాటు సామర్థ్యాన్ని పెంచామని, దీనిపై త్వరలో సానుకూల ప్రకటన వస్తుందన్నారు. అనంతరం ఆసుపత్రిని పరిశీలించి, రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగరాజు, వైద్యులు పద్మ కుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



ఘనంగా కూటమి విజయోత్సవ ర్యాలీ

పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర (చైతన్యరథం): నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో క్లీన్స్వీప్ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో కూటమి నాయకులు శ్రేణులు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోనూ కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించి కైవసం చేసుకున్న ఆనందంలో గురువారం ఈ ర్యాలీ చేపట్టారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి జ్యోతిరావు ఫూలే సర్కిల్ వరకు సాగిన ఈ భారీ విజయోత్సవ ర్యాలీకి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్ గుండుమల శారద రాధాకృష్ణ, కుంచిటి కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, అన్ని మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ గురుమూర్తి మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్ మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజా మాజీ మార్కెట్ చైర్మన్ ఓబులేసులు, కూటమి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేశారు.





సునీతా విలియమ్స్‌కు

అమెరికాలో అరుదైన గౌరవం

వెటరన్స్ డే పరేడ్‌కు గ్రాండ్ మార్షల్‌గా సారథ్యం

న్యూయార్క్: భారత సంతతికి చెందిన ప్రముఖ మహిళా వ్యోమగామి, అమెరికా నౌకాదళ విశ్రాంత కెప్టెన్ సునీతా విలియమ్స్‌కు అమెరికాలో అరుదైన గౌరవం లభించింది. న్యూయార్క్ నగరంలోని మన్‌హట్టన్ ఫిఫ్త్ అవెన్యూలో ఇటీవల నిర్వహించిన 107వ వార్షిక 'వెటరన్స్ డే పరేడ్'కు ఆమె గ్రాండ్ మార్షల్‌గా వ్యవహరించి ముందుండి నడిపించారు. అమెరికా మాజీ సైనికుల విశిష్ట సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పరేడ్‌లో దాదాపు 20వేల మంది పాల్గొన్నారు.

గర్వంగా ఉంది: సునీతా విలియమ్స్

ఈ సందర్భంగా సునీతా విలియమ్స్ మాట్లాడుతూ... అమెరికా నౌకాదళంలో పనిచేసిన అనుభవం తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిందని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. దేశం కోసం సేవలందించిన మాజీ సైనికులను గౌరవించే ఈ మహత్తర కార్యక్రమానికి నాయకత్వం వహించే అవకాశం రావడం ఎంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. నాసాలో చేరకముందు సునీత అమెరికా నౌకాదళంలో కెప్టెన్‌గా, టెస్ట్ పైలట్‌గా సేవలందించారు. అనంతరం వ్యోమగామిగా మూడుసార్లు అంతరిక్ష యాత్రలు చేసి మొత్తం 608 రోజులు రోదసిలో గడిపారు. అంతే కాకుండా తొమ్మిదిసార్లు స్పేస్‌వాక్ చేసి 62 గంటలకు పైగా అంతరిక్షంలో నడిచిన మహిళా వ్యోమగామిగా అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నారు.



తెలుగు సమాజ ప్రగతికి కొత్త దిశ

2029 విజయమే లక్ష్యంగా ప్రవాసాంధ్రుల సంకల్పం

కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్‌తో టీడీఎఫ్, ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధుల భేటీ

దోహా (ఖతార్): తెలుగు సమాజ అభ్యున్నతి, సాంస్కృతిక పరిరక్షణతో పాటు 2029 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా ప్రవాసాంధ్రులు నూతన కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో 'తెలుగు డయాస్పోరా ఫెడరేషన్' (TDF), 'ఎన్నారై టీడీపీ ఖతార్' (NRI TDP Qatar) ప్రతినిధుల బృందం కీలక భేటీ నిర్వహించింది. ఈ సమావేశంలో తెలుగు సమాజ ఐక్యత, విద్య, సాంకేతిక అభివృద్ధి, ప్రవాసాంధ్రుల సంక్షేమం, 2029 ఎన్నికల భవిష్యత్ వ్యూహాలపై నేతలు విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఎన్నారై టీడీపీ ఖతార్ బృందం 'రాజకీయ అవగాహన, క్షేత్రస్థాయి నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం' పేరుతో రూపొందించిన వినూత్న ప్రతిపాదనను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు సమర్పించింది. ప్రజల్లో రాజకీయ అవగాహన పెంపొందించడం, పార్టీ సిద్ధాంతాలపై స్పష్టత కల్పించడం, క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేయడం లక్ష్యంగా దీనిని తీర్చిదిద్దారు. ఈ ప్రతిపాదనను పరిశీలించిన కేంద్ర మంత్రి... బృందాన్ని అభినందిస్తూ విలువైన సూచనలు, సానుకూల మార్గదర్శకత్వం అందించారు. అనంతరం ఈ నివేదికను ఎన్నారై టీడీపీ గ్లోబల్ టీమ్ సభ్యులకు కూడా అందజేశారు.

మరోవైపు, తెలుగు డయాస్పోరా ఫెడరేషన్ (TDF) భవిష్యత్ కార్యాచరణలో భాగంగా విద్యా రంగంలో మరిన్ని అవకాశాల కల్పన, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, తెలుగు యువతకు నూతన మార్గదర్శకత్వం, సమాజ అభ్యున్నతి కోసం రూపొందించిన ప్రణాళికలను ప్రతినిధులు మంత్రికి వివరించారు. టీడీఎఫ్ చేపట్టనున్న ఈ కార్యక్రమాలను పెమ్మసాని ప్రత్యేకంగా ప్రశంసించి... వాటి అమలుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. తెలుగు జాతి ఐక్యతను బలంగా నిలబెట్టడం, విద్యతో వెలుగులు నింపడం, సాంకేతికతతో భవిష్యత్తును తీర్చిదిద్దుతూ 2029 ఎన్నికల్లో విజయమే సంకల్పంగా ముందుకు సాగాలని ఈ సమావేశం ప్రతినిధులకు కొత్త ఉత్సాహాన్ని అందించింది.







తెలుగు కమ్యూనిటీకి నిరంతర సేవలు

టీటీఏ బోర్డు సమావేశంలో నాయకుల విస్తృత చర్చ: చార్లెట్ కన్వెన్షన్ గ్రాండ్ సక్సెస్‌పై సమీక్ష

న్యూయార్క్: తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) బోర్డ్ మీటింగ్ న్యూయార్క్‌లోని రాడిసన్ హోటల్‌లో జరిగింది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, అడ్వైజరీ కౌన్సిల్, అమెరికా నలుమూలల నుంచి వచ్చిన ప్రాంతీయ నాయకులు సహా సుమారు 150 మంది పాల్గొన్నారు. 2025-26లో సంస్థ సాధించిన విజయాలను సమీక్షించడంతో పాటు తెలుగు కమ్యూనిటీకి నిరంతరం సేవలందించే ప్రాధాన్యతలపై వారు చర్చించారు. చార్లెట్ కన్వెన్షన్‌ను అద్భుతంగా విజయవంతం చేయడానికి అహర్నిశలూ శ్రమించిన కన్వెన్షన్ బృందాన్ని, దేశవ్యాప్తంగా ఉన్న కమిటీ సభ్యులను డాక్టర్ మల్లారెడ్డి పైళ్ల అభినందించారు. కన్వెన్షన్ గ్రాండ్ సక్సెస్ కావడంలో విశేష కృషి చేసిన చైర్మన్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది, కన్వెన్షన్ కన్వీనర్ ప్రవీణ్ చింత, కో-ఆర్డినేటర్లు నరేన్ దేవరపల్లి, శేఖర్ రెడ్డి, సహోదర్ పెద్దిరెడ్డి, శివ రెడ్డి, నరసింహ పెరుకలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీటీఏ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది మాట్లాడుతూ.. సేవా డేస్, ఇండియాలో జరిగిన టీటీఏ 10వ వార్షికోత్సవ వేడుకలు, నార్త్ కరోలినాలోని చార్లెట్‌లో జరిగిన 2026 టీటీఏ కన్వెన్షన్ వంటి ముఖ్యమైన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు. ఈ విజయాలకు దోహదపడిన సమిష్టి కృషిని, కమ్యూనిటీ మద్దతును ఆయన గుర్తు చేసుకున్నారు. బోర్డ్ మీటింగ్ స్పాన్సర్‌లకు, డాక్టర్ మల్లారెడ్డి పైళ్లకు, టీటీఏ అడ్వైజరీ కమిటీకి, ప్రవీణ్ చింతకు వారి విలువైన మద్దతు, సహకారం అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2026 కన్వెన్షన్ బడ్జెట్/ఖర్చులు, సభ్యత్వాలపై కూడా సమీక్షలు, చర్చలు జరిగాయి. 2027 జనవరి చివరి వారంలో నిర్వహించాలని భావిస్తున్న తదుపరి సమావేశ వివరాలపై కూడా చర్చించారు. భవిష్యత్ ప్రణాళికలు, సంస్థాగత ప్రాధాన్యతలు, రాబోయే కార్యక్రమాలపై చర్చించేందుకు కొత్తగా ఏర్పడే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, ఎగ్జిక్యూటివ్ బాడీతో తదుపరి సమావేశం జరగనుందని అంచనా.

'టాకో' ఆధ్వర్యంలో 15న

దీపావళి విందు

ఒహియో: తెలుగు అసోసియేషన్ ఆఫ్ సెంట్రల్ ఒహియో (TACO) దీపావళి సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అయితే దీపావళి పూజలతోనో, టపాకాయలతోనో, దీపాలతోనో కాదు. మహా విందుతో దీపావళి చేసేందుకు సిద్ధమైంది. రాయలసీమ ఘుమఘుమలు... తెలంగాణ నోరూరించే రుచులు... మన తెలుగు సంప్రదాయాలను గుర్తుచేసే పసందైన విందు ఏర్పాటు చేస్తున్నారు. రాయలసీమ, తెలంగాణ రెండు ప్రాంతాల ప్రత్యేక వంటకాలతో Hyderabad House వారు అద్భుతమైన విందును సిద్ధం చేస్తున్నారు. రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల వారికి నచ్చే విందు ఏర్పాటు చేయనున్నారు. "రాయలసీమ ఘాటు.. తెలంగాణ రుచి.. తెలుగు రుచుల మహావిందు" ట్యాగ్‌తో దీనిని నిర్వహిస్తున్నారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి Licking Heights High School వేదికగా విందు జరుగుతుంది. నాన్ మెంబర్స్ కచ్చితంగా ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. టిక్కెట్లు పరిమితంగానే వున్నాయని, వెంటనే బుక్ చేసుకోవాలని కోరారు.





దీపావళి వేడుకలకు...

సెయింట్ లూయిస్ మరాఠీ మండల్ సర్వసన్నద్ధం

సెయింట్ లూయిస్ (అమెరికా): సెయింట్ లూయిస్ మరాఠీ మండల్ వారు 'దీపావళి వేడుకలు-2026'ను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 గంటల వరకు మహాత్మా గాంధీ సెంటర్, 727 వీడ్మాన్ రోడ్, మంచెస్టర్, MO 63011 వేదికగా జరిగే వేడుకలకు అందరూ కుటుంబ సమేతంగా రావాలని పిలుపునిచ్చారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు నృత్యాలు, పాటల పోటీలు, సంగీత వాయిద్య ప్రదర్శనలు వుంటాయని, ఆసక్తి గలవారు పాల్గొనవచ్చని నిర్వాహకులు సూచించారు. STLMM సభ్యులకు ఇందులో పాల్గొనడానికి ఎలాంటి రుసుము వుండదని, పూర్తిగా ఉచితమని తెలిపారు. సభ్యులు కాని వారికి ఒక్కొక్కరికి 20 డాలర్లు, పిల్లలకు 15 డాలర్లుగా నిర్ణయించామని ప్రకటించారు.

రసగుల్లా అనుకుని నాటు బాంబు కొరికేశాడు!



భోపాల్: ఒకరి ఇంటికి ఒక వ్యక్తి వచ్చాడు. ఆ ఇంటి యజమానికి రసగుల్లా అని చెప్పి నాటు బాంబు ఇచ్చాడు. చీకటిలో గమనించని అతడు దానిని నోట్లో పెట్టుకుని కొరికాడు. ఆ బాంబు పేలడంతో ఆ ఇంటి యజమాని మరణించాడు. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని దిండోరి జిల్లాలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 10వ తేదీ రాత్రి సమయంలో పడారియా గ్రామంలోని రాజేంద్ర బరోటియా ఇంటికి రామ్ భగత్ బరోటియా అనే వ్యక్తి వచ్చాడు. వారిద్దరూ కొంతసేపు మాట్లాడుకున్నారు. కాగా ఇంటి యజమాని అయిన రాజేంద్రకు, రామ్‌భగత్ ఒక నాటు బాంబు ఇచ్చాడు. అది రసగుల్లా అని చెప్పి నమ్మించాడు. చీకటిగా ఉండటంతో రాజేంద్ర ఆ బాంబును గమనించలేదు. రసగుల్లాగా భావించి నోట్లో పెట్టుకుని కొరకగానే భారీ శబ్దంతో అది పేలింది. ఆ పేలుడు శబ్దానికి ఇంట్లో ఉన్న రాజేంద్ర భార్య సుశీల భయాందోళన చెందింది. తీవ్రంగా గాయపడిన భర్తను పొరుగువారి సహాయంతో ఆటోలో ఆసుపత్రికి తరలించింది. అయితే అతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రామ్ భగత్‌ను అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నించగా ఒక బాలుడు తనకు ఆ నాటు బాంబు ఇచ్చినట్లు పోలీసులకు చెప్పాడు. ఈ నేపథ్యంలో ఆ బాలుడిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజేంద్ర, అతడి పొరుగువారికి, నిందితుడికి ఏవైనా వ్యక్తిగత కక్షలు ఉన్నాయా? అన్నది పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ కేసుపై పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు పోలీస్ అధికారి వెల్లడించారు.

అమితాబ్‌కు మళ్లీ బాంబు బెదిరింపు

బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్‌కు మళ్లీ బాంబు బెదిరింపు వచ్చింది. ఆయనకు ఇలాంటి బెదిరింపు రావడం మూడు వారాల్లో మూడోసారి ఇది. గుర్తుతెలియని వ్యక్తి ఈ-మెయిల్ ద్వారా ఈ బెదిరింపు పంపాడు. ముంబైలో జుహులోని అమితాబ్ నివాసం జల్సాతో పాటు మేయర్ కార్యాలయం, బ్యాంకు, కోర్టు, మహాలక్ష్మి రేస్‌కోర్స్, ముంబై విమానాశ్రయం కూడా ఈ బెదిరింపుల జాబితాలో ఉన్నాయి. దీంతో భద్రతా బలగాలతో పాటు ముంబై పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్లు ఆ ప్రాంతాల్లో తనిఖీలు చేశాయి. అలాగే ఆ బెదిరింపు ఈ-మెయిల్ పంపిన వ్యక్తిని ట్రేస్ చేయడానికి సైబర్ ఇన్విస్టిగేటర్లు ప్రయత్నిస్తున్నారు.



కాగా.. గత నెల 23న కూడా ఇలాగే ఒక బాంబు బెదిరింపు వచ్చింది. అమితాబ్ నివాసంతో పాటు బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఒక స్కూల్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ మెయిల్ పంపారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 27 మధ్య జల్సాపై దాడి జరగవచ్చని బెదిరించారు. దాంతో అమితాబ్ బంగ్లా ప్రాంతంలో భద్రతను పెంచారు. అలాగే, ఈనెల 6న మరో బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. మహాలక్ష్మి రేస్‌కోర్స్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, అమితాబ్ నివాసం ఆ బెదిరింపుల జాబితాలో ఉన్నాయి. తాజాగా మూడోసారి మళ్లీ బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీనిపై పోలీసులు, అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రెస్ రిలీజ్‌ల నుంచి ఇన్‌స్టా రీల్స్ వరకు మీడియాతో నాది సుదీర్ఘ అనుబంధం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: మీడియాతో తనకు సుదీర్ఘ కాలంగా విడదీయరాని అనుబంధం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మీడియా ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ లేదని ఆయన అభిప్రాయపడ్డారు. విపత్తులు, సంక్షోభాల సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేసే రిపోర్టర్లు వార్తా కథనాల కోసం ఎంత దూరమైనా వెళ్తారని ప్రశంసించారు. గురువారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టుల కోసం నిర్వహించిన 'దీపావళి మిలన్' కార్యక్రమంలో ప్రధాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో జర్నలిజంలో పెను మార్పులు:

"విలేకరులతో నాకు సుదీర్ఘకాల అనుబంధం ఉంది. బీజేపీలో చేరిన తొలినాళ్లలో మీడియా సమావేశాల కోసం కుర్చీలు వేసే బాధ్యత నాదే. గడిచిన కొన్నేళ్లలో జర్నలిజంలో ఎన్నో



మార్పులొచ్చాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి జరిగింది. ఒకప్పుడు మీడియా సమావేశాల ప్రసారం కోసం అవుట్‌సైడ్ బ్రాడ్‌కాస్ట్ (ఓబీ) వ్యాన్లను ఉపయోగించేవారు. ఇప్పుడు మొబైల్ ఫోనే ఆ వాహనంగా మారిపోయింది. గతంలో పత్రికా ప్రకటనలు (ప్రెస్ రిలీజ్‌లు) ఇచ్చేవారు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల విస్తృతితో అన్నీ ఇన్‌స్టా రీల్స్‌లోనే తెలిసిపోతున్నాయి" అని మోదీ చమత్కరించారు.

50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు

ఈ సందర్భంగా దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రధాని వివరించారు. పేదరిక నిర్మూలన కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందన్నారు. 'ఒకప్పుడు 'గరీబీ హఠావో' వంటి నినాదాలు మాత్రమే వినిపించేవి. కానీ మా ప్రభుత్వం గత 12 ఏళ్లలో 50 కోట్ల మందిని దారిద్ర్య రేఖ నుంచి బయటపడేసింది" అని మోదీ వెల్లడించారు. దేశంలో అసాధారణ విజయాలు సాధించిన సామాన్యుల విజయగాథలను ప్రపంచానికి తెలియజేయాలని, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని విలేకరులకు ప్రధాని సూచించారు.

ఏ రూపంలోనైనా ముప్పు పొంచి ఉండొచ్చు

సర్వసన్నద్ధంగా ఉండండి

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ: భవిష్యత్ యుద్ధాల తీరు వేగంగా మారుతున్న నేపథ్యంలో దేశానికి ఏ రూపంలోనైనా ముప్పు పొంచి ఉండే అవకాశం ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. శత్రువుల ఎత్తుగడలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, ఆకస్మిక దాడులు నిర్వహించేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని సైన్యానికి పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో నిర్వహించిన వైమానిక దళ కమాండర్ల సదస్సులో ఆయన ప్రసంగించారు. రక్షణ, ప్రతిదాడుల విషయంలో అత్యాధునిక పద్ధతులను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరముందన్నారు. నిఘా, పర్యవేక్షణ సామర్థ్యాలను నిరంతరం పెంచుకోవాలని, ముప్పును ముందే పసిగట్టి నష్టం సంభవించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. 'శత్రువులు కోలుకోవడానికి ఏమాత్రం సమయం ఇవ్వని సామర్థ్యాలను మన రక్షణ దళాలు సంతరించుకోవాలి. శత్రువులు ఆకస్మికంగా దాడి చేసినా.. వారి వ్యూహంలో చిక్కుకోకుండా ముందే అప్రమత్తమయ్యేలా బలంగా మారాలి. మన చర్యలు వారి ఊహకందని విధంగా ఉండాలి. గూఢచార, నిఘా యంత్రాంగాలను మరింత పదును పెట్టుకోవాలి. ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు ప్రతిక్షణం సిద్ధంగా ఉండాలి' అని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్-రష్యా, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాల పరిణామాలను ఆయన ప్రస్తావించారు. ఆధునిక యుద్ధాల్లో క్షిపణులు, డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ఆత్మాహుతి డ్రోన్లు (కామికాజీ), నిఘా డ్రోన్ల వల్ల తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సైబర్ యుద్ధాలు, అంతరిక్షంలోని ఆయుధాలను మోహరించి శత్రువులపై దాడి చేయడం లాంటి అత్యాధునిక యుద్ధ రీతుల కోసం ప్రత్యేక విభాగాలను అభివృద్ధి చేయాలని సైనిక దళాలకు పిలుపునిచ్చారు.

రైల్లో బాంబు ఉందని చెప్పి.. లగేజీని వదిలేసి పరారు

గంటన్నర నిలిచిపోయిన వైన్‌గంగా ఎక్స్‌ప్రెస్



రాయ్‌పుర్ (ఛత్తీస్‌గఢ్): ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ రైల్వేస్టేషన్‌లో గురువారం మధ్యాహ్నం ఓ ఆగంతకుడి బాంబు బెదిరింపు తీవ్ర కలకలం సృష్టించింది. కోర్బా నుంచి కర్ణాటకలోని యశ్వంతపుర్ జంక్షన్‌కు వెళ్తున్న వైన్‌గంగా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12252) మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో రాజ్‌నంద్‌గావ్ స్టేషన్‌లోని రెండో ప్లాట్‌ఫామ్‌పైకి చేరుకుంది. ఇంతలోనే ఓ ప్రయాణికుడు లోకో పైలట్ వద్దకు వెళ్లి.. రైల్లో బాంబు ఉందని, అది మరో 10 నిమిషాల్లో పేలనుందని చెప్పి తన లగేజీని అక్కడే వదిలేసి పరారయ్యాడు.

ఉత్తుత్తి బెదిరింపుగా నిర్ధారణ.. నిందితుడి అరెస్టు

లోకో పైలట్ వెంటనే అప్రమత్తమై స్టేషన్ మాస్టర్, రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగి రైలును ఖాళీ చేయించి అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. దాదాపు గంటన్నర పాటు సాగిన సోదాల్లో ఎటువంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అది ఉత్తుత్తి బెదిరింపు అని నిర్ధారించారు. అనంతరం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో రైలు గమ్యస్థానం వైపు బయలుదేరింది. కాగా వదిలేసిన తన లగేజీని తీసుకోవడానికి తిరిగి స్టేషన్‌కు వచ్చిన సదరు ప్రయాణికుడిని రైల్వే పోలీసులు (జీఆర్పీ) అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

జ్యుయెలరీ షోరూమ్‌లో భారీ చోరీ

16 కిలోల ఆభరణాలను ఎత్తుకెళ్లిన దొంగలు

జ్యుయెలరీ షోరూమ్‌లో భారీ చోరీ జరిగింది. రాత్రివేళ చొరబడ్డ దొంగలు ఏకంగా 16 కిలోల బంగారు, వజ్రాభరణాలను ఎత్తుకెళ్లారు. తమిళనాడు రాష్ట్రం మదురై నగరంలోని తనిష్క్ జ్యుయెలరీ షోరూమ్‌లో ఈ చోరీ ఘటన చోటుచేసుకుంది. మదురైలోని కలవాసల్ బైపాస్ రోడ్డులో కొత్తగా ప్రారంభమైన 'తనిష్క్' ఆభరణాల దుకాణంలోకి రాత్రిపూట గుర్తుతెలియని వ్యక్తులు చొరబడ్డారు. సుమారు 16 కిలోల బంగారం, వజ్రాభరణాలను దోచుకెళ్లారు. ఈ స్టోర్ నిర్మాణ పనులు సుమారు 70 శాతం మాత్రమే పూర్తయ్యాయి. అయినా 10 రోజుల క్రితమే షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలో నవంబరు 10న రాత్రి సిబ్బంది ఎప్పటిలాగే తాళం వేసి ఇళ్లకు వెళ్లిపోయారు. 11న వచ్చి చూసేసరికి వెనుకవైపు తలుపులు పగలగొట్టి ఉన్నాయి.



చంద్రుడిపై శాశ్వత నివాసమే లక్ష్యం

- నాసా ఆర్టెమిస్ ప్రాజెక్టు పునఃప్రారంభం
- కొత్త వ్యోమగాముల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం
- అమెరికా పౌరులకు మాత్రమే అవకాశం



జాబిల్లిపై పరిశోధనలు చేపట్టేందుకు అమెరికా పరిశోధనా సంస్థ 'నాసా' మరోసారి సన్నాహాలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఆర్టెమిస్ ప్రోగ్రామ్‌ను తిరిగి ప్రారంభించిన నాసా, కొత్త వ్యోమగాముల కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. చంద్రుని ఉపరితలంపై నివసిస్తూ, అక్కడే పని చేయగలగడం కోసం ఈ నియామకాలు చేపడుతున్నారు. మానవుడు భూమిపై ఎలా నివసిస్తున్నాడో అలాగే చంద్రుడిపైనా శాశ్వతంగా నివసించేలా చేయడమే ఈ ఆర్టెమిస్ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా వ్యోమగాములను చంద్రుని దక్షిణ ధ్రువంపైకి తీసుకెళ్లనున్నారు. అక్కడ శాశ్వతంగా ఉండే నీడలో ఎక్కువ నీరు ఉంటుందని శాస్త్రవేత్తలు విశ్వసిస్తుండగా... తాగునీరు, ఆక్సిజన్ లభించడం భవిష్యత్ పరిశోధనలకు ఎంతగానో సహాయపడనుంది. ఈ భారీ కార్యక్రమాన్ని నాసా సంస్థ స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజిన్ ప్రైవేట్ కంపెనీలతో కలిసి చేపడుతోంది. ఈ నియామకాలు కేవలం అమెరికా పౌరులకు మాత్రమే వర్తిస్తాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ లేదా మ్యాథ్స్‌లో మాస్టర్స్ డిగ్రీతో పాటు సంబంధిత వృత్తిలో మూడు సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని నాసా సంస్థ తెలిపింది. దరఖాస్తులు సమర్పించడానికి డిసెంబరు 4 చివరి తేదీగా ప్రకటించారు.

ఇరాన్ సరికొత్త 'మిసైల్ సిటీ'

అమెరికా, ఇజ్రాయెల్‌లకు హెచ్చరిక!



టెహ్రాన్: అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో ఉద్రిక్తతల నడుమ ఇరాన్ మరో కీలక పరిణామానికి తెరతీసింది. దేశంలోని రహస్య ప్రాంతంలో సరికొత్త భూగర్భ క్షిపణి కేంద్రాన్ని (మిసైల్ సిటీ) తాజాగా ప్రారంభించింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ఆధ్వర్యంలో ఉన్న ఈ కేంద్రంలో భారీ సంఖ్యలో యుద్ధ విమానాలు, క్రూయిజ్ క్షిపణులు, ఆయుధ సామగ్రి, సైనిక వాహనాలను మోహరించారు. అంతే కాకుండా శత్రు దేశాల సైనిక శిబిరాలపై దాడులు చేసేందుకు వీలుగా అత్యాధునిక డ్రోన్లను కూడా ఇందులో పర్యవేక్షించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఇరాన్ అఫీషియల్ మీడియా తాజాగా విడుదల చేసింది.

ఇరాన్ పౌరసత్వంతో పాటు చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మొహమ్మద్ బగేరి, రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ హొసేన్ సలామీ ఈ రహస్య ప్రాంతంలో పర్యటిస్తున్న దృశ్యాలు కనిపించాయి. అయితే... ఆ కేంద్రం ఎక్కడుంది? ఎప్పుడు కార్యరూపం దాల్చింది? అనే వివరాలను మాత్రం ఇరాన్ వెల్లడించలేదు. ఈ సందర్భంగా కమాండర్ సలామీ మాట్లాడుతూ.. శత్రువు తమపై దాడికి పాల్పడితే ప్రతిస్పందన ఈ ప్రాంతం నుంచే ఉంటుందని హెచ్చరించారు. తమ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణులు శత్రువుకు విస్మయాన్ని గురిచేస్తాయన్నారు. భవిష్యత్తులో ఏదైనా ఘర్షణ తలెత్తితే ఎదుర్కొనేందుకు అదనపు సైనిక సామర్థ్యాలు కూడా తమ వద్ద ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

పదేళ్లలో క్యాన్సర్, అల్జీమర్స్ మాయం

వైద్య రంగంలో ఏఐ అద్భుతాలు: ఆంత్రోపిక్ సీఈవో ఆమోడెయ్



వాషింగ్టన్:కృత్రిమ మేధ (ఏఐ) వైద్య రంగంలో పెను విప్లవం సృష్టించబోతోందని... దీని ఫలితంగా క్యాన్సర్, అల్జీమర్స్, హృద్రోగం, మానసిక సమస్యలు వంటివి మరో పదేళ్లలో పూర్తిగా అంతరించిపోతాయని ఆంత్రోపిక్ సంస్థ సీఈవో డారియో అమోడెయ్ ఆశాభావం వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ జీవశాస్త్ర పరిశోధనలను, ఔషధ ఆవిష్కరణలను, వైద్యరంగ విజయాలను ఊహించనంత స్థాయిలో వేగవంతం చేస్తుంది. మరో దశాబ్దం లోగా క్యాన్సర్, అల్జీమర్స్, హృద్రోగం, మానసిక సమస్యలు అంతరించి గతకాలపు జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. అదే జరిగితే ఎలా ఉంటుందో ఊహించండి. శతాబ్దాలుగా మానవాళిని పీడిస్తున్న సమస్యలకు మనం పరిష్కారం చూపినట్లవుతుంది" అని అమోడెయ్ పేర్కొన్నారు.

టెక్ దిగ్గజాల మద్దతు.. ఫార్మా సంస్థల పెదవి విరుపు

ఇది కేవలం అమోడెయ్ ఒక్కరి అభిప్రాయమే కాదు... కృత్రిమ మేధ రంగంలో దిగ్గజాలుగా పేరు గడించిన ఎలాన్ మస్క్, గూగుల్ డీప్‌మైండ్ సీఈవో డెమిస్ హస్సాబిస్‌లదీ ఇదే అభిప్రాయం. సాధారణంగా పదేళ్ల పాటు జరిగే ఔషధ పరిశోధనలను ఏఐ సాయంతో కేవలం కొన్ని వారాల్లోనే పూర్తి చేయవచ్చని, దశాబ్ద కాలంలో అన్ని వ్యాధులకూ పరిష్కారం లభిస్తుందని హస్సాబిస్ చెబుతున్నారు. 20కోట్ల ప్రోటీన్ల నిర్మాణాలను నిర్ధారించిన 'ఆల్ఫాఫోల్డ్' వంటి ఏఐ ఆవిష్కరణలు వివిధ రకాల ప్రోటీన్ల నిర్మాణాలను, అవి పనిచేసే విధానాన్ని, వ్యాధి దశలో వాటిలో కలిగే పరివర్తనలను విడమర్చి చెబుతున్నాయి. సాధారణ పద్ధతుల్లో ప్రోటీన్ నిర్మాణాన్ని నిర్ధారించేందుకు కొన్ని నెలల నుంచి సంవత్సరాల సమయం పడుతుండగా, ఆల్ఫాఫోల్డ్ కొన్ని నిమిషాల్లోనే ప్రోటీన్ 3డీ ఆకృతులను మన ముందుంచుతోందని, ఇదొక గొప్ప శాస్త్రీయ విజయమని హస్సాబిస్ వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఔషధ ఉత్పత్తి సంస్థలు (ఫార్మా కంపెనీలు) మాత్రం టెక్ దిగ్గజాల వాదనను తోసిపుచ్చుతున్నాయి. క్లినికల్ ట్రయల్స్ వంటి సంక్లిష్ట ప్రక్రియల దృష్ట్యా, వ్యాధులు పదేళ్లలో అంతమవుతాయనడం కేవలం అత్యుత్సాహమేనని పేర్కొంటున్నాయి.

ఎన్విడియా సీఈవో జెన్సన్ రాజీనామా



ఎన్విడియా సీఈవో పదవికి జెన్సన్ హువాంగ్ రాజీనామా చేశారు. చైనా గూఢచారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అలీస్‌తో వివాహేతర సంబంధమున్నట్లు ఇటీవల ప్రకటించడం, తాజాగా మరో మహిళతో సంబంధాలున్నాయని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చిన వేళ ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జెన్సన్ రాజీనామా నేపథ్యంలో ఎన్విడియా తాత్కాలిక సీఈవోగా కొలెట్ క్రెసక్‌కు బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

వైట్‌హౌస్ సమీపంలో కాల్పుల కలకలం



వాషింగ్టన్: అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో తుపాకీ కాల్పులు తీవ్ర కలకలం రేపాయి. వైట్‌హౌస్ సమీపంలోని లోగన్ సర్కిల్ ప్రాంతంలో ఐదుగురు వ్యక్తులపై దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం అందిందని పోలీసులు వెల్లడించారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తి ఇంకా పట్టుబడలేదని అధికారులు తెలిపారు. నిందితుడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా ఘటనాస్థలం చుట్టుపక్కల ఉన్న వీధులను పూర్తిగా మూసివేసి స్థానికులను అప్రమత్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

నార్వేలో సాల్మన్ చేపలకు రక్షణగా అండర్ వాటర్ రోబోలు

ఓస్లో: నార్వేలో సాల్మన్ చేపలకు రక్షణగా వేల సంఖ్యలో అండర్ వాటర్ రోబోలను మోహరించారు. రసాయనాల బారి నుంచి చేపలను కాపాడేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. ఆ దేశంలో సాల్మన్ చేపలను 'సీలైస్' (సముద్రపు పేను) సమస్య తీవ్రంగా వేధిస్తోంది. దీంతో చేపలను వాటి నుంచి కాపాడేందుకు గతంలో రసాయనాల్లో ముంచి తీసేవారు. అయితే అలాంటి చేపలను తీసుకునే మనుషులపై దుష్ప్రభావం పడుతుందన్న భయాలున్నాయి. ఈ నేపథ్యంలో ఓస్లో కేంద్రంగా పనిచేసే 'స్టింగరే మెరైన్ సొల్యూషన్స్' సంస్థ వినూత్న పరిష్కారం చూపింది. దాదాపు 3,500ప్రత్యేకమైన సబ్ మెరైన్ రోబోలను రంగంలోకి దించింది. గతేడాదే 1,000 రోబోలను కొత్తగా తీసుకువచ్చింది. ఇవి సాల్మన్ చేపలను సీలైస్ నుంచి కాపాడుతున్నాయి. నార్వేలోని ఫామ్స్‌లో ఉన్న దాదాపు 112 మిలియన్ల చేపలకు రక్షణగా ఉన్నాయి. దేశంలోని 25శాతం వరకు సాల్మన్ చేపలను పర్యవేక్షిస్తున్నా యి. ఈ రోబోలు చేపల శరీరాలపై... సమీపంలోని సీలైస్‌ను గుర్తించి లేజర్ సాయంతో చంపేస్తాయి. ఇవి చేపలకు కూడా హానికారకం కాదు. దీనికి తోడు చేపలను ప్రతిక్షణం పర్యవేక్షించేలా రైతులు 15వేల కెమెరాలను వినియోగిస్తున్నారు.

గతంలో ఈ రోబోలు లేని సమయంలో చేపలను రసాయనాలతో కడిగేవారు. ఫలితంగా ఆ విషాలు తినే ఆహారంలో కూడా చేరేవి. దీనికి తోడు కాలక్రమేణా సీలైస్ కూడా వీటిని తట్టుకునే స్థాయికి చేరుకున్నాయి. తాజా విధానంతో కెమికల్స్ అవసరం లేకుండా పోయింది.



నల్ల సముద్రం హర్మూజ్‌ను మించిన ప్రమాదకర మార్గం

లండన్: అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మూజ్ జల సంధిలోని నౌకలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంటోంది. ఈ దాడుల్లో విధి నిర్వహణలో ఉన్న మర్చంట్‌నేవీ నావికులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే ఈ ఏడాది హర్మూజ్ జలసంధిని మించి మరొక సముద్ర మార్గం అత్యంత ప్రమాదకరంగా మారింది. అదే నల్ల సముద్రం (బ్లాక్ సీ). ఉక్రెయిన్–రష్యా యుద్ధం తీవ్రరూపం దాల్చిన వేళ ఈ ఏడాది హర్మూజ్‌లో జరిగిన దాడుల కన్నా నల్ల సముద్రంలో జరిగిన దాడుల వల్లే ఎక్కువ మంది నావికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది.

సముద్ర భద్రతా సంస్థ 'ఆంబ్రే' విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ ఏడాదిలో ఇప్పటివరకు నల్ల సముద్రంలో 300కు పైగా దాడులు జరిగాయి. ఈ ఘటనల్లో 30 మందికి పైగా నావికులు మృతి చెందగా మరో 20 మందికి పైగా గల్లంతయ్యారు. ఇదే సమయంలో హర్మూజ్ జల సంధి సహా పశ్చిమాసియా ప్రాంతంలో నౌకలపై జరిగిన 130 దాడుల్లో 25 మంది నావికులు ప్రాణాలు కోల్పోయారు. దీన్ని బట్టి అంతర్జాతీయ సముద్ర వాణిజ్యానికి నల్ల సముద్రం అత్యంత ప్రమాదకర జోన్‌గా మారినట్లు స్పష్టమవుతోంది.

ఫైనల్‌లోకి భారత్

అండర్-19 ఆసియా కప్‌లో అఫ్గానిస్థాన్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం

శనివారం పాకిస్థాన్‌తో టైటిల్ పోరు

అల్ అమేరత్ (ఒమన్): అండర్-19 ఆసియా కప్ వన్డే టోర్నీలో భారత జట్టు అదరగొట్టింది. గురువారం అఫ్గానిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. శనివారం జరిగే తుది పోరులో దాయాది పాకిస్థాన్‌తో టీమ్ ఇండియా అమీతుమీ తేల్చుకోనుంది.

అఫ్గానిస్థాన్ నిర్దేశించిన 228 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన భారత్ 36.5 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. కెప్టెన్ లక్ష్య రాజేష్ రాయ్‌చందాని (93: 13 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో సెంచరీ కోల్పోయాడు. గత మ్యాచ్‌లో యూఏఈపై శతకంతో చెలరేగిన వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్ (51: 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తన ఫామ్‌ను కొనసాగిస్తూ హాఫ్ సెంచరీ సాధించాడు. వీకే వినీత్ (57ఔ) కూడా అర్ధ శతకంతో రాణించాడు.

అంతకు ముందు బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. నూమాన్ సలార్‌జాయ్ (51), షా ఫైజల్ (51) రాణించగా.. భారత బౌలర్లలో ఇషాన్ సూద్ (3/43) అద్భుత ప్రదర్శన చేశాడు. ఆర్యన్ సవ్‌సానీ 2 వికెట్లు పడగొట్టగా.. కావ్య పటేల్, యశ్‌వర్ధన్ చౌహాన్, అర్జున్ రాజ్‌పూత్ తల్లో వికెట్ దక్కించుకున్నారు. మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌ను ఓడించిన పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకుంది. లీగ్ దశలో పాక్ చేతిలో ఓడిన భారత్.. టైటిల్ గెలిచి ఆ పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.



అభిమానుల కోసం సచిన్ అపురూప కానుక

మ్యూజియానికి 26 చారిత్రాత్మక బ్యాట్ల బహూకరణ

ఈ నెల 16న 'బ్యాటోగ్రఫీ' ప్రదర్శన



ముంబయి: భారత క్రికెట్ దిగ్గజం సచిన్ సచిన్ టెండూల్కర్ తన సుదీర్ఘ కెరీర్‌కు సంబంధించిన అత్యంత విలువైన జ్ఞాపకాలను అభిమానుల కోసం అందుబాటులో ఉంచనున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో శతకాల మోత మోగించేందుకు తాను ఉపయోగించిన 26 బ్యాట్లను ముంబయి క్రికెట్ సంఘం (ఎంసీఏ) ఆధ్వర్యంలోని శరద్‌పవార్ క్రికెట్ మ్యూజియానికి బహూకరించనున్నారు. బ్యాట్లతో పాటు తాను ధరించిన హెల్మెట్లు, జెర్సీలు, కెరీర్‌లోని కీలక ఘట్టాలకు సంబంధించి వ్యక్తిగతంగా రాసుకున్న నోట్స్‌ను కూడా మ్యూజియానికి అందించనున్నారు. 'బ్యాటోగ్రఫీ' పేరిట ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న ఈ ప్రదర్శనను ఈ నెల 16న ప్రత్యేక కార్యక్రమంలో ఆవిష్కరించనున్నారు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి సరిగ్గా 13 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 2013 నవంబరు 16న సొంతగడ్డ వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన 200వ టెస్టు మ్యాచ్‌తో సచిన్ ఆటకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

ఖవాజా శాండ్ పేపర్ లీక్స్

భార్యతో గొడవపడిన ప్యాట్ కమిన్స్!



సిడ్నీ: ఆస్ట్రేలియా క్రికెటర్, టెస్టు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్, ఆయన భార్య బెక్కీ మధ్య ఇటీవల వాగ్వాదం జరిగింది. సిడ్నీ వీధిలో ఆ ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించుకున్నారు. కమ్మిన్స్‌ను అతని భార్య బెక్కీ నిలదీశారు. ఆవేశంతో బెక్కీ మాట్లాడుతుండగా, కమ్మిన్స్ మాత్రం సైలెంట్‌గా భార్య మాటలు వింటూ ఉండిపోయాడు. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే 2018 నాటి శాండ్‌పేపర్ గేట్ స్కాండల్‌కు చెందిన వివాదం ఒకటి ఆస్ట్రేలియా క్రికెటర్లను కుదిపేస్తుండగా... కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తన భార్యతో గొడవపడుతున్నట్లుగా ఉన్న వీడియో వైరల్ కావడం సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో మీడియానుద్దేశించి శుక్రవారం మాట్లాడతానని ప్యాట్ కమ్మిన్స్ తెలిపాడు. అయితే తమ మధ్య ఎటువంటి విబేధాలు లేవని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా కమ్మిన్స్ భార్య బెక్కీ ఓ పోస్టు చేసింది.

ఇంగ్లండ్‌తో సిరీస్..

టీమిండియా జట్టును ప్రకటించిన బీసీసీఐ



త్వరలో స్వదేశంలో మహిళల ఇంగ్లండ్-ఏ జట్టు, భారత్-ఏ మధ్య మల్టీ ఫార్మాట్ సిరీస్ జరగనుంది. ఈ నేపథ్యంలో అన్ని ఫార్మట్లకు వేరువేరుగా భారత మహిళల జట్లను బీసీసీఐ ప్రకటించింది. టీ20, వన్డే జట్లకు అనుష్క శర్మ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. మల్టీ డే మ్యాచ్‌కు మిన్నూ మణి సారధిగా వ్యహరించనుంది. ఈ జట్లలో టీమిండియా ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్‌కు అవకాశం దక్కింది. మూడు ఫార్మాట్ల జట్లలో చోటు దక్కించుకున్న ఐదుగురు ఆటగాళ్లలో శ్రేయాంక ఒకరు. సీనియర్ మహిళల టీ20 ట్రోఫీలో అద్భుతమైన ప్రదర్శన తర్వాత శ్రేయాంక మూడు జట్లలోనూ చోటు దక్కించుకుంది. పాటిల్‌తో పాటు మిన్ను మణి, షిప్రా గిరి, తనిషా సింగ్, సైమా ఠాకూర్ కూడా మూడు ఫార్మాట్లకు ఎంపికయ్యారు.

ఇంగ్లండ్-ఏతో జరిగే మూడు టీ20లు, మూడు వన్డేల్లో ఇండియా-ఏ జట్టుకు అనుష్క శర్మ నాయకత్వం వహించనుండగా... మిన్ను మణి వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుంది. ఇక మల్టీడే మ్యాచ్‌లో మిన్ను మణి కెప్టెన్‌గా... ఆమెకు డిప్యూటీగా తేజల్ హసబ్నిస్ ఉండనుంది. భారత్-ఏ, ఇంగ్లండ్-ఏ జట్ల మధ్య టీ20 సిరీస్ నవంబరు 30న పుణెలో ప్రారంభం కానుండగా, ఫైనల్ మ్యాచ్ డిసెంబరు 5న జరగనుంది. ఆ తర్వాత జట్లు వన్డే సిరీస్ కోసం ముంబై వెళ్తాయి. అనంతరం డిసెంబరు 19న వాంఖడే స్టేడియంలో మల్టీ-డే మ్యాచ్ జరగనుంది.

టీ20లకు భారత్-ఏ జట్టు:

అనుష్క శర్మ (కెప్టెన్), మిన్ను మణి (వైస్ కెప్టెన్), వృందా దినేశ్, తనీషా సింగ్, సనికా చాల్కే, నికీ ప్రసాద్, జి.కమలిని, షిప్రా గిరి (వికెట్ కీపర్), అమన్‌జోత్ కౌర్, శ్రేయాంక పాటిల్, వైష్ణవి శర్మ, ప్రేమ రావత్, సైమా ఠాకూర్, మోనికా పటేల్, కాశ్వీ గౌతమ్.

వన్డేలకు భారత్-ఏ జట్టు:

అనుష్క శర్మ (కెప్టెన్), మిన్ను మణి (వైస్ కెప్టెన్), వృందా దినేశ్, తనీషా సింగ్, ప్రియా పునియా, నికీ ప్రసాద్, జి.కమలిని, షిప్రా గిరి (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, శ్రేయాంక పాటిల్, అమిషా బహుకండి, షబ్నమ్ షకీల్, సైమా ఠాకూర్, అక్షితా భగత్, కాశ్వీ గౌతమ్.

మల్టీ డే మ్యాచ్‌కు భారత్-ఏ జట్టు:

మిన్ను మణి (కెప్టెన్), తేజల్ హసబ్నిస్ (వైస్ కెప్టెన్), శుభా సతీష్, ప్రియా పునియా, తనీషా సింగ్, పూర్వజా వెర్లేకర్, హెన్రియెట్టా పెరేరా, షిప్రా గిరి (వికెట్ కీపర్), ఉమా ఛేత్రి (వికెట్ కీపర్), శ్రేయాంక పాటిల్, సైమా ఠాకూర్, అక్షితా భగత్, అమిషా బహుకండి, హ్యాపీ కుమారి, షబ్నమ్ షకీల్.

ముంబైకి హార్దిక్ గుడ్‌బై

రూ.18 కోట్లకు పంజాబ్‌కు
బదులుగా అర్ష్‌దీప్‌ను అమ్మేసిన కింగ్స్
ఐపీఎల్‌లో భారీ ట్రేడ్ డీల్




న్యూఢిల్లీ: ఐపీఎల్ చరిత్రలోనే భారీ ట్రేడ్ డీల్ ముగిసింది. గత కొన్ని రోజులుగా చర్చనీయాంశంగా మారిన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, పేసర్ అర్ష్‌దీప్ సింగ్ పరస్పర బదలాయింపు అధికారికమైంది. ముంబై ఇండియన్స్ నుంచి రూ.18 కోట్లకు పాండ్యాను కొనుగోలు చేసిన పంజాబ్.. బదులుగా అర్ష్‌దీప్‌ను అతడి ప్రస్తుత ధర రూ.18 కోట్లకు ముంబైకి అమ్మేసినట్టు ఐపీఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. హార్దిక్ ప్రస్తుత ధర రూ.16.35 కోట్లు కాగా.. కింగ్స్ రూ.1.65 కోట్లు అదనంగా వెచ్చించిమరీ తీసుకోవడం విశేషం. ఈ ఏడాది సంజూ శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.18 కోట్లకు రాజస్థాన్ నుంచి కొనుగోలు చేయగా.. బదులుగా జడేజాను రూ.14 కోట్లకు, సామ్ కర్రాన్‌ను రూ.2.4 కోట్లకు అమ్మేసింది. నిబంధనల ప్రకారం పాండ్యాకు అధికంగా లభించిన రూ.1.65 కోట్లలో సగం ముంబై ఫ్రాంచైజీకి, సగం ఆటగాడికి దక్కుతుంది.తొలి విడతలో ముంబై తరపున ఏడు సీజన్లపాటు ఆడిన హార్దిక్‌ను 2022లో గుజరాత్ టైటాన్స్ రూ.15 కోట్లకు కొనుగోలు చేసి సారథ్య బాధ్యతలు అప్పగించింది. అరంగేట్రంలోనే గుజరాత్‌ను విజేతగా నిలిపిన పాండ్యా.. 2023లో మరోసారి ఫైనల్ చేర్చాడు. అయితే 2024లో భారీ డీల్‌తో మళ్లీ ముంబైకి తిరిగి వచ్చాడు. కానీ ఈ పర్యాయం అతడికి చేదు అనుభవాలే ఎదురయ్యాయి. రోహిత్‌ను తప్పించి పాండ్యాకు కెప్టెన్సీ అప్పగించడం బెడిసికొట్టింది. 2025లో ముంబై ప్రదర్శన ఫర్వాలేదనిపించినా.. 2026లో పేలవంగా సాగింది. సీనియర్లతో ఇమడలేని పరిస్థితుల్లో పాండ్యా ముంబైను వీడతాడనే ప్రచారం పెద్దఎత్తున జరిగింది. తొలుత చెన్నై, ఆ తర్వాత రాజస్థాన్‌కు వెళతాడనే ఊహాగానాలు వెలువడినా.. ఎట్టకేలకు పంజాబ్ అతడిని సొంతం చేసుకొంది. వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్‌లో శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో హార్దిక్ పాండ్యా ఆడనున్నాడు.

హార్దిక్ పాండ్యాకు భవిష్యత్తులో అంతా మంచే జరగాలని కోరుకొంటున్నా. వ్యక్తిగా, ఆటగాడిగా అతడంటే ఎంతో గౌరవం. హార్దిక్‌తో ఎన్నో అమూల్యమైన జ్ఞాపకాలు ముడిపడి ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేసిన హార్దిక్ మళ్లీ తిరిగి వచ్చి ముంబైను నడిపించాడు.

పెంచే ఆలోచనే లేదు

ఐపీఎల్ జట్లపై బీసీసీఐ క్లారిటీ



ఐపీఎల్ జట్ల సంఖ్యను 10 నుంచి 12కు పెంచుతారని ఇటీవల ప్రచారం జరిగింది. ఐపీఎల్ 2028 మెగా వేలానికి ముందు లీగ్‌ను 12 జట్లకు విస్తరి స్తారని... ఇందుకోసం పుణె, వడోదర నగరాలను పరిశీలిస్తున్నట్లు గత రెండు రోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా ఈ వార్తలను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఖండించింది. అసలు అలాంటి ఆలోచనే లేదని స్పష్టం చేసింది.

బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మీడియాతో మాట్లాడుతూ.... ఐపీఎల్ జట్లను పెంచుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ఈ విషయంపై తాము అధికారికంగా గానీ, అనధికారికంగా గానీ చర్చించలేదని తెలిపారు. ప్రపంచ మార్కెట్లో ఐపీఎల్‌కు భారీగా ఆదరణ ఉన్నప్పటికీ ప్రస్తుతానికి లీగ్ విస్తరణకు ఎలాంటి అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ ఫోకస్ అంతా ఐపీఎల్-2027 సీజన్ నిర్వహణపైనే ఉందని సైకియా వెల్లడించారు. ఈసారి ఐపీఎల్‌కు చాలా ప్రత్యేకత ఉందని, ఇది 20వ సీజన్ కాబట్టి అత్యంత ఘనంగా నిర్వహించాలని అనుకుంటున్నామని సైకియా వెల్లడించారు. ప్రస్తుతానికి 2027 సీజన్ ఏర్పాట్ల గురించి తప్ప మరే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని, మీడియాలో వస్తున్న వార్తలన్నీ అసత్యమని ఆయన పేర్కొన్నారు.

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 13 నవంబరు 2026

‘బావోలి ఆర్ట్ సంగం’ చైర్‌పర్సన్‌గా అల్లు స్నేహారెడ్డి



హైదరాబాద్: దేశంలో తొలిసారిగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్టెప్‌వెల్ ఆర్ట్ బినాలే ‘బావోలి ఆర్ట్ సంగం’ వేడుకల్లో అల్లు స్నేహారెడ్డి కీలక బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆమె ‘కల్చర్ అండ్ హెరిటేజ్’ విభాగం వ్యవస్థాపక చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. ఫ్యాషన్, కళలు, సంస్కృతిపై ప్రత్యేక ఆసక్తి కలిగిన స్నేహారెడ్డి ఈ వేదికలో భాగం కావడం విశేషం. భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయ వారసత్వాన్ని మరింత మందికి, ముఖ్యంగా యువతకు చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భారతదేశంలోని చారిత్రక మెట్ల బావుల (స్టెప్‌వెల్స్) విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు వాటి అద్భుతమైన నిర్మాణ శైలి, చారిత్రక ప్రాధాన్యత, నీరు, కళలు, నాగరికత మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ వేదిక ద్వారా చాటిచెప్పనున్నారు. హైదరాబాద్‌లోని బన్సీలాల్‌పేట, గోల్కొండ, ఫలక్‌నుమా సహా సుమారు 13 చారిత్రక మెట్ల బావులు, వారసత్వ కట్టడాల వేదికగా ఈ ప్రదర్శనలు జరగనున్నాయి. 2026 డిసెంబరు 1వ తేదీ నుంచి 2027 జనవరి 10వ తేదీ వరకు 40 రోజుల పాటు సాగే ఈ వేడుకలో భారతీయ కళలు, సంస్కృతి, వారసత్వ సంపదను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు.

అయ్యప్ప దయవల్లే మాకేం కాలేదు: శేఖర్ మాస్టర్



ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ టీం ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైందనితెలిసిందే. శేఖర్ మాస్టర్ అండ్ టీం చిరంజీవి నటిస్తున్న ‘కాకా’ మూవీ షూటింగ్ ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగివెళ్తుండగా..వారు వెళ్తున్నకారును ముచ్చింతల్ వద్ద పండ్ల లోడ్‌తో వెళ్తున్న వ్యాన్ ఢీకొట్టడంతో స్వల్పగాయాలతో బయటపడ్డారని వార్త లొచ్చాయి.ఈనేపథ్యంలో అయ్యప్ప మాలలోఉన్న శేఖర్ మాస్టర్ ఓవీడియో విడుదలచేశారు. ‘అందరికీ నమస్కారం.. ఈరోజు మార్నింగ్ నుంచి కారు ప్రమాదా నికి సంబంధించి ఓ వార్త వస్తోంది.. అవును నిజమే.. నిన్న నైట్ షూటింగ్ జరిగింది.. షూటింగ్ పూర్తి చేసుకుని వేకువజామునే 5.30గంటల సమ యంలో మేం ఇంటికి బయలుదేరు తున్నాం.. అప్పుడే ప్రమాదం జరిగింది. మాకారులో నలుగురు ఉన్నాం.. వెనుక భాగం నుజ్జునుజ్జయింది. కానీ ఆ అయ్యప్ప దయవల్ల మాకెవరికీ ఏం జరుగలేదు.. మేమంతా బాగానే ఉన్నామ’న్నారు.

మీరంతా ఫోన్ చేస్తున్నారు.. మెసేజ్‌లు పెడుతున్నారు... మా శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు.. ఇంకా ఫోన్లు, మెసేజ్‌లు వస్తున్నాయి.. మీ అందరికీ తెలియాలని నేను ఈవీడియో చేస్తున్నా...ఈరోజు నైట్ మళ్లీ షూటింగ్‌కు కూడా బయల్దేరుతున్నామని స్పష్టం చేశాడు. తాజా వీడియోతో శేఖర్ మాస్టర్ అభిమానులు, ఫాలోవర్లు ఊపిరి పీల్చుకుంటున్నారు.

అల్లరి నరేశ్ ‘ఆల్కహాల్’ సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్



వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న కామెడీ కింగ్, హీరో అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సంచలన చిత్రం ‘ఆల్కహాల్’. ‘ఫ్యామిలీ డ్రామా’ వంటి విభిన్న చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ మెహర్ తేజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగ ఎట్టకేలకు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాను డిసెంబరు 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

క్యాన్సర్‌ను జయించిన టాలీవుడ్ హీరోయిన్ మోనాల్ గజ్జర్

టాలీవుడ్‌లో తన నటనతో అలరించిన ప్రముఖ నటి మోనాల్ గజ్జర్ సోషల్ మీడియా వేదికగా తన ఆరోగ్యం గురించి ఒక ముఖ్యమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. ‘సుడిగాడు’, ‘బ్రదర్ ఆఫ్ బొమ్మలి’ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్న ఆమె.... ఇటీవలి కాలంలో ‘పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా’ అనే థైరాయిడ్ క్యాన్సర్ బారిన పడినట్టు వెల్లడించారు. ఈ క్యాన్సర్ నిర్ధారణ అయిన తర్వాత ఆమె ఎంతో ధైర్యంగా చికిత్స తీసుకున్నారు. వైద్యుల పర్యవేక్షణలో తనకు విజయవంతంగా శస్త్రచికిత్స జరిగినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం తాను కోలుకుంటున్నానని, ఆరోగ్యం మెరుగ్గా ఉందని స్పష్టం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ప్రత్యేక వీడియోను



విడుదల చేశారు.

ఈ సందర్భంగా మోనాల్ గజ్జర్ మాట్లాడుతూ... జీవితంలో ఏది ముఖ్యం కాకపోయినా, మంచి ఆరోగ్యం, ప్రశాంతమైన మనస్సు ఉండటమే అసలైన సంపదని అభిప్రాయపడ్డారు. బిజీ లైఫ్‌స్టైల్ కారణంగా చాలా మంది తమ ఆరోగ్యాన్ని ఎంత తేలికగా నిర్లక్ష్యం చేస్తారో ఈ అనారోగ్య అనుభవం తనకు కళ్లకు కట్టినట్లు తెలిపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళలందరూ ఆరోగ్యం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఆమె.. ముందస్తు జాగ్రత్తగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను తప్పకుండా తీసుకోవాలని సలహా ఇచ్చారు. ప్రస్తుతం మోనాల్ గజ్జర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఆమె త్వరగా పూర్తిగా కోలుకోవాలని అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

మహేష్‌బాబు మేనల్లుడి పెళ్లి సందడి




సూపర్ స్టార్ మహేష్‌బాబు కుటుంబంలో త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆయన మేనల్లుడు, గల్లా జయదేవ్ చిన్న కుమారుడు సిద్ధార్థ్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నారు. దక్షిణ కొరియాకు చెందిన తన ప్రేయసి హైయిన్ కిమ్‌ను ఆయన వివాహం చేసుకోబోతున్నారు. ఈ జంట వివాహ వేడుక ఇటలీలో ఘనంగా జరగనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వీరి ప్రీ వెడ్డింగ్ వేడుకలకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. కాగా సిద్ధార్థ్ గల్లా, హైయిన్ కిమ్ నిశ్చితార్థం ఈ ఏడాది జూలై 13న అంగరంగ వైభవంగా జరిగింది.

తాజాగా మరో ఆసక్తికరమైన అప్‌డేట్‌ను నమ్రత అభిమానులతో పంచుకున్నారు. ఇటలీలో వీరి పెళ్లి వేడుక ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్ చిత్రాలను కూడా షేర్ చేయడంతో అవి నెట్టింట వైరల్‌గా మారాయి. సిద్ధార్థ్ గల్లా, హైయిన్ కిమ్‌ల ప్రీ వెడ్డింగ్ వేడుకలు కుటుంబ సభ్యుల సమక్షంలో సందడిగా జరిగాయి. ఈ వేడుకల్లో ఘట్టమనేని కుటుంబ సభ్యులు పాల్గొని సందడి చేశారు. కాబోయే వధూవరులు కలిసి దిగిన ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా విదేశీ అమ్మాయితో సిద్ధార్థ్ వివాహం చేసుకోబోతుండటంతో ఈ పెళ్లిపై సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

చార్లీ చాప్లిన్‌గా యువ నటుడు సుధాకర్

విలక్షణ నటనతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటుడు సుధాకర్ కోమాకుల మరో ఆసక్తికర పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన కీలక పాత్రలో రాఘవేంద్ర కటారి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ‘డైరెక్టెడ్ బై చార్లీ చాప్లిన్’. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు సుపరిచితమైన దిగ్గజ హాస్యనటుడు చార్లీ చాప్లిన్ గెటప్‌లో సుధాకర్ కనిపించనున్నారు. ఇందుకోసం ఆయన ప్రత్యేకంగా హోంవర్క్ చేయడంతో పాటు చార్లీ చాప్లిన్ హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మ్యానరిజమ్స్‌ను లోతుగా అధ్యయనం చేసినట్టు చిత్ర బృందం తెలిపింది. తాజాగా విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దర్శకుడు రాఘవేంద్ర కటారి ఈ చిత్రం కోసం విభిన్నమైన కథను సిద్ధం చేశారు. ‘లైఫ్ ఈజ్ ఎ డ్రామెడీ’ (జీవితమే ఒక డ్రామెడీ) అనే ఆసక్తికర కాన్సెప్ట్‌తో కథ, కథనాలు సాగనున్నాయి. జీవితంలో ఎదురయ్యే కష్టాలు, కన్నీళ్లు, నవ్వులు, అనుకోని మలుపులు.. ఇలా డ్రామా, కామెడీ, భావోద్వేగాల కలయికే జీవితం అనే సందేశాన్ని ఈ చిత్రం ఆవిష్కరించబోతోంది. శ్రీ విఘ్నేశ్వర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మనర్తి విఘ్నేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా... వచ్చే ఏడాది మే నెలలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.



ఒక్కటైన అనిరుధ్-కావ్య మారన్
గ్రీస్‌లో వైభవంగా వివాహం

చెన్నై: ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) సీఈవో, సన్ నెట్‌వర్క్ అధినేత కళానిధి మారన్ కుమార్తె కావ్య మారన్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు.

గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో వీరి వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. మంగళవారం సంప్రదాయ తమిళ పద్ధతిలో నిశ్చితార్థం జరగ్గా బుధవారం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వారు ఏడడుగులు వేశారు. ఈ వేడుకకు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్, సూపర్‌స్టార్ రజనీకాంత్-లత దంపతులు, వారి కుమార్తె ఐశ్వర్య, వధూవరుల తల్లిదండ్రులు లక్ష్మి-రవిచందర్, కళానిధి మారన్-కావేరి దంపతులతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ అనంతరం అనిరుధ్ తమ పెళ్లి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. కాగా ఈ నెల 21న చెన్నైలో ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించనున్నారు.

